# ది క్రైమ్ న్యూస్

Crime News

తెలుగు దినపత్రిక

శుక్రవారం, నవంబర్ 08, 2024 | సంపుటి - 20 | సంచిక 43 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.







ఆందోళనకరంగా

## అంతర్జాతీయ పరిణామాలు

**ఉద్యోగాల కోతతో భారతీయులపై ప్రభావం**

**గుబులు పుట్టిస్తున్న హెచ్1 బి వీసాల వ్యవహారం**

న్యూఢిల్లీ : దేశంలో నిరుద్యోగం తాండ విస్తున్న వేళ అంతర్జాతీయ పరిస్థితులు కూడా భారతీయులకు ఆందోళన కలిగిస్తున్నాయి. అమెరికా తదితర దేశాల్లో పనిచేస్తున్న వారికి ఆందోళన కలిగించేవిగా ఉన్నాయి. ట్విట్టర్,మెటా తదితర సంస్థల్లో పరిణామాలతో చాలామంది రోడ్డున పడే ప్రమాదం ఏర్పడింది. 2లో

11 నెలల్లోనే ప్రభుత్వంపై

# తీవ్ర వ్యతిరేకత


## పెనం నుంచి పొయ్యిలో పడ్డట్లుగా పరిస్థితి

**ధాన్యం కొనే దిక్కులేక రైతుల అవస్థలు**

**దళారుతలో కుమ్మక్కయిన మిల్లర్లు**

**సంస్థాగతంగా బిజెపి బలోపేతం చేయాలి**

**పార్టీ కార్యశాలలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**



**రాష్ట్రంలో 11 నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చిందని కేంద్ర మంత్రి, భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చలేక పోయారని వివరించారు. అలాగే ఆరు గ్యారెంటీల అమలులో విఫలం అయ్యారని అన్నారు. సంస్థాగతంగా భాజపాను బలోపేతం చేసుకోవాలని కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆయన అధ్యక్షతన రాష్ట్ర పార్టీ కార్యాలయంలో సంస్థాగత ఎన్నికల పక్రియపై కార్యశాల నిర్వహించారు.**

హైదరాబాద్ : జిల్లా అధ్యక్షులు, రిటర్నింగ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈసందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం ధాన్యం కొనుగోలులో రైతులకు అన్యాయం చేస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాలు దివాలా తీశాయని చెప్పారు. భాజపాకు సంస్థాగత ఎన్నికల వ్యవస్థ ఊపిరి అని చెప్పారు. ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలన్నారు. మహిళ, యువత, రైతుల సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. సంస్థాగత ఎన్నికలకు తెలంగాణ బీజేపీ సిద్ధం అవుతుంది.. ఈ నెల 15 వరకు సభ్యత్వ సేకరణ కొనసాగుతుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. నేటితో మెంబర్ షిప్ డ్రైవ్ చివరి దశకు చేరుకుంది. బూత్ , మండల, జిల్లా కమిటీ ల ఎన్నికలపై మార్గనిర్దేశర నిర్వహించేందుకు సిద్ధమైంది బీజేపీ. బూత్ కమిటీ ఎన్నికల షెడ్యూల్ పై చర్చ నిర్వహిస్తున్నారు ఈ నెల 15 నుండి 25 వరకు బూత్ కమిటీ ఎన్నికలు నిర్వహించేందుకు సన్నాహాలు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్ర , జిల్లా రిటర్నింగ్ అధికారుల నియామకం జరిగిన విషయం తెలిసిందే. తెలంగాణలో బీజేపీ సభ్యత్వం సుమారు 31 లక్షలు దాటిందని అంచనా వేస్తున్నారు. కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచం లోనే అతి పెద్ద పార్టీ 2లో

## కేసీఆర్ ఆనవాళ్లను చెరిపేసే ప్రయత్నం

### విద్యార్థుల జీవితాలతో సీఎం రేవంత్ చెలగాటం : కేటీఆర్



హైదరాబాద్ : కేసీఆర్ ఆనవాళ్లను చెరిపేసే ప్రయత్నంలో విద్యార్థుల ప్రాణాలతో రేవంత్ సర్కార్ చెలగాటమాడు తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కేసీఆర్‌పై కక్షగట్టి గురుకుల, ఆశ్రమ పాఠశాల విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమా అని ప్రశ్నించారు. వరుసగా ఫుడ్ పాయిజన్ ఘటనలు చోటు చేసుకుంటున్నా సర్కార్ ఏం చేస్తున్నదని నిలదీశారు. విద్యార్థుల అవస్థలు రేవంత్ రెడ్డి కంటికి కనిపించడం లేదా అని, నిమ్స్ లో పేద పిల్లల హాహాకారాలు వినిపించడం లేదా మండిపడ్డారు. పది రోజులుగా ఫుడ్ పాయిజన్ ఘటనలు నిత్యకృత్యమై పేదల పిల్లలు గోడుగోడునా ఏడుస్తుంటే కనీసం సమీక్ష అయినా నిర్వహించావా అని ముఖ్యమంత్రిని ప్రశ్నించారు. విద్యాశాఖను అంటిపెట్టుకొని 11 నెలల్లో మీరు పీకిందేమిటని మండిపడ్డారు. ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థులను అవస్థలకు గురిచేశారన్నారు. గురుకులాలకు తాళం పడేలా చేశారని, ప్రాథమిక పాఠశాలలకు శీతాకాలంలోనే ఒంటిపూట పెట్టారని దుయ్యబట్టారు. 2లో



## రేవంత్ రెడ్డి ఒకే ఒక్కడు

### పుస్తకాన్ని ఆవిష్కరించిన పిసిసి చీఫ్

హైదరాబాద్ :

సీఎం రేవంత్ రెడ్డి పై రాసిన ఒకే ఒక్కడు పుస్తకాన్ని పీసీసీ అధ్యక్షుడు మహేష్ కూమార్ గౌడ్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విలక్షణమైన నాయకుడు రేవంత్ రెడ్డి అన్నారు. చిన్న వయసులో రాజకీయాల్లో డైనమిక్ లీడర్ గా ఎదిగిన వ్యక్తీ రేవంత్ రెడ్డి అని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కి, నిర్బంధాలతో పాలన చేస్తున్న కేసీఆర్ పైన పోరాటం చేసిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఒకే ఒక్కడు పుస్తక ఆవిష్కరణ చేసుకున్నామని తెలిపారు. ఒకే ఒక్కడు పుస్తకాన్ని రచించిన వేణుగోపాల్ రెడ్డి, విజయార్కేకు అభినందనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటి నుంచి ముందుగా రేవంత్ రెడ్డికీ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. రేవంత్ రెడ్డి నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని .. ఎక్కువ కాలం రాజకీయాల్లో ఉండాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. ఇదిలా ఉండగా.. రేపు (శుక్రవారం) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎన్నో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.

# మహారాష్ట్రలో హోరాహోరీ

### మోడీ ప్రతిష్టకు సవాల్‌గా ఎన్నికలు

### బలపడుతున్న ఇండియా కూటమి

**దేశంలోని ఏ రాష్ట్రంలోనూ జరగని విధంగా మహారాష్ట్రలో శాసనసభ ఎన్నికల సమరం సాగబోతోంది. ఈ ఎన్నికలలో ఆరు కీలక పార్టీలు తలపడుతున్నాయి. గతంలో శివసేనను చీల్చి దానిని చికాకు పెట్టిన మోడీకి ఇప్పుడు ఈ ఎన్నికలు సవాల్ లాంటివే. శివసేనను చీల్చి ఏక్‌నాథ్ షిండేను సిఎంగా చేసినా... ఫలితం లేదు. అక్కడి ప్రజలు బిజెపి కూటమికి వ్యతిరేకంగా ఉన్నారు. మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో ఇది స్పష్టం అయ్యింది. రాష్ట్రంలో మొత్తం శాసనసభ స్థానాలు 288. ఏ ఒక్క పార్టీకీ రాష్ట్రవ్యాప్తంగా మద్దతు లేదు.**




ముంబయి : ఒక్కో పార్టీకి ఒక్కో ప్రాంతంలో బలం ఉంది. ఈ ఎన్నికలలో పలు అంశాలు ప్రభావం చూపబోతున్నాయి. మరాఠాలు,ఒబిసిల మధ్య వివాదం, ఉల్లి రైతుల డిమాండ్లు, చెరకు పండించే ప్రాంతాలలో ఆందోళనలు? ఇవన్నీ ఓటర్లపై ప్రభావం చూపే అంశాలే. ఈ ప్రాంతంలో చెరకు తోటలు అధికంగా ఉన్నాయి. అవిభక్త ఎన్‌సిపి, కాంగ్రెస్ పార్టీలకు ఇక్కడ మంచి ఆదరణ ఉంది. ఈ ప్రాంతంలోని ఆరు జిల్లాలలో 70 శాసనసభ స్థానాలు ఉన్నాయి. పశ్చిమ మహారాష్ట్ర రాజకీయాలపై సహకార రంగం ప్రభావం ఎక్కువ. 1960 నుండి మహారాష్ట్రను పాలించిన 20 మంది ముఖ్యమంత్రులలో ఐదుగురు ఈ ప్రాంతం వారే. సీనియర్ నేత శరద్ పవార్‌ది కూడా పశ్చిమ మహారాష్ట్రే. 2014 వరకూ ఇక్కడ కాంగ్రెస్–ఎన్‌సిపి కూటమిదే హవా. గత శాసనసభ ఎన్నికలలో అవిభక్త ఎన్‌సిపి 27, కాంగ్రెస్ 12 స్థానాలు గెలుచుకోగా, బిజెపికి 20, శివసేనకు ఐదు స్థానాలు వచ్చాయి. ఇటీవలి లోక్‌సభ ఎన్నికలలో ఈ ప్రాంతంలోని మొత్తం 10 స్థానాలలో ఎంవిఎకు 8 సీట్లు లభించాయి. ఇప్పుడు శరద్ పవార్, ఆయన మేనల్లుడు అజిత్ పవార్ మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది. బిజెపి నుండి సీనియర్ నేతలను ఆకర్షించడంలో శరద్ పవార్ విజయం సాధించ గలిగారు. రాబోయే శాసనసభ ఎన్నికలలో అజిత్ పవార్ నాయకత్వం లోని ఎన్‌సిపి ఏ మేరకు 2లో

## ఉద్యోగ నియామకాల ఎంపిక ప్రక్రియ

**మధ్యలో నిబంధనలు మార్చరాదు**

**సుప్రీంకోర్టు కీలక తీర్పు**



న్యూఢిల్లీ : సుప్రీంకోర్టు గురువారం కీలక నిర్ణయం తీసుకుంది. ఉద్యోగ నియామకాలకు సంబంధించి ఎంపిక పక్రియ ప్రారంభమైన తర్వాత ప్రభుత్వ ఉద్యోగాల్లో నియామకాలకు సంబంధించిన నిబంధనలను మార్చలేమని కోర్టు పేర్కొంది. పోస్టుల ఎంపిక పక్రియ ప్రారంభమైన తర్వాత నియమాలను మధ్యలో మార్చలేమని సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం తీర్పు చెప్పింది.

## నేడు యాదాద్రికి సీఎం రేవంత్

**పుట్టిన రోజు సందర్భంగా ప్రత్యేక పూజలు**

**యాదాద్రి అభివృద్ధిపై అధికారులతో సమీక్ష**

**వలిగొండ వద్ద మూసీపునరుజ్జీవ యాత్ర ప్రారంభం**

హైదరాబాద్ : తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తన పుట్టిన రోజును శుక్రవారం జరుపు కోనున్నారు. ఈ సందర్భంగా ఉదయం 8 గంటలకు ఆయన తన కుటుంబ సమేతంగా యాదాద్రికి వెళ్ల నున్నారు. ఉదయం 8:45 గంటలకు యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు చేయ నున్నారు. ఉదయం 10 గంటలకు యాదాద్రి అధికారులతో ఆలయ అభివృద్ధిపై సీఎం సమీక్ష నిర్వహించనున్నారు. మిగతా 2లో

# భుజాలు తడుముకుంటున్న కెటిఆర్

**అరాచకాలు బయటపడుతుంటే భయం పట్టుకుంది**

**చట్టం తనపని తాను చేసుకు పోతుంది**

**రైతులకు, నిరుద్యోగులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం**

**తొర్రూరు మార్కెట్ కమిటీ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి**

మహబూబాబాద్ : 'గుమ్మడి కాయల దొంగ అంటే.. భుజాలు ఎందుకు తడుముకుంటున్నవ్ కేటీఆర్..?' అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రశ్నించారు. కేటీఆర్.. నువ్వు చేసిన తప్పేంటో నీకు తెలుసు.. పడబోయే శిక్ష ఏంటో నీకు తెలుసు' అని అన్నారు. 11 నెలలుగా బీఆర్ఎస్ ప్రభుత్వ అరాచకాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయని అన్నారు. గురువారం తొర్రూర్ వ్యవసాయ నూతన మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార సభలో ఆయన మాట్లాడుతూ.. 'తల తాకట్టు పెట్టయిన డిసెంబర్ లోపు 13 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని అన్నారు. 'రుణమాఫీ అయ్యాక నీ తల ఏ టైర్ కింద పెడతావో ఆలోచించుకో' అని అన్నారు. తాను బీఆర్ఎస్‌లో చేరే సమయంలో కేసీఆర్‌ను తండ్రిలా భావించి కాళ్లు మొక్కానని అన్నారు. కానీ తడిగుడ్డతో గొంతు కోశారని ఆవేదన వ్యక్తం చేశారు. 2లో



# ఆందోళనకరంగా అంతర్జాతీయ పరిణామాలు

ట్విట్టర్ లో ఉద్యోగం కోల్పోయిన అమెరికాలోని మనోళ్లకు కొత్త చిక్కు వచ్చి పడింది. హెచ్ 1బీ వీసాపై అక్కడ ఉంటున్న మనోళ్లు.. రెండు నెలల్లోగా కొత్త ఉద్యోగంలో చేరాలి. లేదంటే అమెరికా వదిలి వెళ్లిపోవాల్సి ఉంటుంది. దీంతో ట్విట్టర్ తదితర సంస్థల్లో ఉద్యోగం కోల్పోయిన మనోళ్లందరూ కొత్త జాబ్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. అమెరికాలోని కంపెనీలు నాన్ ఇమిగ్రెంట్ వీసా హెచ్ 1బీ కింద ఇతర దేశాల ఎంప్లాయీస్ ను తీసుకుంటాయి. ఈ వీసా కింద ఎక్కువ శాతం మన దేశం, చైనా వాళ్లే వెళ్తుంటారు. హెచ్-1బీ వీసాతో మూడేండ్ల పాటు అమెరికాలో ఉండొచ్చు. ఈ గడువు పొడిగించుకునే అవకాశం కూడా ఉంది. మొత్తం మీద ఆరేండ్లకు మించి ఉండరాదు. అయితే చట్ట ప్రకారం.. ఉద్యోగం లేకుండా హెచ్ 1బీ వీసాపై అమెరికాలో ఉండడానికి వీల్లేదు. ఈ వీసా ఉండి ఉద్యోగం కోల్పోయిన వాళ్లు రెండు నెలల వరకు దేశంలో ఉండొచ్చు. అంతలోపు వేరే ఉద్యోగంలో చేరాలి. లేదంటే దేశం వదిలి వెళ్లాల్సి ఉంటుంది. ఈ క్రమంలో ఎక్స్‌లో ఎంతమందిని కంపెనీ తొలగించిందనేది స్పష్టత లేదు. ఒకవేళ కొత్త జాబ్ దొరకకున్నా హెచ్ 1బీ వీసాదారులు అమెరికాలో ఉండేందుకు ఒక అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. వాళ్లు బీ2 వీసాకు మారాలని సూచిస్తున్నారు. ఇది విజిటర్ వీసా. దీనిపై గరిష్టంగా 6 నెలలు అమెరికాలో ఉండొచ్చు. ఆ తర్వాత కొన్ని నెలలు పొడిగించుకునే అవకాశం కూడా ఉంది. 45 రోజుల్లోగా జాబ్ దొరక్కపోతే బీ2 వీసాకు దరఖాస్తు చేసుకోవాలి. దీంతో మాజీ ఉద్యోగులకు కొంత టైమ్ దొరుకుతుంది. అప్పుడు కొత్త జాబ్ చూసుకొని మళ్లీ హెచ్ 1బీకి మారిపోవచ్చు. అయితే బీ2 వీసాపై ఉద్యోగం చేసేందుకు అవకాశం లేదు. ఈ టైమ్‌లో బతికేందుకు అవసరమైన డబ్బులు సమకూర్చు కోవాలని యూఎస్ ఇమిగ్రేషన్ సూచిస్తోంది. కాగా, మాజీ ఉద్యోగులు కొంద రు వర్సిటీల్లో అడ్మిషన్లకు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు ఫేస్ బుక్ మాతృసంస్థ మెటా భారీ సంఖ్యలో ఉద్యోగుల్ని తొలగించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ వారంలోనే వేలాది మంది ఉద్యోగుల్ని ఇంటికి సాగనంపేం దుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు సమాచారం. అయితే దీనిపై స్పందించేందుకు మెటా నిరాకరించింది. సెప్టెంబర్ క్వార్టర్ లో నిరాశజనక ఫలితాలు నమోదవుతాయని భావిస్తున్న మెటా వచ్చే ఏడాది నాటికి కంపెనీ స్టాక్ వాల్యూ 67బిలియన్ డాలర్ల మేర తగ్గుతుందని అంచనా వేస్తోంది. ఈ ఏడాది ఇప్పటికే మెటా అర ట్రిలియన్ డాలర్ల మేర నష్టాన్ని మూటగట్టుకుంది. దీనికి తోడు ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వృద్ధిరేటు తగ్గడం, టిక్ టాక్ నుంచి ఎదురవుతున్న పోటీ, యాపిల్ ప్రైవసీ పాలసీలో చేసిన మార్పులు, మెటావర్స్ కోసం భారీ మొత్తంలో పెట్టుబడి పెట్టాల్సి ఉండటం తదితర అంశాలు తలకు మించిన భారాన్ని మోపుతున్నట్లు మెటా చీఫ్ జూకర్ బర్గ్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇక మెటావర్స్ కోసం భారీ మొత్తంలో పెడుతున్న పెట్టుబడి నుంచి పదేళ్ల తర్వాత గానీ రాబడి వచ్చే అవకాశం లేదు. కాస్ట్ కట్టింగ్‌లో భాగంగా ఉద్యోగ నియామకాలను పక్కన బెట్టడంతో పాటు ఉన్న ఉద్యోగులను సైతం సాగనంపాలని అనేక కంపెనీలు నిర్ణయించినట్లు సమాచారం. ఇలాంటి పరిస్తితి అమెరకిన్లకైనా, మనకైనా తట్టుకోవడం కష్టం. అలా కాకుండా మానవ వనరులను ఉపయోగించుకునేలా ఆయా కంపెనీలు ప్రణాళికలు సిద్దం చేసుకోవడం ఉత్తమం.

## నేడు యాదాద్రికి సిఎం రేవంత్

అనంతరం మూసి పునరుజ్జీవ ప్రజా చైతన్య పాదయాత్ర ప్రారంభించ నున్నారు. మధ్యాహ్నం 1 గంటకు వలిగొండ మండలం సంగెం నుంచి సీఎం రేవంత్ రెడ్డి ప్రజా చైతన్య పాదయాత్ర చేపడుతారు. మూసీ పరివాహక ప్రాంతంలో 6కిలోమీటర్లు పాదయాత్ర చేయనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగానే భీమలింగం, ధర్మారెడ్డి కాల్వలను సందర్శించనున్నారు. అనంతరం మూసి పరివాహక ప్రాంత రైతులతో సమావేశం కానున్నారు. రైతుల యోగా క్షేమాలు అడిగి తెలుసుకోనున్నారు. రైతులతో సమావేశం అనంతరం తిరిగి హైదరాబాద్ చేరుకోనున్నారు. ఈ కార్యక్రమ ఏర్పాట్లను ఎంపీ చామల కిరణ్ కుమార్, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ పర్యవేక్షిస్తున్నారు.

# ఫార్ములా ఇష్యూలో అసలు దోషీ రేవంతే

### రూ.800 కోట్ల నుంచి 900 కోట్లు రాకుండా అడ్డుకున్నాడు

### రేవంత్‌ను జైలుకు పంపాలి : టీఎస్ రెడ్కో మాజీ చైర్మన్ వై.సతీష్ రెడ్డి

హైదరాబాద్ : ఫార్ములా ఈ రేసు విషయంలో అసలు దోషి రేవంత్ రెడ్డి అని, ప్రస్తుతం రాష్ట్రానికి మున్సిపల్ మంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డే.. రూ.50 కోట్లు నష్టపోవడానికి కారణమయ్యారని టీఎస్ రెడ్కో మాజీ చైర్మన్ వై.సతీష్ రెడ్డి ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్రానికి రావాల్సిన దాదాపు రూ. 800 కోట్ల నుంచి రూ.900 కోట్ల పెట్టుబడులు రాకుండా అడ్డుకున్నారని విమర్శించారు. కావున రేవంత్‌పై చర్యలు తీసుకొని జైలుకు పంపాలన్నారు.ఎలక్ట్రిక్ వాహనాల వైపు ప్రజలు ఆసక్తి చూపించేలా వారికి అవగాహన కల్పించే ఉద్దేశంతో నాడు ఫార్ములా ఈ రేస్ నిర్వహించడానికి మున్సిపల్ శాఖ మంత్రిగా కేటీఆర్ ఎంత కష్టపడ్డారో.. రెన్యూయెబుల్ ఎనర్జీ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా నేను దగ్గరుండి చూశాన్నారు. ఫార్ములా ఈ ఆపరేషన్స్ సంస్థను ఒప్పించి, ప్రమోటర్లను తీసుకొచ్చి విజయవంతంగా ఈవెంట్ నిర్వహించారు. మొట్టమొదటి ఫార్ములా ఈ రేస్ ఎక్కడ జరిగింది అంటే.. హైదరాబాద్ లోనే అని భవిష్యత్ తరాలు కూడా చెప్పుకుంటాయి. అంతేకాదు ఈ మొబిలిటీ వీక్ పేరుతో కార్యక్రమాలుచేపట్టి ఎలక్ట్రిక్ వాహనాల గురించి ప్రజలకు అవగాహన కల్పించే ప్రయత్నం చేశారని గుర్తు చేశారు. అలాగే ఫార్ములా ఈ రేస్ నిర్వహణతో హైదరాబాద్‌కు గ్లోబల్ ఇమేజ్ వచ్చింది. అంతర్జాతీయ ప్రముఖులు, సినీ, క్రీడారంగా ప్రముఖులు హైదరాబాద్‌కు వచ్చి ఈ ఈవెంట్‌లో పాల్గొన్నారు. ప్రస్తుతం బీజేపీ ఎంపీగా ఉన్న కొండా విశ్వేశ్వర్ రెడ్డి కూడా ఫార్ములా ఈ రేస్ ను స్వాగతించారు. స్వయంగా ఆయన కుమారుడే ఈ రేస్ లో పాల్గొన్నారని పేర్కొన్నారు. 2023లో జరిగిన ఈవెంట్‌కు ప్రభుత్వం చేసిన ఖర్చు ఒక్క రూపాయి కూడా వృథా కాలేదు. దాదాపు రూ.700 కోట్ల విలువైన పెట్టుబడులు వచ్చాయన్నారు. ప్రభుత్వం స్వయంగా ఖర్చు పెట్టింది తక్కువే అయినా.. రాష్ట్రానికి జరిగిన లాభం మాత్రం చాలా ఎక్కువని స్పష్టం చేశారు. 2024లో కూడా రేస్ మన రాష్ట్రంలోనే జరగాలని, మరిన్ని పెట్టుబడులు వస్తాయని కేటీఆర్ భావించారు.

## అప్పు ఆ కుటుంబం పాలిట శాపమైంది

### వేధింపులు తాళలేక గోదావరిలో దూకి తండ్రి, కూతురు మృతి

హైదరాబాద్ : చేసిన అప్పు ఓ కుటుంబం పాలిట శాపంగా మారింది. అప్పుల వాళ్ల వేధింపులు భరించలేక ఆత్మహత్యకు పాల్పడింది. ఈ విషాదకర సంఘటన నిజామాబాద్ జిల్లాలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..నిజామాబాద్ న్యాల్ కల్ రోడ్డులో నివాసం ఉండే వేణు(50) చిరు వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఆయనకు భార్య అనురాధ, కూతురు పూర్ణిమ (24) ఉన్నారు. కాగా, వ్యాపార నిమిత్తం స్థానిక వడ్డీ వ్యాపారులు రోషన్, వికాస్ వద్ద రెండేళ్ల కింద రూ.3 లక్షల అప్పు తీసుకున్న వేణు మొత్తానికి వడ్డీతో సహా అసలు చాలావరకు కట్టాడు. అయినా వడ్డీ, చక్రవడ్డీల కింద జమ చేసి ఇంకా అప్పు కట్టాలని లేదంటే భార్యాకూతుళ్లను అందరిలో వివస్త్రలను చేస్తామని బెదిరించారు. దీంతో వడ్డీ వ్యాపారస్తుల వేధింపులు తట్టుకోలేక వేణు కుటుంబం బాసర వద్ద గోదావరిలో దూకారు. గమనించిన స్థానిక జాలరులు అనురాధను అతి కష్టం మీద కాపాడారు. వేణు మృతదేహం లభించింది. కూతురు పూర్ణిమ మృతదేహం కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

# 11 నెలల్లోనే ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత

బీజేపీ అన్నారు. రెగ్యులర్‌గా సంస్థాగత ఎన్నికల నిర్వహించుకుంటున్న పార్టీ బీజేపీ అని తెలిపారు. తెలంగాణ లో సుమారు 35 లక్షలు చేరుకుందని అన్నారు. ఈ నెల 15 వరకు సభ్యత్వ సేకరణ కొనసాగు తుందన్నారు. వివిధ స్థాయిల్లో బీజేపీ కమిటీల్లో 30శాతం కొత్త వారికి అవకాశం ఇచ్చారని తెలిపారు. బూత్ నుండి జాతీయ స్థాయి వరకు సమర్థులైన వారితో కమిటీ వేసినట్లు వెల్లడించారు. బీజేపీలో కొత్త వారిని చేర్పించాలని, భాగస్వామ్యులను చేయాలన్నారు. ఇతర పార్టీల్లో ఏమీ జరుగుతుంది తెలుసు. కుటుంబాల ఆధారంగా నడిచే పార్టీ లు అవి. ఆ పార్టీ లకి తరవాత ప్రెసిడెంట్ అవుతారో ముందే చెప్పొచ్చని తెలిపారు. బీజేపీ మాత్రం ప్రజాస్వామ్యంగా ముందుకు వెళ్తుంది? ఎవరైనా పార్టీ లో అధ్యక్షులు కావొచ్చన్నారు. ఇకపోతే తెలంగాణ పరిస్థితి పెనం నుండి పొయ్యి లో పడ్డట్టు అయిందన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అవుతుంది. ఒక కొత్త పెన్షన్ ఇవ్వలేదని మండిపడ్డారు. అప్పులు మాత్రం విపరీతంగా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల పక్షాన పోరాటం చేయాలని కిషన్ రెడ్డి తెలిపారు. ఒక వైపు సంస్థాగత అంశాల పై దృష్టి పెడుతూనే.. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలన్నారు. ప్రజలకు అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. ధాన్యం కొనుగోలు కి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వం మిల్లర్లు, మధ్య దళారులతో కుమ్మక్కు అయ్యి రైతులకు నష్టం కలిగిస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి మాటలు కోటలు దాటుతున్నాయి కానీ పనులు మాత్రం జరగడం లేదన్నారు. ఇక్కడ ఇచ్చిన హామీలు అమలు చేసినట్టు మహారాష్ట్రలో దుర్మార్గంగా ప్రకటనలు ఇచ్చుకుంటున్నారు

# మహారాష్ట్రలో హోరాహోరీ

ప్రభావం చూపుతుందో వేచి చూడాల్సి ఉంది. పశ్చిమ ప్రాంతంలో నెలకొన్న వ్యవసాయ సంక్షోభాన్ని తనకు అనుకూలంగా మార్చుకోవాలని ప్రతిపక్ష ఎంవిఎ ప్రయత్నిస్తోంది. పోటీలో కాంగ్రెస్, బిజెపి జాతీయ పార్టీలు కాగా శివసేన, శివసేన (యుబిటి), ఎన్‌సిపి, ఎన్‌సిపి (శరద్ పవార్) ప్రాంతీయ పార్టీలు. అధికారంలో ఉన్న మహాయుతిలో బిజెపి 152, ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన 78, అజిత్ పవార్ నాయకత్వంలోని ఎన్‌సిపి 52 స్థానాలలో అభ్యర్థులను నిలిపాయి. ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ (ఎంవిడి)లో కాంగ్రెస్ 102, సేన (యుబిటి) 96, ఎన్‌సిపి ఎస్‌పి) 87 స్థానాలకు పోటీ చేస్తున్నాయి. ఈ రెండు శిబిరాలూ తమ మిత్రపక్షాలైన చిన్న చిన్న పార్టీలకు కొన్ని స్థానాలను వదిలేశాయి. ప్రస్తుతానికి ఇరు పక్షాల పరిస్థితి నువ్వానేనా అన్నట్టుగా ఉందని రాజకీయ విశ్లేషకులు చెప్పారు. లోక్‌సభ ఎన్నికలలో ఎంవిడికి అధిక స్థానాలు వచ్చినప్పటికీ రెండు కూటములకు వచ్చిన ఓట్ల శాతంలో తేడా స్వల్పమేనని అభరు తెలిపారు. మజ్లిస్, ప్రహార్ జనశక్తి పార్టీ (పిజెపి), వంచిత్ బహుజన్ అఘాడీ (విబిఎ), మహారాష్ట్ర నవనిర్మాణ సేన (ఎంఎన్‌ఎస్) వంటి పార్టీలు ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే అవకాశాలు లేకపోలేదు. రాజ్ థాకరే నాయకత్వంలోని ఎంఎన్‌ఎస్ మహిమ్‌లో సేన (యుబిటి) ఓట్లకు, నాసిక్‌లో మహాయుతికి నష్టం చేకూర్చవచ్చునని దేశ్‌పాండే అంచనా. హిందుత్వ సంస్థల వేదికగా ఉన్న హిందూ సకాల్ సమాజ్ పలు ప్రాంతాలలో ర్యాలీలు నిర్వహిస్తోంది. ఈ సంస్థ కూడా ఎన్నికల ఫలితాలపై కొంతమేర ప్రభావం చూపే అవకాశం ఉంది. మహారాష్ట్రలో ఆరు ప్రాంతాలు, 36 జిల్లాలు ఉన్నాయి. ఈ ప్రాంతంలోని నాలుగు జిల్లాలలో కలిపి 35 శాసనసభ స్థానాలు ఉన్నాయి. ఇక్కడ గిరిజనులు, ఓబీసీలు అధికంగా ఉంటారు. ఓబీసీల ఓట్లు సంఘటితం కావడంతో గతంలో బిజెపి లబ్ధి పొందగలిగింది. ఉల్లి పండించే రైతులలో పెల్లుబుకుతున్న ఆగ్రహం మహాయుతిని దెబ్బతీసే అవకాశాలు కన్పిస్తున్నాయి. గత లోక్‌సభ ఎన్నికలలో బిజెపికి కేవలం రెండు స్థానాలు మాత్రమే వచ్చాయి. కాంగ్రెస్‌కు రెండు, ఎన్‌సిపి (పవార్), శివసేన (యుబిటి)లకు ఒక్కో స్థానం దక్కాయి. గత శాసనసభ ఎన్నికలలో బిజెపికి 13 సీట్లు లభించాయి. ఎన్‌సిపి 7, సేన 6, కాంగ్రెస్ 5 స్థానాలు గెలుచుకున్నాయి. ఉత్తర మహారాష్ట్రలో మజ్లిస్ పార్టీకి రెండు స్థానాలు వచ్చాయి. త సంవత్సరం డిసెంబరులో ఉల్లి ఎగుమతులపై విధించిన నిషేధాన్ని ఈ మేలో తొలగించారు. ఉల్లిపై ఎగుమతి సుంకాన్ని 40 శాతం నుండి 20 శాతానికి తగ్గిస్తూ కేంద్రం గత సెప్టెంబరులో నిర్ణయం తీసుకుంది. ఈ అంశాలు ఓటర్లపై ప్రభావం చూపవచ్చు. ఐదు జిల్లాలలో విస్తరించి ఉన్న కోస్తా ప్రాంతంలో 39 శాసనసభ స్థానాలు ఉన్నాయి. ఇక్కడ బాల్ థాకరే నేతృత్వంలోని అవిభక్త శివసేన ప్రభావం ఎక్కువే. థానే ప్రాంతంలో ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేకు గట్టి పట్టుంది. ఈ ప్రాంతంలో కూడా మహాయుతి ప్రభుత్వం భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులపై ఆశలు పెట్టుకుంది. గతంలో శివసేనకు కంచుకోటలుగా ఉన్న కొంకణ్, రత్నగిరి, సింధుదుర్గ్‌లో కాలూనాలని బిజెపి ప్రయత్నిస్తోంది. కొన్ని దశాబ్దాలుగా ముంబయి, దాని పరిసర జిల్లాలలో అవిభక్త శివసేనకు మంచి పట్టుంది. బృహన్ ముంబయి మున్సిపల్ కార్పొరేషన్‌పై శివసేన పాతిక సంవత్సరాల పాటు అప్రతిహతంగా ఆధిపత్యం చెలాయించింది. రాష్ట్రంలో కొత్తగా చేపట్టిన పారిశ్రామిక ప్రాజెక్టులను ప్రభుత్వం పొరుగున ఉన్న గుజరాత్‌కు కట్టబెడుతోందని ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ప్రత్యేక విదర్భ రాష్ట్ర ఏర్పాటుకు బిజెపి వ్యూహాత్మకంగా మద్దతు ఇవ్వడం ఆ పార్టీకి బాగా కలిసొచ్చింది. శివసేన వ్యతిరేకించడంతో ఆ ప్రతిపాదన ఎన్నడూ ముందుకు రాలేదు. విదర్భను పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తానంటూ బిజెపి కొత్త పల్లవి అందుకుంది. 2019 శాసనసభ ఎన్నికలలో బిజెపికి 29, శివసేనకు 7 సీట్లు వచ్చాయి. ఇటీవలి సార్వత్రిక ఎన్నికలలో విదర్భలోని 10 స్థానాలలో ఎంవిఎకు 7 సీట్లు లభించాయి. ఆర్‌ఎస్‌ఎస్ కేంద్ర కార్యాలయం ఈ ప్రాంతంలోని నాగపూర్‌లోనే ఉంది. బిజెపికి చెందిన గడ్కరీ, ఫడ్నవీస్ వంటి ప్రముఖ నేతలు ఇక్కడి వారే. సోయాబీన్, పత్తి పండించే రైతులకు పెట్టుబడి వ్యయం అధికంగా ఉండడం ఎన్నికలపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

# భుజాలు తడుముకుంటున్న కెటిఆర్

తనకు నాలుగు గోడల మధ్య కాళ్లు పట్టుకొనే అవసరం లేదని అన్నారు. ఎర్రబెల్లి దయాకర్ రావు 'పొంగులేటి హోం మంత్రా..? అలా ఎందుకు మాట్లాడుతున్నారు' అని అంటున్నారని, తాను క్యాబినెట్ మంత్రినని, అన్ని విషయాలూ మాట్లాడుతానని అన్నారు. కేటీఆర్ పాదయాత్ర చేస్తానని అంటున్నారని, పాదయాత్ర చేస్తారో.. మోకాళ్ల యాత్ర చేస్తాడో నిర్ణయం ఆయనే తీసుకోవాలని పొంగులేటి ఎద్దేవా చేశారు. తాను ఆ పార్టీ, ఈ పార్టీ నేతలను అరెస్టు చేస్తారని ఎక్కడా చెప్పలేదని తెలిపారు. దానికి శ్రీనివాస్ రెడ్డి అదాని కాళ్లు మొక్కాడని ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. తనకు చట్టం తెలుసునని, ఎప్పుడు, ఎక్కడ ఏం జరగాలో అది జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ హాట్ కామెంట్స్ చేశారు. రాష్ట్ర ప్రజలు మార్పు కావాలని ఇందిరమ్మ రాజ్యం తీసుకొచ్చారని అన్నారు. గత ప్రభుత్వం 7 లక్షల 19 కోట్ల రూపాయలు అప్పు చేసి ఇప్పుడు విమర్శలు చేస్తున్నారు.. ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం మీద బావ బావమరిది తప్పుడు ప్రచారు చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రత్యక్షంగా రైతుల కోసం ఇప్పటి వరకు రూ. 18 వేల కోట్లు రుణమాఫీ చేశాం.. మిగతా 12 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని మంత్రి పొంగులేటి తెలిపారు. బావ బావమరిది తల ఎక్కడ పుట్టుకుంట్టారో అప్పుడు చెప్పుతామని అన్నారు. పేదల పక్షపాతి ప్రభుత్వం కాబట్టి రైతుబంధు కొంచెం ఆలస్యమవుతుందని మంత్రి అన్నారు. తాము ఇచ్చే స్మార్ట్ కార్డు ప్రభుత్వం ఇచ్చే ప్రతి పథకానికి అని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన తర్వాత ధరణిలో విదేశాల సంస్థలకు ఇచ్చిన భూమిని మళ్ళీ తీసుకొస్తున్నాం.. దేశంలో ఎక్కడ లేనటువంటి కొత్త రెవెన్యూ చట్టాన్ని తీసుకొస్తున్నామని పేర్కొన్నారు. తప్పు చేస్తే పేదవాడి సొమ్మును కొల్లగొడితే పేదవాడికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. గుమ్మడికాయ దొంగ అంటే కేటీఆర్ ఎందుకు భయపడుతున్నావో చెప్పాలన్నారు. నీవు ఎందుకు పాదయాత్ర చేస్తున్నావో ప్రజలకు చెప్పాలని తెలిపారు. మనిషిని మనిషిలా గౌరవించని మీరు.. పదవిపోయే సరికి ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. చట్టానికి తెలుసు.. ఎప్పుడు, ఎక్కడ ఏమి జరగాలో తెలుసు.. త్వరలో చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని మంత్రి పొంగులేటి తెలిపారు. రైతులకిచ్చిన మాటని తుచ తప్పకుండా చేస్తామన్నారు. రైతన్నలకి, నిరుద్యోగులకు ఈ ప్రభుత్వం చిత్త శుద్ధితో పని చేస్తుందని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల వరకు కొత్త పింఛన్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు అన్ని పథకాలు ఇచ్చి తీరుతామని మంత్రి పొంగులేటి తెలిపారు. కార్యక్రమంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి అనుమాండ్ల ఝాన్సీరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి అలాగే ప్రభుత్వా విప్ రామచంద్రు నాయక్, ఎమ్మెల్యే మురళీ నాయక్, ఎంపీలు, బలరాం నాయక్, కడియం కావ్య పాల్గొన్నారు.

# బెంగళూరు చేరుకున్న హైడ్రా బృందం

### చెరువుల పునరుద్ధరణ తీరుపై అధ్యయనం

### వర్షాకాలంలో వరదల నివారణ చర్యలపైనా స్టడీ

హైదరాబాద్ : బెంగళూరులో చెరువుల పునరుద్ధరణ తీరును హైడ్రా పరిశీలిస్తోంది. ఇక్కడ గొలుసుకట్టు చెరువులను పునరుద్ధరించారు. వీటిని పరిశీలించేందుకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ బెంగళూరు చేరుకున్నారు. రెండు రోజుల పాటు ఆయన నగరంలో చెరువుల పునరుద్ధరణపై అధ్యయనం చేయనున్నారు. హైడ్రా అధికారులు బుధవారమే బెంగళూరు వెళ్లగా.. రంగనాథ్ గురువారం అక్కడికి చేరుకున్నారు. చెరువుల పనరుద్ధరణతో పాటు విపత్తు నిర్వహణపై వారు అధ్యయనం చేయనున్నారు. హైడ్రా అధికారులు తమ పర్యటనలో యలహంకలోని కర్ణాటక స్టేట్ నేచురల్ డిజాస్టర్ మానిటరింగ్ సెంటర్‌ను సందర్శించనున్నారు. అక్కడి సీనియర్ శాస్త్రవేత్తలతో విపత్తు నిర్వహణపై సమావేశమవుతారు. అనంతరం అక్కడి నుంచి సెన్సార్స్ సహాయంతో పర్యవేక్షిస్తున్న మురుగునీటి వ్యవస్థను పరిశీలిస్తారు. బెంగళూరు కోర్ సిటీలో ఉన్న చెరువులను సందర్శిస్తారు. రెండో రోజు పర్యటనలో లేక్ మ్యాన్ ఆఫ్ ఇండియా ఆనంద్ మల్లిగవాడ్‌తో రంగనాథ్ సమావేశం కానున్నారు. కర్ణాటక ట్యాంక్ కన్జర్వేషన్ డెవలప్‌మెంట్ అథారిటీ చట్టం 2014పై చర్చించనున్నారు. ఆ తర్వాత ఎలక్ట్రానిక్ సిటీ సమీపంలోని మార్గందోన్హళ్లీ చెరువు, ఇన్ఫోసిస్ సంస్థ అభివృద్ధి చేసిన చెరువులను సందర్శించి అక్కడ అమలు చేసిన ఉత్తమ విధానాలు, సాంకేతికతను తెలుసుకోనున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ నగరంలో ఐదు చెరువులను పునరుద్ధరించాలని ఇటీవల ఆదేశించిన నేపథ్యంలో హైడ్రా ఆ దిశగా చర్యలను వేగవంతం చేసింది. కర్ణాటక ప్రభుత్వంతో పాటు సీఎస్‌ఆర్ కింద కొన్ని కంపెనీలు అభివృద్ధి చేసిన చెరువులను మూడు రోజుల పాటు స్టడీ చేయనున్నారు. తక్కువ ఖర్చుతో కర్ణాటక ప్రభుత్వం బెంగుళూరు లో 35 చెరువులను అభివృద్ధి చేసింది. చెరువుల పరిరక్షణకు, తీసుకుంటున్న చర్యలపై.. హైడ్రా బృందం క్షేత్రస్థాయిలో పరిశీలిస్తోంది. కమిషనర్ ఏవీ రంగనాథ్‌తో పాటు పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పర్యటిస్తున్నారు. పర్యటన ముగించుకొని వచ్చిన తర్వాత సిటీలో మొదటి దశలో నాలుగు చెరువుల ప్రక్షాళనపై ఫోకస్ పెట్టనున్నారు. బాచుపల్లి ఎర్రగుంట చెరువు, మాదాపూర్ సున్నం చెరువు, కూకట్ పల్లి నల్ల చెరువు, రాజేంద్రనగర్ అప్ప చెరువులకు హైడ్రా పునరుజ్జీవం తేనుంది. బెంగళూరులో చెరువుల పునరుజ్జీవనంపై క్షేత్ర స్థాయిలో స్థితిగతులను అధ్యయనం చేయడం, మురుగునీరు స్వచ్ఛంగా మార్చడం, డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌లో అనుసరించిన విధానాలను పరిశీలించనుంది. అలాగే భారీ వర్షాలు పడినప్పుడల్లా హైదరాబాద్ మహానగరాన్ని వరద నీరు ముంచెత్తడం, ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేం దుకు బెంగళూరు డిజాస్టర్ మేనేజ్మెంట్ నిపుణులతో హైడ్రా అధికారులు సమావేశం కానున్నట్లు సమాచారం.

## గాయ్...గాయ్ గత్తర చేస్తున్న రేవంత్

హైదరాబాద్ : సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి చేపడుతున్న వాస్తు మార్పులపై మాజీ మంత్రి హరీశ్ రావు స్పందించారు. నాడు కేసీఆర్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రీన్ టెక్నాలజీ, ఫైర్ సేఫ్టీ నార్మ్స్ తో దేశానికే తలమానికమైన కొత్త సెక్రటేరియట్ నిర్మిస్తే వాస్తు పిచ్చని నాడు రేవంత్ రెడ్డి గాయ్ గాయ్ గత్తర గత్తర చేసిండు. ఇప్పుడు ముఖ్యమంత్రిగా సెక్రటేరియట్‌కు పూటకో మార్పు చేస్తున్నాడని ఎద్దేవా చేశాడు. వాస్తు దోషం ఉందని ఒక్క గేట్ మార్పు చేయటానికి రూ.4 కోట్లు ఖర్చు పెడుతున్నారని ఇది కదా అసలు సిసలైన కాంగ్రెస్ మార్కు మార్పు అని ఎక్స్ వేదికగా స్పందించారు. ఇకనైనా పాలనపై దృష్టి పెట్టి ప్రజలకు మేలు జరిగే పనులు చేపట్టాలని హితవు పలికారు.

# కేసీఆర్ ఆనవాళ్లను చెరిపేసే ప్రయత్నం

సకల జనులను కాంగ్రెస్ పార్టీ కన్నీళ్లుపెట్టిస్తున్నదని విమర్శించారు. మార్పుకు ఓటేసిన ఫలితం తెలంగాణను వెంటాడుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన పల్లె, పట్టణ ప్రగతి కార్యక్రమంతో రాష్ట్రంలోని పల్లెలు, పట్టణాల రూపురేఖలు మారిపోయాయి. తెలంగాణ తొలి పాలకుడి ఆశయాలను రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కార్ నీరుగార్చడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఈ పనికిమాలిన పాలనలో పల్లె ప్రగతి లేదు.. పట్టణ ప్రగతి లేదని విమర్శించారు. ముందుచూపు లేని ముఖ్యమంత్రితో రాష్ట్రానికే అతీగతీ లేదని దుయ్యబట్టారు. 'పల్లె ప్రగతి' వల్ల మొన్నటి దాకా మురిసిన పల్లెలు.. నేడు మురికి కూపాలను తలపిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణ ప్రగతితో పరుగులు తీసిన పట్టణాలు, నేడు సమస్యలకు నిలయాలుగా మారుతున్నాయని ఫైరయ్యారు. ఒకప్పుడు పల్లె కన్నీరు పెడుతుంది అని పాడుకున్నాం.. ఇప్పుడు పట్టణాలు విలవిలలాడు తున్నాయని బాధపడే దుస్థితి దాపురించిందని విమర్శించారు. ఈ మార్పు మాకొద్దు అనే నినాదం మొదలైందని, కాంగ్రెస్‌ను కూకటివేళ్లతో పెకిలించే రోజు దగ్గరపడిందని ఎక్స్ వేదికగా చెప్పారు.

# ఉద్యోగ నియామకాల ఎంపిక ప్రక్రియ

ఈ కేసు రాజస్థాన్ హైకోర్టులో ఓ ప్రభుత్వ పోస్టు రిక్రూట్‌మెంట్‌కు సంబంధించినది. ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ మేరకు తీర్పుల చెప్పింది. సీజేఐ చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఈ నిర్ణయం తీసుకుంది. జస్టిస్ హ్రిషికేశ్ రాయ్, జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ పంకజ్ మిత్తల్, జస్టిస్ మనోజ్ మిశ్రా బెంచ్ ఈ తీర్పును వెలువరించింది. 2008లో కె.మంజుశ్రీ వర్సెస్ ఆంధ్రప్రదేశ్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును బెంచి సమర్థించింది. ఆ కేసు తీర్పు సరైనదని.. దానిని తప్పు అని చెప్పడానికి అవకాశం లేదని పేర్కొంది. 'ప్రభుత్వాలు నియామక పక్రియకు ముందే నిబంధనలు సిద్ధం చేసి ఆ తర్వాతే అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానించాలి. చివరికి ఖాళీలను పూరించిన తర్వాత ఆ పక్రియ ముగుస్తుంది. నిబంధనలు మార్చొచ్చని ముందుగానే చెబితే పర్వాలేదు. నియామక పక్రియ నిబంధనలు ఎవరికి నచ్చినట్లు వారు మార్చడానికి వీల్లేదు. కచ్చితంగా రాజ్యాంగంలోని ఆర్టికల్ 14కు అనుగుణంగా ఉండాల్సిందే. ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఉండాలి. మధ్యలో నిబంధనలు మార్చి అభ్యర్థులను ఇబ్బందిపెట్టరాదు.' అని ధర్మాసనం పేర్కొంది.

# తెలంగాణలో పలువురు డీఎస్పీల బదిలీ

హైదరాబాద్ : తెలంగాణలో పలువురు డీఎస్పీ అధికారులు బదిలీ అయ్యారు. ఈ మేరకు డీజీపీ ఇవాళ (గురువారం) ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం వెయిటింగ్‌లో ఉన్న అధికారి ఎస్ఆర్ దామోదర్ రెడ్డిని అంబర్‌పేట్ డీఎస్పీ, పీటీసీగా బదిలీ చేశారు. ప్రస్తుతం జగిత్యాల డీఎస్పీ, డీసీఆర్‌బీగా ఉన్న జీ మహేశ్ బాబుని కరీంనగర్ డీఎస్పీ, పీటీసీగా బదిలీ చేశారు. ఇక కరీంనగర్ డీఎస్పీ, పీటీసీగా ఉన్న బీ.రామానుజంను కాగజ్‌నగర్ ఎస్‌డీపీవోగా ట్రాన్స్‌ఫర్ చేశారు. కాగజ్‌నగర్ ఎస్‌డీపీవోగా ఉన్న ఏ.కరుణాకర్‌ను అసిఫాబాద్ ఎస్‌డీపీవోగా బదిలీ చేశారు. అసిఫాబాద్ ఎస్‌డీపీవోగా ఉన్న పీ.సదయ్యను బదిలీపై హైదరాబాద్‌లోని చీఫ్ ఆఫీస్‌లో రిపోర్ట్ చేయాలని డీజీపీ కోరారు. ప్రస్తుతం వనపర్తి డీఎస్పీ, డీసీఆర్‌బీగా ఉన్న కే.క్రిష్ణ కిశోర్‌ను తొర్రూర్ (మహబుబాబాద్) ఎస్‌డీపీవోగా బదిలీ చేశారు. ఇక తొర్రూర్ ఎస్‌డీపీవోగా ఉన్న వీ సురేశ్‌ను హైదరాబాద్‌లోని చీఫ్ ఆఫీస్‌లో రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. నిర్మల్ డీఎస్పీ, డీసీఆర్‌బీగా ఉన్న పీ.రవీందర్ రెడ్డిని ఖమ్మం ఏసీపీ, సీసీఆర్‌బీగా బదిలీ చేశారు. ఖమ్మం ఏసీపీ, సీసీఆర్‌బీగా ఉన్న డీ.ప్రసన్న కుమార్‌ను మెదక్ ఎస్‌డీపీవోగా ట్రాన్స్‌ఫర్ చేశారు. ఈ మేరకు సంబంధిత అధికారులకు డీజీపీ ఉత్వర్వులు జారీ చేశారు. కొత్త పోస్టింగ్ ప్రదేశాల్లో తక్షణమే రిపోర్ట్ చేయాలని స్పష్టం చేశారు.

# బెంగళూరులో బ్రిటన్ మాజీ ప్రధాని సందడి

బెంగళూరు : బ్రిటన్ మాజీ ప్రధాని, భారత సంతతికి చెందిన రిషి సునాక్ బెంగళూరులో మెరిశారు. తన భార్య అక్షతా మూర్తితో కలిసి ఓ కాఫీ షాప్‌లో సందడి చేశారు. స్థానికులతో ఫొటోలు, సెల్ఫీలు దిగుతూ ఆకట్టుకున్నారు. రిషి సునాక్, ఆయన భార్య అక్షతా మూర్తి ఇటీవలే బెంగళూరులోని థర్డ్ వేవ్ కాఫీ షాప్‌లో కాఫీ డేట్‌ను ఆస్వాదించారు. ఇద్దరూ టేబుల్ వద్ద కాఫీని ఎంజాయ్ చేస్తూ సరదాగా కబుర్లు చెప్పుకుంటూ కనిపించారు. ఆ సమయంలో కాఫీ షాప్‌కు వెళ్లిన స్థానికులు రిషి సునాక్ జంటను చూసి థ్రిల్ అయ్యారు. వారితో ఫొటోలు, సెల్ఫీలు దిగేందుకు ఎగబడ్డారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. కాగా, రిషి సునాక్ 2022 నుంచి 2024 వరకు యూకే ప్రధాన మంత్రిగా పనిచేసిన విషయం తెలిసిందే. ఇటీవలే జరిగిన ఎన్నికల్లో రిషి సునాక్ పార్టీ ఓటమి చవి చూసింది. ఇన్ఫోసిస్ సంస్థ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి, సుధామూర్తి కుటుంబం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఎంతో విజయవంతంగా ఓ సాఫ్ట్‌వేర్ సంస్థను నడుపుతున్నప్పటికీ సాదాసీదా జీవితాన్ని గడుపుతుంటారు. వీరి కుమార్తే అక్షతా మూర్తి. అక్షత.. రిషి సునాక్‌కు ప్రేమ వివాహం చేసుకుంది. రిషి యూకే ప్రధానిగా ఉన్న సమయంలో అక్షతా మూర్తి బెంగళూరు వీధుల్లో తన తండ్రితో కలిసి షాపింగ్ చేసిన విషయం తెలిసిందే. తండ్రి నారాయణమూర్తి, తల్లి సుధామూర్తి, ఇద్దరు కుమార్తెలు అనౌష్క, కృష్ణతో కలిసి నగరంలోని రాఘవేంద్ర మఠాన్ని సందర్శించారు. అయితే, ఆ టైంలో ఎలాంటి భద్రత లేకుండా సాధారణ పౌరుల్లా అక్కడ మొత్తం కలియతిరగడం అప్పట్లో హాట్‌టాపిక్‌గా మారింది.

# సమస్యల వలయంలో ఖని ప్రభుత్వ ఆసుపత్రి

- విఫలమైన శానిటేషన్ వ్యవస్థ - ఫార్మసీలో మందులు కరువు
- ఎమ్మారై స్కానింగ్ సెంటర్ మంజూరు చేయండి - ఆసుపత్రి సూపరింటెండెంట్ ను వెంటనే మార్చాలని ఏఐవైఎఫ్ డిమాండ్
- ఛలో సర్కారీ దావఖాన కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య డిమాండ్




**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) రామగుండం నగర సమితి ఆధ్వర్యంలో ఛలో సర్కారీ దావఖాన కార్యక్రమం పేరిట గోదావరిఖని ప్రభుత్వం ఆసుపత్రిని గురువారం నాడు ఏఐవైఎఫ్ బృందం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య మాట్లాడుతూ "గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో అనేక సమస్యలు నెలకొన్నాయని వాటిని పరిష్కరించాలంటే కొత్త సూపరిండెంట్ ని నియమించాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రిని సందర్శిస్తున్న క్రమంలో ఆసుపత్రిలో సానిటేషన్ వ్యవస్థను మెరుగుపరచాల్సిన అవసరం ఉందని రోగులకు వాడుతున్న దూదిని సర్జరీల నుండి తీస్తున్న దూదిని ఓపెన్ గా పెట్టడం ద్వారా ఈగలు ముసిరి రోగులతో వచ్చే వారికి కూడా రోగం వచ్చే పరిస్థితులు ఏర్పడతాయని పేర్కొన్నారు. ఓపి అనంతరం రోగులు ఫార్మసీ కి వెళ్తే అక్కడ మందులు లేవంటూ బయట కొనుక్కోవాలని ఉచిత సలహాలు ఇవ్వడం సరికాదని కచ్చితంగా పూర్తి స్థాయిలో మందులు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ఓపి రూములను సందర్శిస్తున్న క్రమంలో ఎక్కువగా జూనియర్ డాక్టర్ల పర్యవేక్షణ జరుగుతుందని సీనియర్ డాక్టర్లు కూడా ఓపిలో కూర్చునే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. డాక్టర్లు ఎమ్మారై స్కాన్ రాసినప్పుడు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే అనేక మంది పేద రోగులు ఆర్థికంగా లేక ఇబ్బందులకు గురవుతున్న కారణంగా ప్రభుత్వ ఆసుపత్రికి ఎమ్మారై స్కానింగ్ మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే మృతదేహాలను తరలించడానికి మార్చురి వాన్లను కూడా మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఆస్పత్రిలోని మహిళా వార్డులలో మూత్రశాలలను ఎప్పటికప్పుడు శుభ్రపరచకపోవడం ,నీటి సరఫరా లేకపోవడం వల్ల ఇబ్బందులకు గురవుతున్నారని దానిపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో వాటర్ ఫిల్టర్లు పాడైపోయి రోగులకు వారితో వచ్చే అటెండర్లకు మంచినీటి కొరత ఏర్పడుతుందని ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రిని సందర్శించిన వారిలో ఏఐవైఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు సాదుల శివకుమార్, ఆసాల నవీన్ వినయ్ కుమార్ పాల్గొన్నారు.

# బి.సి వసతి గృహాలు, గురుకులాలకు భవనాలు నిర్మించాలి

### జగిత్యాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం డిమాండ్



**జగిత్యాల (ది క్రైమ్ న్యూస్ ప్రతినిధి) :** జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగిన బీసీ సంక్షేమ సంఘం సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలోని 296 బీసీ కళాశాల వసతి గృహాలు 321 గురుకులాలకు వెంటనే సొంత భవనాలు నిర్మించాలని %దీజ% సంక్షేమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. హాస్టల్లల్లో, గురుకులాల్లో చదువుతున్న విద్యార్థుల మెస్ చార్జీల పెంపుపై కృతజ్ఞతలు తెలిపారు. రెండేళ్ల తమ నిరంతర పోరాటం తర్వాత మెస్ చార్జీలను పెంచడం ద్వారా సుమారు 8.60 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరనుందని తెలిపారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లు నిర్ణయించేందుకు ఏర్పాటు చేసిన %దీజ% కమిషన్ అందించే నివేదికకు ఆధారంగా హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో "ప్రత్యేక డెడికేషన్ కమిషన్" ఏర్పాటు చేసి రిజర్వేషన్లు వెంటనే ఖరారు చేయాలని ప్రభుత్వానికి సూచించారు. మరియు రాష్ట్రంలో హాస్టల్లో గురుకుల పాఠశాల విద్యార్థుల మెస్ చార్జీలు పెంచడం హర్షణీయమని ముఖ్యమంత్రి గారికి, ఉపముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని, అయితే మెస్ చార్జీలు పెంచడం వల్ల రాష్ట్రంలోని 8 లక్షల 60 వేల మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. కాలేజీ హాస్టళ్ళకు 1500 నుంచి 2100, గురుకుల హాస్టళ్లలో 3వ తరగతి నుంచి 7వ తరగతి వరకు 950 నుంచి 1330, 8వ తరగతి నుంచి 10వ తరగతి వరకు 1100 నుంచి 1540కి పెంచడంతోపాటు కాస్మోటిక్ ఛార్జీలు పెంచారన్నారు. అయితే పెంచిన ధరల ప్రకారం విద్యార్థులకు మంచి పౌష్టిక ఆహారం అందించాలన్నారు. అలాగే రాష్ట్రంలోని 295 బీసీ కాలేజీ హాస్టళ్ళు, 321 %దీజ% గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించాలని, కాలేజీ విద్యార్థులకు నెలకు 500 చొప్పున పాకెట్ మనీ ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ, బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, బి.సి యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్, బిసి మహిళా సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజా (న్యాయవాది), బి.సి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షురాలు బండపెల్లి మల్లీశ్వరి, యూత్ కో-ఆర్డినేటర్ హృషికేష్, ముద్దం గంగారెడ్డి, బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# దళారులను నమ్మి మోసపోవద్దు

### కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి - సన్నవడ్లకు రూ. 500 బోనస్ చెల్లిస్తాం - ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) :** అన్నదాతలు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దళారులకు అమ్మి మోసపోవద్దని, ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. గురువారం పెద్దపల్లి మండలంలోని పెద్దకల్వల, పెద్దబొంకూర్, కొత్తపల్లి, మూలసాల, బొజన్నపేట, హనుమంతునిపేట, మారేడుగొండ, గుర్రాంపల్లి,ముత్తారం గ్రామాల్లో సింగిల్ విండో, ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకుని మద్దతు ధర పొందాలని తెలిపారు. సన్నవడ్లకు క్వింటాలుకు రూ. 500 బోనస్ చెల్లిస్తామని, ఎవరూ ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు. ధాన్యంలో తరుగు పేరుతో కోతలు లేకుండా చివరి గింజవరకు ధాన్యం కొనుగోలు చేస్తామని భరోసా ఇచ్చారు. కొనుగోలు చేసిన ధాన్యానికి 48 గంటల్లో రైతులకు డబ్బులు చెల్లించేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ అసత్య ప్రచారాలు నమ్మవద్దని రైతులను కోరారు. ప్రభుత్వం ప్రకటించిన మేరకు ధాన్యంలో తేమ శాతం ఉండేలా రైతులు చూసుకోవాలని తెలిపారు. రైతుకు అండగా ఉంటానని, ఏ చిన్న సమస్య తలెత్తినా ఫోన్ చెస్తే స్పందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో పెద్దపల్లి మార్కెట్ ఛైర్మన్ ఈర్ల స్వరూప, సింగిల్ విండో చైర్మన్ మాదిరెడ్డి నర్సింహా రెడ్డి, కడార్ల శ్రీనివాస్, సుధాకర్ రెడ్డి, సత్యం, సంతోష్, రమేష్, మల్లేష్, కుమార్ తిరుపతి రావు, సుధాకర్ రెడ్డి, మోహన్, సతీష్, సుకూర్, శ్రీకాంత్, రమేష్,విండో సిఈఓలు మదన్ మోహన్, సురేష్, డైరెక్టర్లు, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.



### ధాన్యం సమస్యల పరిష్కారం కొరకు కాల్ సెంటర్ ఏర్పాటు ని - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ధాన్యం సమస్యలపై రైతులు 7995050781 ఫోన్ చేయగలరు**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్)** జిల్లాలో దాన్యం సమస్యల పరిష్కారం కొరకు కాల్ సెంటర్ ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ధాన్యం కొనుగోలులో రైతులకు ఎటువంటి సమస్యలు ఉన్న ఫోన్ నెంబర్ 7995050781 కు ఫోన్ చేసి సమస్యలు తెలియజేస్తే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలు గన్ని సంచులు, లారీల వంటి సమస్యలు ఏవైనా ఉంటే వెంటనే ఫోన్ నెంబర్ కు 7995050780 సంప్రదించాలని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

### నవంబర్ 20న కాంగ్రెస్ సేవాదళ్ శతాబ్ది ఉత్సవాలు

**జిల్లా నుండి పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలి - సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి**




**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్)** హైదారాబాద్ గాంధీ భవన్ లో నవంబర్ 20న నిర్వహించే కాంగ్రెస్ సేవాదళ్ శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొట్టం శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో గురువారం జిల్లా అధ్యక్షులు బొల్లి స్వామి అధ్యక్షతన నిర్వహించిన జిల్లా సేవాదళ్ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి సేవాదళ్ కార్యకర్తలను పెద్ద సంఖ్యలో శతాబ్ది ఉత్సవాలకు తరలించాలని తెలిపారు. సేవాదళ్ కార్యకర్తలు సమాజహితం కోసం పని చేయాలని, ప్రజలకు అందుబాటులో ఉండి సహకరించాలని సూచించారు. భవిష్యత్ కార్యాచరణపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. సమావేశంలో సేవాదళ్ పెద్దపల్లి జిల్లా ఇంఛార్జి, రాష్ట్ర కార్యదర్శి నీలకంఠ వెంకటేశ్వరరావు, ఎస్సీ సెల్ స్టేట్ కన్వీనర్ పెర్క సంతోష్, రాజ్ కుమార్, మహేష్, గొట్టె లింగయ్య, ఆకుల స్వామి, ప్రసాద్, స్వామి పాల్గొన్నారు.

# విపత్కర పరిస్థితుల్లో ధైర్యంగా ఉండాలి - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

### రామగుండం వైద్య కళాశాలలో నిర్వహించిన వైట్ కోట్ సేర్మనీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్




**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్)** వైద్యవృత్తిని ఎంచుకున్న విద్యార్థులు ఎటువంటి విపత్కర పరిస్థితిలోనైనా ధైర్యంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం రామగుండంలోని సింగరేణి వైద్య కళాశాలలో నిర్వహించిన వైట్ కోట్ సేర్మనీలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ వైద్యులుగా ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా నిర్దేశించుకున్న లక్ష్యాలను వైట్ కోట్ సేర్మనీ గుర్తు చేస్తుందని కలెక్టర్ తెలిపారు. గత రెండున్నర సంవత్సరాలుగా మీరు చేసిన కృషి ఫలితంగా ఈ రోజు వైట్ కోట్ సర్మనీ లో పాల్గొంటున్నారని, ఇక్కడ విద్యార్థులు వివిధ ప్రాంతాలు, సామాజిక ఆర్థిక పరిస్థితుల నుంచి వచ్చిన వారు ఉన్నారని, ప్రతి ఒక్కరికి ప్రత్యేకమైన కృషి ఉందని అన్నారు. సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ గత 3 సంవత్సరాలుగా ఉన్నతమైన సేవలు అందిస్తుందని, విద్యార్థులకు మెరుగైన సేవలు అందిస్తూ రాష్ట్రంలోనే అత్యుత్తమ వైద్య కళాశాల గా తీర్చిదిద్దే దిశగా కృషి చేస్తున్నారని అన్నారు. రాబోయే 4,5 సంవత్సరాలు మీ జీవితంలో చాలా కీలకం కాబోతుందని, అనేక సార్లు నిరుత్సాహపడే పరిస్థితులు రావచ్చని, ఒత్తిడి పెరగవచ్చని, ఎటువంటి పరిస్థితుల్లోనూ నమ్మకం ఆత్మవిశ్వాసం కోల్పోవద్దని, గత రెండున్నర సంవత్సరాలుగా చూపించిన ధైర్యం భవిష్యత్తులోనూ కొనసాగించాలని కలెక్టర్ తెలిపారు. సింగరేణి వైద్య కళాశాల నుంచి మొదటి బ్యాచ్ గా వచ్చే 150 మంది వైద్యులు ప్రపంచంలోనే నలుమూలల్లో ఎక్కడ ఉన్న ప్రజలకు ఉత్తమమైన సేవలు అందిస్తూ కళాశాలకు గర్వకారణంగా ఉంటారని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హిమబిందు సింగ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఈ నెల 24న కరాటే అసోసియేషన్ సమావేశం

### జిల్లా కరాటే అసోసియేషన్ కోశాధికారి ఆరెపల్లి హరీష్

గోదావరి ఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్) పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నవంబర్ 24న తెలంగాణ స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ సమావేశం నిర్వహించనున్నామని అసోసియేషన్ కోశాధికారి ఆరేపల్లి హరీష్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ స్పోర్ట్స్ "కరాటే డూ "అసోసియేషన్ ఆదేశాల మేరకు ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో గాయత్రి విద్యానికేతన్ లో మధ్యాహ్నం రెండు గంటల నుండి నాలుగు గంటల వరకు ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర కోశాధికారి, పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్యాల రామస్వామి, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ కొమురయ్య హాజరు కానున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో కరాటే అసోసియేషన్ సభ్యులందరూ హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## సంపాదకీయం

# భారత్‌తో బంధం బలపడేనా?

అమెరికా అధ్యక్షుడుగా ట్రంప్ మరోమారు ఎన్నిక కావడంతో..ఇప్పుడు మనదేశం కోణంలో చూస్తే సంబంధాలు బలంగానే ఉండే అకాశం ఉంది. ట్రంప్‌తో ప్రధాని మోడీకి మధ్య మంచి మిత్రుత్వం ఉన్న కారణంగా ఆశాజనకంగా ఉంటుందన్న అంచనాలు మొదలయ్యాయి. అయితే ప్రధానంగా హెచ్-1 వీసాలు, గ్రీన్ కార్డులు, ఉద్యోగావకాశాలు వంటి వాటిపైనే యువత దృష్టి సారిస్తోంది. నిజానికి ఇప్పుడు ఉద్యోగ భద్రత అన్నది అమెరికాలో లేకుండా పోయింది. ఏ రోజు ఎవరిని ఊడబెరుకుతారో అన్నది సమస్యగా మారింది. ఈ అంశాల్లో మోడీ కూడా ట్రంప్‌తో అమరమరికలు లేకుండా మాట్లాడాలి. అమెరికాకు మళ్లీ స్వర్ణయుగాన్ని తీసుకువస్తానని అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే చెప్పారు. నిజానికి రాజకయింగా మార్పు జరిగి నప్పుడు ప్రపంచంలో ఏ దేశంలో అయినా కొత్త ఆశలు పుట్టుకుని వస్తాయి. అగ్రరాజ్యం అమెరికాలో కూడా ఇప్పుడు అదే పరిస్థితి ఉంది. ఈ రాజకీయ మార్పు అమెరికాను మళ్లీ గొప్పదిగా చేసేందుకు దోహదం చేయగలిగితే..అది ప్రపంచ దేశాలపైనా ప్రభావంచూపుతుంది. ఈ ఎన్నికల్లో రిపబ్లికన్లు నిర్వహించిన ప్రచారం అతిపెద్ద రాజకీయ ఉద్యమంగానే చూడాలి. బైడెన్ వయసు మీద పడడంతో సరిగ్గా నిర్ణయాలు తీసుకోలేక పోయారు. అలాగే కమలా హారిస్ కూడా అధ్యక్షుడిని ప్రభావితం చేసి ధృఢమైన నిర్ణయాలకు అడుగువేయలేక పోయారు. ఇది ఓ రకంగా సగటు అమెరికన్లను కలచి వేసిందనే చెప్పాలి. అందుకే గతంలో ఎప్పుడూ లేనంతగా అమెరికా గతంలో ఎన్నడూ చూడని విజయాన్ని ట్రంప్ చేజిక్కించుకున్నారు. అందువల్ల ఈ విజయానికి మరింత ప్రాముఖ్యత ఉంది. అమెరికా ను బలంగా, సురక్షితంగా, సుసంపన్నంగా చేసేవరకు విశ్రమించబోనని కూడా ట్రంప్ ప్రకటించారు. దేశాన్ని తీర్చిదిద్దే ప్రయత్నంలో, తన కర్తవ్య నిర్వహణలో ప్రజలంతా చేతులు కలపాలని కోరుతున్నట్లుగా కూడా ట్రంప్ ప్రకటించారు. అమెరికా చరిత్రలో ఎప్పుడూ లేనంతగా ప్రజలు ఏకపక్షంగా ట్రంప్ విజయానికి దోహదపడ్డారు. భిన్నమైన సంస్కృతులు నేపథ్యాలున్నవారు ఉమ్మడి లక్ష్యాల కోసం ఏకతాటిపైకి రావడం చరిత్రాత్మకం. ప్రజలకిచ్చిన వాగ్దానాలు పూర్తిచేయడంలో ఏ శక్తీ తనను ఆపజాలదని ట్రంప్ కూడా ధృడంగానే ఉన్నారు. అసలైన అమెరికన్లకు దేశంలో ఉద్యోగ అవకాశాలు దక్కకుండా పోతున్నాయనీ, అమెరికా ఉత్పత్తుల అమ్మకాలకు అన్నిచోట్ల అడ్డంకులు ఎదురవుతున్నాయన్నదే ట్రంప్ నినాదం. తొలిసారి అధ్యక్షుడిగా ఎన్నికైనప్పుడు కూడా ఆయన ఇదే అభిప్రాయంతో ఉన్నారు. ట్రంప్ పదేపదే చెబుతు న్నట్లుగా.. అమెరికా ఎదుర్కొంటున్న ఈ సమస్యకు కారణం నాలుగు దశాబ్దాలుగా ఆ దేశ పాలకులు అనుసరించిన విధానాలేనని చెప్పవచ్చు. అలాగని అమెరికా మీద ఆధారపడ్డ ఇతర దేశాల వారిని చులకన చేయడం కూడా మంచిది కాదు. అన్ని దేశాల ఆర్థిక విధానాలను నయానా భయాన సరళీకరించి విదేశీ పెట్టుబడులకు ద్వారాలు తెరిచేలా చేసింది అమెరికా విధానకర్తలే. 1990ల నుంచి బాగా ఊపందుకున్న ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఒక దశ దాటిన తర్వాత అవసరమైన స్థాయిలో అమెరికన్ యువతకు ఉద్యోగాలను సృష్టించలేదు. ఈ రంగంలో కూడా చౌకగా లభ్యమయ్యే ఆసియా నిపుణులే ఎక్కువగా లబ్ది పొందారు. ఇటీవల వచ్చిన కృత్రిమ మేధో సాంకేతిక పరిజ్ఞానం కూడా ఊడిపోయే ఉద్యోగాలతో పోల్చితే సృష్టి అయ్యే ఉద్యోగాల సంఖ్య తక్కువే. కోవిడ్ అనంతరం ఐటీ రంగంలో హేమాహేమీలు అనదగిన కంపెనీలు కూడా పోటీలు పడి ఉద్యోగులను తగ్గించుకునే పనిలో పడ్డాయి. ఈ పరిణామాల నేపథ్యంలో ట్రంప్ ప్రధానంగా మధ్యతరగతి శ్వేత జాతీయులను ఆకర్షించడమే లక్ష్యంగా చేసుకుని రాజకీయాలను మొదలుపెట్టారు. మొదటిదఫా అధ్యక్ష ఎన్నికల్లో పోటీపడేనాటికే ఆ దిశలో అడుగులు వేసి విజయం సాధించారు. శ్వేతజాతి మధ్యతరగతికి ఉద్యోగ అవకాశాలు దక్కకపోవటానికి విదేశాలే కారణమని దుమ్మెత్తిపోశారు. తన ఉత్పత్తులతో అమెరికా మార్కెట్‌ను ముంచెత్తిన చైనాతో మొదలుపెట్టిన రాజకీయయుద్ధంలో అవసరమను కున్న చోట భారత్‌నీ లాగారు. అమెరికా ఉత్పత్తులపై భారత్ విపరీతంగా దిగుమతి సుంకాలు విధిస్తోందని విరుచుకుపడ్డారు. తాజా ఎన్నికల్లో అయితే మంచి జీతాలుండే ఉద్యోగాలన్నిటినీ భారతీయులు కొట్టేస్తున్నారనీ ఆక్షేపించారు. వివిధ రంగాల్లో అమెరికా ఆధిపత్యం తగ్గటానికి, ఉద్యోగాల క్షీణతకు ఇతర దేశాల చర్యలే కారణమన్నట్లుగా ఆయన చేసిన ప్రచారానికి లక్ష్యం శ్వేత జాతీయులను ఆకర్షించడమే. అమెరికా జనాభాలో 60 శాతానికి కాస్త అటుఇటుగా ఉన్న శ్వేతజాతీయులను తనవైపు తిప్పుకోవటంలో మొదటిసారిలాగే రెండోసారి ట్రంప్ విజయం సాధించారు. శ్వేతజాతీయుల ఆధిపత్యానికి ముప్పు ముంచు కొస్తుందనే ఒకరకమైన భయాన్ని, ఆందోళనను కలిగించటంలో ట్రంప్ సఫలీకృతమయ్యారు. ఉద్యోగ భద్రతను, ఉద్యోగ కల్పనను తగినంత ఇవ్వలేని ఆర్థిక వ్యవస్థ అభద్రతా సమాజాన్ని సృష్టిస్తుంది. కాలం గడుస్తున్న కొద్దీ రాజకీయ నాయకుల్లో మార్పుని చూడటం సహజం. కానీ ట్రంప్‌ని నిశితంగా చూసిన వారెవరూ ఆయన ఆలోచనల్లో మార్పు వచ్చిందని భావించటం లేదు. నియంతలే కాకుండా, ప్రజాస్వామ్య ఎన్నికల ద్వారా అధికారం చేపట్టి నియంతృత్వ పోకడలను ప్రదర్శిస్తున్న నేతలు ట్రంప్ రెండోసారి అధికారం చేపట్టటాన్ని తమకు సానుకూలంగా భావిస్తున్నారు. రష్యా అధినేత పుతిన్ కొంత ఊపిరి పీల్చుకునే అవకాశం ఉంది. రష్యా పెట్టే షరతులకు ఉక్రెయిన్ అంగీకరించేలా చేసి యుద్ధాన్ని విరమింపచేస్తానని ట్రంప్ బహిరంగంగానే ప్రకటించారు. ఇజ్రాయెల్ నేత నెతన్యాహుకు కూడా ట్రంప్ పట్ల వ్యతిరేకత ఉందని చెప్పలేం. హమాస్ నిర్మూలన పేరుతో గాజాలో సాగుతున్న నరమేధాన్ని ఆపేలా ట్రంప్ తనపై ఒత్తిడి తెస్తారని ఇజ్రాయెల్ పాలకవర్గాలూ భావించటం లేదు. వీటన్నిటికంటే ముఖ్యమైంది వాతావరణ మార్పులపై కార్యాచరణ. అసలు వాతావరణ మార్పులే ప్రమాదకరంగా లేవనీ ప్రమాదకరమని ప్రచారం చేసే వాళ్లవి డొల్ల వాదనేనని ట్రంప్ అనేకసార్లు ఈసడించారు. ప్యారిస్ వాతావరణ ఒప్పందం నుంచి అమెరికా వైదొలుగుతున్నట్లు తాను గతంలో అధ్యక్షుడిగా ఉన్నప్పుడే ప్రకటించారు. పాత వైఖరికే కట్టుబడి ట్రంప్ వ్యవహరిస్తే ప్రపంచానికి వాతావరణపరంగా గడ్డుకాలం తప్పదనే అనుకోవాలి. మొత్తంగా భారత్‌తో ఉన్న సంబంధాల విషయంలో పెద్దగా కఠిన వైఖరిని ప్రదర్శించే అవకాశం ఉండకపోవచ్చు.

# అమెరికా రాజకీయాల్లో కొత్త శక్తి



## అనూహ్యంగా పైకి వచ్చిన ఎలెన్ మస్క్

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్ష ఎన్నికలను మస్క్ శాసించాడనటం అతిశయోక్తి కాదేమో. ఇప్పుడెక్కడ చూసినా ఇదే చర్చ సాగుతోంది. మస్క్ ప్రొఫైల్‌లో మాత్రం కొత్త ట్యాగ్ యాడ్ అవ్వడం పక్కాగా కనిపిస్తోంది. అమెరికా రాజకీయాల్లో మస్క్ మార్క్ మొదలుకానుంది. ఆయన తనకున్న ఫాలోయింగ్‌తో పాటు ఇతర పద్ధతుల ద్వారా ట్రంప్ గులుపు లక్ష్యంగా పనచేశారని చెప్పవచ్చు. ఈ ఎన్నికలతో కొత్త స్టార్‌గా ఎలాన్ మస్క్ ఆవిర్భవించాడని డొనాల్డ్ ట్రంప్ స్వయంగా పేర్కొనడం విశేషం. అసలు హాఫ్ డెమోక్రట్, హాఫ్ రిపబ్లికన్‌ను అని కొన్నేళ్ల కిందట చెప్పుకొన్న మస్క్ ఇప్పుడు పూర్తిగా ట్రంప్ పక్షం వహించారు. అసలు 2016, 2020 ఎన్నికల్లో డెమోక్రట్ల పక్షానే మస్క్ నిలిచారు. కానీ, బైడెన్ కార్యవర్గంతో ఆయనకు విభేదాల కారనంగా ట్రంప్ వైపు మొగ్గు చూపారు. మస్క్ మొదటి నుంచీ ట్రంప్‌నకు వ్యతిరేకి. 2016 తర్వాత ఒకసారి 'అధ్యక్షుడిగా ఆయన సరైన వ్యక్తి కాదు' అని వ్యాఖ్యానించారు. 2022 మొదట్లో కూడా ట్రంప్ మళ్లీ ఎన్నికల్లో నిలబడకూడదని వ్యాఖ్యానించారు. అంతేకాదు.. ట్రంప్ పాలనలో నిత్యం చాలా హైడ్రామా ఉంటుందన్నారు. కానీ, మస్క్ ట్విటర్‌ను కొనుగోలు చేశాక ఇద్దరి మధ్య సంబంధాల్లో మార్పు వచ్చింది. అప్పటికే ట్రంప్‌ను సోషల్ మీడియాలు వెలివేశాయి. ఆ సమయంలో మస్క్ ఆయన్ను ఎక్స్ లోకి తిరిగి ఆహ్వానించారు. ట్రంప్ అకౌంట్‌ను పునరుద్ధరించారు. మస్క్ సాధారణంగా తాను తటస్థంగా ఉంటానని చెబుతుంటారు. కొవిడ్ సమయంలో బైడెన్ బాధ్యతలు చేపట్టారు. ఆయన పరిపాలన తీరు, పాలసీలు కొన్ని మస్క్‌కు నచ్చలేదు. వీటిని అతడు బహిరంగంగానే తప్పు పట్టాడు. దీంతో విభేదాలకు బీజం పడింది. 2021లో శ్వేతసౌధంలో విద్యుత్తు వాహనాలపై ఓ సదస్సు జరిగింది. దీనికి అమెరికాలోని పెద్ద కంపెనీ టెస్లాను ఆహ్వానించలేదు. దేశంలో 74శాతం విద్యుత్తు వాహనాలు టెస్లావే. 2021 సెప్టెంబర్లో మస్క్ కంపెనీ స్పేస్‌ఎక్స్ పౌర అంతరిక్ష యాత్రను విజయవంతంగా చేపట్టింది. బైడెన్ తప్ప అందరూ ఆయనకు అభినందనలు తెలిపారు. తాము అనుకున్నది చేయడం సాధ్యం కావడంలేదని మస్క్ ఓ సందర్భంలో అసంతృప్తి వ్యక్తం చేశారు. 2022లో డెమోక్రటిక్ పార్టీ విభజనకారులకు నిలయమని, అది విద్వేష పూరితమైన పార్టీ అని అభివర్ణించారు. అందుకే తాను రిపబ్లికన్ల వైపు మారిపోతున్నట్లు చెప్పారు. అందుకే దేశాన్ని రక్షించేందుకు ట్రంప్‌నకు ఓటు వేయాలని పిలుపు నిచ్చారు. కమలాహారిస్ విజయం సాధిస్తే ఎక్స్‌ను మూసేయిస్తుందని ఆరోపించారు. మస్క్ మొత్తం ఆరు కంపెనీలు నిర్వహిస్తున్నారు. ఇవి ఆయా రంగాల్లో సృజనాత్మకంగా పనిచేసేవే. ముఖ్యంగా టెస్లా, స్పేస్ ఎక్స్, న్యూరాలింక్ కంపెనీలపై ప్రభుత్వ నిబంధనల ప్రభావం అధికంగా ఉంటుంది. ఈనేపథ్యంలో ట్రంప్‌తో ఉన్న సంబంధాలను వాడుకొని కంపెనీలపై ప్రభుత్వ ఏజెన్సీల నిబంధనల సడలింపులు, ఒత్తిడిని ఆయన తగ్గించుకోవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. మీడియా, టెక్నాలజీలతో పాటు ఉన్నతరంగాల ప్రముఖుల పట్ల జోబైడెన్ వ్యవహరిస్తున్న తీరుపై పలుమార్లు ఎలాన్ మస్క్ బహిరంగంగా విమర్శలు గుప్పించారు. ప్రజల్లో ట్రంప్‌పై ఉన్న వ్యతిరేకతను సైతం అనుకూలంగా మార్చేలా మస్క్ తన వ్యూహ, ప్రతివ్యూహాలతో ఆకట్టుకున్నారు. అలాగే ట్రంప్ గెలిస్తే కలిగే ప్రయోజనాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో సూపర్ సక్సెస్ అయ్యారు. అలాగే ప్రపంచకుబేరుల జాబితాలో మస్క్ ముందు వరుసలో ఉండడం, ఆకట్టుకునేలా మాట్లాడం కూడా ట్రంప్‌నకు అనుకూలంగా పనిచేశాయి.

# అంతర్జాతీయంగా కొనుగోళ్ల మద్దతులో క్షీణత

## స్వల్పంగా తగ్గుతున్న బంగారం ధరలు

ముంబై : అక్టోబరులో ఎన్నడూ లేనంత గరిష్ఠస్థాయులకు బంగారం, వెండి ధరలు చేరినా..కొనుగోళ్ల మద్దతు లేకపోవడంతో మెల్లగా దిగి వస్తున్నాయి. అయితే పెరిగనప్పుడు ఉన్న దూకుడు దిగి రావడం లో కనిపించచడం లేదు. దీంతో బంగారం ఇప్పటికీ కరీదైనదిగానే ఉంది. అంతర్జాతీయంగా, దేశీయం గా గిరాకీ తగ్గడంతో బంగారం, వెండి ధరలు కొంతమేర దిగి వచ్చాయి. డాలర్ విలువ ఎన్నడూ లేనంత గరిష్ఠస్థాయి అయిన రూ.84.30కు చేరింది. మనదేశం బంగారం దిగుమతులకు పూర్తిగా దిగుమతులపైనే ఆధారపడి ఉన్నందున, డాలర్ల రూపేణానే అంతర్జాతీయంగా కొనుగోలు చేయాల్సి వస్తోంది. ఫలితంగా ఇతర దేశాల్లో బంగారం ధరలు బాగా తగ్గినా, మనదేశంలో ఆ మేర ప్రయోజనం మన కొనుగోలుదార్లకు ఉండటం లేదు. అంతర్జాతీయ విపణిలో ఔన్సు (31.10 గ్రాములు) బంగారం ధర బుధవారం ఒక్కరోజే 75 డాలర్ల మేర తగ్గి 2660 డాలర్లకు చేరింది. ఫలితంగా హైదరాబాద్ బులియన్ విపణిలో బుధవారం 10 గ్రాముల మేలిమి (999 స్వచ్ఛత) బంగారం ధర రూ.80,000 కంటే దిగి, రూ.79,100కు పరిమితమైంది. కిలో వెండి ధర కూడా రూ.92,700కు చేరింది. పసిడి ఔన్సు గరిష్ఠంగా అక్టోబరు 30న 2801 డాలర్లకు చేరింది కూడా. ఆ పరిస్థితుల్లో దేశీయంగా 10 గ్రాముల మేలిమి బంగారం ధర రికార్డు స్థాయిలో రూ.82,000కు చేరింది. కిలో వెండి ధర రూ.1.02 లక్షలను అధిగమించింది కూడా. ఫలితంగా దేశీయంగా ఈ లోహాల అమ్మకాలు గణనీయం గా తగ్గాయని బులియన్ సంఘాలు చెబుతున్నాయి. దీపావళి ముందొచ్చే ధన త్రయోదశి సందర్భంగా కూడా బంగారం అమ్మకాలు గతేడాదితో పోల్చుకుంటే 15? తగ్గాయని అంచనా. పాత ఆభరణాలు మార్చుకుని, కొత్తవి కొనుగోలు చేసుకునే వారు పెరిగారని బులియన్ సంఘాలు వెల్లడిస్తున్నాయి. ప్రస్తుతం అంతర్జాతీయ విపణిలోనూ బంగారం, వెండిపై లాభాల స్వీకరణ జరుగుతోంది. అధిక ధరల వద్ద కేంద్రబ్యాంకులు కూడా బంగారం కొనుగోళ్లను నిలిపేశాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ తాజా సమీక్షలోనూ వడ్డీరేట్లను 0.25 శాతం తగ్గిస్తుందనే అంచనాల మధ్య, డాలర్‌కు గిరాకీ పెరిగి పుత్తడికి గిరాకీ తగ్గింది. అక్టోబరులోనే డాలర్ సూచీ 3 శాతం రాణించింది. ఫలితంగా పెట్టుబడులు అటు మళ్లుతున్న సూచనలున్నాయి. ట్రంప్ అధ్యక్షుడిగా ఎన్నికైనందున డాలర్ మరింత బలోపేతం అవుతుందని భావిస్తున్నారు. పశ్చిమాసియా ఉద్రిక్తతలను బట్టి పసిడి ధరలు కదలాడే అవకాశం ఉందని, ఔన్సు బంగారం 2600 డాలర్ల స్థాయికి దిగిరావచ్చనే అంచనాలు ఉన్నాయి.

## బ్యాడ్మింటన్ అకాడమీకి పీవీ సింధు భూమి పూజ

అమరావతి : విశాఖలో బ్యాడ్మింటన్ అకాడమీకి స్టార్ ప్లేయర్ పీవీ సింధు భూమి గురువారం పూజ చేశారు. ప్రభుత్వం కేటాయించిన స్థలంలో అకాడమీ నిర్మాణానికి తన తల్లిదండ్రులతో కలిసి గురువారం ఉదయం భూమి పూజ చేశారు. పనులు త్వరగా చేపట్టి ఏడాదిలోగా నిర్మాణం పూర్తి చేయనున్నట్లు ఈ సందర్భంగా పీవీ సింధు తెలిపారు. ఈ భూమి విషయంలో ఎలాంటి వివాదం లేదని.. ప్రభుత్వం అన్ని అనుమతులు ఇచ్చినట్లు వివరించారు. ఈ అకాడమీ ద్వారా ఎంతో మంది క్రీడాకారులను తయారు చేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అకాడమీకి సంబంధించిన అన్ని వివరాలూ త్వరలోనే వెల్లడిస్తామని ఈ సందర్భంగా పీవీ సింధు వెల్లడించారు. గత వైసీపీ ప్రభుత్వం పీవీ సింధుకు విశాఖపట్నంలోని పెదగదిలి కూడలి సమీపంలో భూమి కేటాయించిన విషయం తెలిసిందే.


# వాతావరణంలో ఎలాంటి మార్పు రాలేదు

## ఇంకా దిగజారుతున్న గాలిలో నాణ్యత
## పంట వ్యర్థాలను తగలబెడితే రెట్టింపు జరినామానాలు

న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం రోజురోజుకూ తీవ్రమవుతోంది. గత కొన్ని రోజులుగా ఢిల్లీ ఎన్సీఆర్ ప్రాంతంలో గాలి నాణ్యత చాలా పేలవమైన స్థాయిలో నమోదవుతోంది. ఏక్యూఐ లెవల్స్ రాజధాని ప్రాంతంలో 400కుపైనే నమోదవుతోంది. పొరుగు రాష్ట్రాలైన పంజాబ్, హర్యానాల్లో రైతులు తమ పంట వ్యర్థాలను తగలబెడుతుండటంతో రాజధాని ప్రాంతంలో ఈ పరిస్థితి తలెత్తుతోంది. కాలుష్య నియంత్రణకు పాలకులు ఎన్ని చర్యలు చేపట్టినా ఫలితం ఉండటం లేదు. రోజురోజుకూ గాలి నాణ్యత క్షీణిస్తోంది. ఈ నేపథ్యంలో కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. పంట వ్యర్థాలను దహనం చేసే రైతులకు రెట్టింపు జరిమానా విధించేలా నిబంధనలను సవరించింది. రూ.30 వేల వరకూ జరిమానాను పెంచింది. ఈ నిబంధనలు తక్షణమే అమల్లోకి వస్తాయని తెలిపింది. కేంద్ర నిబంధనల ప్రకారం.. రెండు ఎకరాల్లోపు భూమి ఉన్న రైతులకు రూ.5 వేల జరిమానా విధించనున్నారు. రెండు నుంచి ఐదు ఎకరాల మధ్య ఉన్న వారికి రూ.10 వేలు, ఐదెకరాల కంటే ఎక్కువ భూమి ఉన్న రైతులకు రూ.30 వేలు జరిమానా విధించనున్నారు. కాగా, కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం.. ఉదయం 9 గంటలకు ఢిల్లీలో గాలి నాణ్యత 367గా నమోదైంది. ఆనంద్ విహార్, జహంగీర్‌పురి, అశోక్ విహార్, బావన, ముంద్కల్, రోహిని, సోనియా విహార్, వివేక్ విహార్, వాజీపూర్.. ఈ తొమ్మిది ప్రాంతాల్లో గాలి నాణ్యత తీవ్రమైన కేటగిరీలో ఉందని కాలుష్య నియంత్రణ మండలి తెలిపింది. మరోవైపు కాలుష్యం కారణంగా ఢిల్లీ వాసులు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. ఓ వైపు వాయు కాలుష్యంతో ఊపిరితీసుకోవడం ఇబ్బందికరంగా మారగా.. మరో వైపు నీటి కాలుష్యంతోనూ సతమతమవుతున్నారు. యయునా నదిలో కాలుష్య స్థాయి విపరీతంగా ఉన్నది.

# జీవితం అంటేనే గెలుపోటములు !

తిరుమల : మనం చిన్నప్పుడు ఎన్నో ఆటలు ఆడి ఉంటాం. ప్రతి ఆటకూ ఒక పందెం ఉంటుంది. ప్రత్యర్థులుంటారు. గమ్యం ఉంటుంది. గెలుపూ ఉంటుంది. లోకంలో ఒక విచిత్రమైన, అద్భుతమైన క్రీడ ఉంది. అదే జీవితం. అందులో మనం ఆట నడిపేందుకు ఎన్నుకున్న విధానం ఉంటుంది. కోరుకున్న 'ప్రాధాన్యం' ఉంటుంది. అప్పుడదే, ఆ విధానమే జీవితం అవుతుంది. అదే... మముక్షత్వం. అదే జీవితం. మరొకటి లేని నిశ్చిత విధానం అదే... మన క్రీడ. మనం ముచ్చటగా ఆడుకునే, ఆడుకోవలసిన ఆట. దానిలో ప్రత్యర్థులం మనమే. మనమీద మనమే గెలవాలి. ఎవరితోనూ పోటీ ఉండదు. ఎవరి ప్రోద్బలమూ ఎవరో దిగలాగడమూ ఉండవు. మన ఆట మనదే. మన నియమ నిబంధనలు మనవే. మనం విధించుకున్న, మనం నియంత్రించుకున్న జీవన సరళి, శైలి మనదే. ఎంత విచిత్రం! ఇంత వింతైన అపురూపమైన ఆట మరొకటేదీ ఉండదు. ఈ జీవితకాల క్రీడను మనం జీవిస్తూనే ఆడుకోవచ్చు. ఆటనే జీవించవచ్చు. దాని కోసం ప్రత్యేక సమయాన్ని కేటాయించవలసిన అవసరం లేదు. ఎందుకంటే ఆటలోనే జీవితం. జీవితమే ఆట. ఎవరి అనుమతీ తీసుకోవలసిన పని లేదు. ఏ క్రీడా సామగ్రినీ సమకూర్చుకోవలసిన శ్రమ లేదు. ప్రథమంలో గురువు, ఆసనం, శాస్త్ర పరిజ్ఞానం... ఆ తరవాత, ఆ తరవాత్తరవాత వివేకం, వైరాగ్యం, కౌపీనం, మౌనం, ఆంతర్య జీవనం, అనంతాన్వేషణ... క్రమేణా అద్భుతమైన సాధనైశ్వర్యం!!



ఆధ్యాత్మికం

# ప్రగతి ప్రణాళికల రూపకల్పన కోసం సమగ్ర సర్వే

- రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు
- సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు ప్రజలు సంపూర్ణంగా సహకరించాలి
- నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలి
- సహకార కేంద్ర బ్యాంక్ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి శ్రీధర్ బాబు





**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** ప్రజల అభివృద్ధి , సంక్షేమానికి ప్రభుత్వం ప్రగతి ప్రణాళికల రూపకల్పన కోసం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపట్టిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు అన్నారు.గురువారం మంథని పట్టణంలోని సత్యసాయి నగర్ లో 75 లక్షల రూపాయలతో నిర్మించనున్న కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ మంథని బ్రాంచ్ నూతన భవన నిర్మాణానికి రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ మంథని లో నూతనంగా నిర్మిస్తున్న కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ భవనం పనులు త్వరితగతిన పూర్తిచేసుకుని ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అధికారులకు మంత్రి సూచించారు.ప్రజలకు ఇచ్చిన హామీల అమలు దిశగా ప్రభుత్వం క్రమ పద్ధతిలో చర్యలు తీసుకుంటుందని అన్నారు. గ్యారెంటీ లను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్య, ఆరోగ్యశ్రీ పరిధి పది లక్షలకు పెంపు వంటి పథకాలను అమలు చేశామని అన్నారు. రైతులకు 2 లక్షల వరకు ఉన్న రుణాలను పూర్తిగా మాఫీ చేస్తూ 18 వేల కోట్ల పైగా నిధులు నిధులు జమ చేశామని అన్నారు. ప్రస్తుత ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ నుంచి ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సన్న రకం వడ్లకు ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ప్రకటించిందని అన్నారు. గతంలో మాదిరిగా మిల్లుల వద్ద రైతులకు ఎటువంటి కోతలు లేకుండా పకడ్బందీ చర్యలు చేపట్టామని అన్నారు. నాణ్యమైన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుంచి కొనుగోలు చేయడం జరుగుతుందని, 48 గంటల వ్యవధిలో రైతులకు ధాన్యం డబ్బులు చెల్లించే విధంగా చర్యలు తీసుకున్నామని మంత్రి తెలిపారు. రైతులు కూడా భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ధాన్యాన్ని ఆరబెట్టుకుని నిర్ణీత తేమశాతం వచ్చిన తరువాత కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని మంత్రి కోరారు. భవిష్యత్తులో ప్రజల కోసం ప్రణాళికల తయారు చేసేందుకు అంకెలు చాలా అవసరమని , ఇందు కోసం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే అమలు చేయడం జరుగుతుందని అన్నారు. హౌస్ లిస్టింగ్ పూర్తి చేసిన తరువాత స్టిక్కర్ వేయని ఇండ్లను గుర్తించి వాటికి గల కారణాలను తెలుసుకుని చర్యలు తీసుకుంటామని అన్నారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేతో ప్రస్తుతం అందుతున్న ప్రజా సంక్షేమ పథకాలకు గాని, భవిష్యత్తులో అమలు చేసే పథకాలకు ఎటువంటి సంబంధం లేదని, సర్వే వల్ల పథకాలు ప్రజలు కోల్పోతారని కొంతమంది అపోహలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని , ఇటువంటి అపోహలను ప్రజలు నమ్మవద్దని మంత్రి కోరారు. కేడీసీసీ బ్యాంకు చైర్మన్ కొండూరి రవీందర్ రావు, ముఖ్య కార్యనిర్వహణ అధికారి సత్యనారాయణ రావు , మందని బ్రాంచ్ మేనేజర్ ఉదయ శ్రీ, సంబంధిత పాల్గొన్నారు.

# కార్మిక సంక్షేమమే, మజ్దూర్ యూనియన్ ధ్యేయం

## డివిజనల్ సెక్రటరీ పిల్లలమర్రి రవీందర్




**జమ్మికుంట నవంబర్ 7 (ది క్రైమ్ న్యూస్)** భారతీయ రైల్వే, దేశవ్యాప్తంగా నిర్వహించనున్న కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికల నేపథ్యంలో, కార్మిక సంక్షేమమే ధ్యేయంగా పోరాడే ఆల్ ఇండియా రైల్వేమెన్ ఫెడరేషన్ యొక్క స్థానిక అనుబంధ సంస్థ, సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ అగ్ర నాయకులైన, కామ్రేడ్ పిల్లలమర్రి రవీందర్ గారు క్షేత్ర స్థాయిలో పర్యటించి, కార్మిక పక్షపాత విధానాలకై అలుపెరుగని పోరాటం చేస్తున్న ఎస్ సి ఆర్ ఎం యు యొక్క జెండా గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని కార్మికులను కోరడం జరిగింది. రైల్వే ఉద్యోగులకు బోనస్ సాధించడంలో, నాటి మజ్దూర్ యూనియన్ నాయకుల పోరాటం ఎనలేనిదని, భావితరాలకు కూడా ఆదర్శం అని వారి త్యాగాలను కొనియాడారు. జమ్మికుంట బ్రాంచ్ నందు కాజీపేట మొదలు బిసిగిర్ షరీఫ్ వరకు అన్ని స్టేషన్స్ మరియు యూనిట్స్ కార్మికులు డిజినల్ సెక్రెటరీ రవీందర్ గారికి మరియు మజ్దూర్ నాయకులకు అడుగడుగునా నీరాజనాలు తెలుపుతూ, వారిని ఘనంగా సత్కరించారు. డిసెంబర్ 4,5,6 న ఎన్నికలు జరగనున్నాయి.ఎన్నికల ప్రచారంలో, జమ్మికుంట శాఖ కార్యదర్శి బచ్చలి శ్రీనివాస్ ,చైర్మన్ ఉప్పుల రాజయ్య, ట్రెజరర్ ఏ సాంబరాజు, వైస్ చైర్మన్స్ బి.మొండయ్య, జి. స్వప్న, జి. శివ,జి క్రాంతి కుమార్,అసిస్టెంట్ సెక్రటరీస్ ఏం రవికుమార్, రవీందర్ ,కన్వీనర్ కుమార్ స్వామి, కో కన్వీనర్ ప్రవీణ్,ఇతర మజ్దూర్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కు ఘన సన్మానం




గోదావరి ఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్)(మోడల్ స్కూల్ లింగాపూర్ రామగుండం పాఠశాల పేరెంట్స్ కమిటీ ఎస్,ఎమ్,సి చైర్మన్ జిట్టవేన ప్రశాంత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో రామగుండం(లింగాపూర్ ) ఆదర్శ పాఠశాల (మోడల్ స్కూల్ ) నూతనంగా బదిలీపై వచ్చిన ప్రిన్సిపాల్ సదానందంను ఘనంగా పప్ప గుచ్చం ఇచ్చి శాలువాతో సన్మానించడం జరిగింది. చైర్మన్ జిట్టవేన ప్రశాంత్ ముదిరాజ్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు మంచి చదువుతో పాటు పిల్లల ఆరోగ్య విషయాలలో గవర్నమెంట్ ఇచ్చే మధ్యాహ్నం భోజన విషయాలలో చాలా జాగ్రత్త వహించాలని, పిల్లల క్రీడా విషయాలలో శ్రద్ధ వహించాలని, ప్రిన్సిపాల్ సదానందంకు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు సూచించడం జరిగిందని వారు అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ సభ్యులు చల్ల దేవేందర్ రెడ్డి మరియు చిట్టవేణి వేణు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నా

## యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి



రామగిరి(ది క్రైమ్ న్యూస్):- యువత విద్యార్థులు చెడు అలవాటులకు దూరంగా ఉండాలని షీ టీం ఇన్చార్జి స్నేహలత అన్నారు.గురువారం రామగుండం సి.పి ఆదేశాల మేరకు, పాలకుర్తి మండలం లోని కుక్కలాగూడూరు జడ్పీఎస్ఎస్ హై స్కూల్ విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు ఆంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.అలాగే ఆకతాయిల నుండి ఎలా రక్షణగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షి టీం సభ్యుడు సురేష్, ఇంచార్జ్ హెడ్ మాస్టర్ సురేందర్ , ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## మా పార్కు స్థలాన్ని కాపాడండి అంటూ గాయత్రి కాలనీవాసుల మొర



**సంగారెడ్డి జిల్లా (ది క్రైమ్ న్యూస్)** ముత్తంగి గాయత్రి కాలనీ అసోసియేషన్ సభ్యుల పాత్రికేయ సమావేశం. 2007లో ప్లాట్లు కొనుగోలు చేసి ఇల్లు కట్టుకొన్నామని ఈ లేఅవుట్లోనున్న 1500 గజాల పార్కు స్థలాన్ని కొందరు అక్రమార్కులు కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు, అసెంబ్లీ ఎన్నికలకు ముందు ముత్తంగి గ్రామ పంచాయతీ ఈవో దయానంద్ కు పటాన్చెరు ఎంపీడీవోకు జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసాము, కబ్జా కార్యక్రమానికి కొంత విరామం ఇచ్చిన అక్రమార్కులు ఇటీవల పార్కు స్థలంలో కోర్టు ఆర్డర్ ఉందని బోర్డులు పాతి పార్కు స్థలాన్ని హస్తగతం చేసుకునే ప్రయత్నాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్న కాలనీవాసులు, పార్కు స్థలాన్ని అక్రమార్కుల చెర నుండి విడిపించండి అని అటు అధికారులకు ఇటు నాయకులకు మొరపెట్టుకుంటున్న కాలనీవాసులు, పిల్లలు ఆడుకోవడానికి పార్కు లేకుండా పోతుందని పండుగల సమయంలో కాలనీ వాసులంతా ఒక దగ్గర కలిసి వేడుకలు నిర్వహించుకునే అవకాశం పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు, ముత్తంగి గ్రామము తెల్లాపూర్ మున్సిపాలిటీలో చేరినందున మున్సిపల్ కమిషనర్ చొరవ తీసుకొని పార్కు స్థలాన్ని కబ్జా కోరల నుండి విడిపించాలని విన్నవించుకుంటున్న కాలనీవాసులు.

# ఉపాధ్యాయులు సేవాభావంతో పని చేయాలి

## - జిల్లా విద్యాధికారి మాధవీ - విద్యార్థులకు టై ఐడికార్డు, బెల్ట్, షూ వితరణ




**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** సమాజాన్ని అన్నిరంగాలలో ముందుంచడం ఉపాధ్యాయులు విద్యార్థుల వల్ల మాత్రమే సాధ్యమవుతుందని, అలాంటి బాధ్యతాయుతమైన తరాన్ని సమాజానికి అందించడంలో ఉపాధ్యాయులు నిరంతరం సఫతీకృతులు కావాలని జిల్లా విద్యాధికారి మాధవి పిలుపునిచ్చారు. మంథని మండలంలోని చిల్లపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు ఈదులపల్లి నరసింహారావు తమ తండ్రి సత్యనారాయ రావు జ్ఞాపకార్థం టై, బెల్ట్, ఐడి కార్డులు వితరణ చేయగా అదే పాఠశాల ఉపాధ్యాయిని బి. హరిప్రియ తన పదవీ విరమణ సందర్భంగా షు వితరణ చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యాధికారి మాధవి ఏ ఎం ఓ షేక్ ఏర్పాటు చేసిన టై, బెల్ట్స్, ఐడి కార్డ్, షూ వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యా ర్థులనుద్దేశించి మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో ఎలా రాణించాలో, అందుకు గాను ఏ విధమైన మెళకువలను అవలంబించాలో మార్గదర్శనం చేశారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య బోధనతోపాటు అనేక సదుపాయాలు అందుతున్నాయని ఆమె అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెంచుకోవాలని ఆ దిశగా అడుగులు వేయాలన్నారు. తన తండ్రి స్మారకార్థంగా విద్యార్థులను కార్పోరేట్ పాఠశాల కు దీటుగా తయారు చేయాలని ఉద్దేశంతో టైం బెల్టులు షూలు అందించడం అభినందనీయమన్నారు. అకాడమిక్ మానిటరింగ్ అధికారి (ఏ.ఎమ్.వో) డాఎం షేక్ మాట్లాడుతూ ఎఫ్.ఎల్.ఎన్, లిప్ కార్యక్రమాలను అమలు జరపడంలో ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని, వారి కృషి వల్ల విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలు మెరుగుపడుతున్నాయని అన్నారు. జ్ఞానవంతమైన సమాజ నిర్మాణానికి ఈ తరహా ప్రయత్నాలు దోహదం చేస్తాయని అన్నారు. మండల విద్యాధికారి దాసరి లక్ష్మి మాట్లాడుతూ వితరణ గావించిన ఉపాధ్యాయుల స్ఫూర్తితో మరింతగా సమాజ భాగస్వామ్యం పెరగాలని, పాఠ శాలను సమాజం తమ సొంత సంస్థ గా భావించినపుడు తప్పకుండా అక్కడ విద్యాపరమైన తుందని అన్నారు. కాగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఈదులపల్లి నరసింహారావు తమ తండ్రి సత్యనారాయణ రావు జ్ఞాపకార్థం టై, బెల్ట్, ఐడి కార్డులు వితరణ చేయగా, పాఠశాల ఉపాధ్యాయిని బి. హరిప్రియ తన పదవీ విరమణ సందర్భంగా షు వితరణ చేశారు. ఈ సందర్భంగా వారి సేవలను డి.ఇ.వో, ఎ. ఎం.వో, ఎం.ఇ.వో తో సహా ఉపాధ్యాయులు, గ్రామస్థులు కొనియాడారు. అనంతరం డిఈఓ, ఏ ఎం ఓ, ఎం ఈ ఓ లను పాఠశాల ఉపాధ్యాయులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి చైర్మన్ రషీదేవి, ఉపాధ్యాయులు వి. నరేష్, వామన మూర్తి, బి. నగేష్, శారద, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది

## : ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



తిమ్మాపూర్ (ది క్రైం న్యూస్ ): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈ నెల 27,28న తెలంగాణ ఉద్యమకారులు నిర్వహించే మహా పాదయాత్ర పోస్టర్ ను ఉద్యమకారులు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణచే ఆవిష్కరింపజేశారు. అనంతరం ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ....ఉద్యమకారులను గత ప్రభుత్వం తమ రాజకీయ అవసరాల కోసం వాడుకొని, అన్ని విధాలుగా దగా చేసిందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి, వారికి ఇచ్చిన హామీలను తూ.చ తప్పకుండా నెరవేర్చి, భవిష్యత్తులో వారికి అండగా ఉంటుందని, మంచి సంకల్పంతో ఉద్యమకారులు నిర్వహించే మహా పాదయాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కరీంనగర్ జిల్లా చైర్మన్ కనకం కుమారస్వామి, రాష్ట్ర మహిళా నాయకురాలు ఐల ప్రసన్న, కంజర్ల రేణుక, భార్గవి , ఫోరం మండలాల అధ్యక్షులు దేవునూరి అంకూస్, గోశెట్టి సంజీవ్, బట్టి చంద్రమౌళి, భూమ సదానందం, కే విద్యాసాగర్, తాటిపల్లి శంకర్, నాయకులు మామిడి మొగిలి, చొప్పరి సుధాకర్, తార, మామిడి వెంకటి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ చాలా విలువైనది

## - జూనియర్ సివిల్ జడ్జ్ అసదుల్లా షరీఫ్



**లక్షెట్టిపేట నవంబర్ 7(ది క్రైమ్ న్యూస్):** విద్యార్థి దశ చాలా విలువైనదని, దాన్ని దుర్వినియోగం చేసుకోకుండా సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని విజయం వైపు అడుగులు వేయాలని జూనియర్ సివిల్ జడ్జ్ ఆసాదుల్లా షరీఫ్ అన్నారు. బుధవారం స్థానిక బాలురు పాఠశాల లో నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సుకు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జ్ మాట్లాడుతూ.. విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండటం వల్ల నూతన సమాజానికి తోడ్పాటును అందిస్తారని అన్నారు. న్యాయ శాస్త్రాన్ని ప్రతి ఒక్కరు చదవడానికి ముందుకు రావాలి అని తెలిపారు. సమాజంలో చదువుకున్న ప్రాముఖ్యతను, చదువు వలన వచ్చే గౌరవాన్ని పలు ఉదాహరణలతో వివరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గడికొప్పుల కిరణ్, ఏ జి పి సత్యం, న్యాయవాదులు కొమిరెడ్డి సత్తన్న, శివ శంకర్, సురేందర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 30 లోగా సీఎంఆర్ రైస్ డెలివరీకి పక్కా పర్యవేక్షణ - అదనపు కలెక్టర్ డి.వేణు



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్)** జిల్లాలో ఖరీఫ్ 2023-24, రబీ 2023-24 సీజన్ కు సంబంధించి పెండింగ్ సీఎంఆర్ రైస్ డెలివరీని నవంబర్ 30లోగా పూర్తి చేసేలా పక్కా పర్యవేక్షణ ఉండాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సంభందిత అధికారులతో పెండింగ్ లో ఉన్న సి.ఎం.ఆర్. రైస్ డెలివరీ పై సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ 2023-24, రబీ సీజన్ 2023-24 సంబంధించి బాకీ ఉన్న సిఎంఆర్ రైస్ డెలివరీ నవంబర్ 30 లోగా పూర్తి చేయాలని అన్నారు. సి.ఎం.ఆర్. రైస్ డెలివరీ గడువు పెంపు ఉండదని, నిర్దేశిత సమయంలోగా మిల్లుల వారీగా తమకు కేటాయించిన లక్ష్యం పూర్తి చేయాలని అన్నారు. సీ.ఎం.ఆర్.రైస్ బాకీ ఉన్న రైస్ మిల్లర్లు సకాలంలో మిల్లింగ్ చేసి సిఎంఆర్ రైస్ అప్పగించకపోతే మిల్లర్లపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదనపు కలెక్టర్ హెచ్చరించారు. జిల్లాలోని పౌరసరఫరాల శాఖ అధికారులు, డిప్యూటీ తహసిల్దారులు, ప్రతిరోజు సీఎంఆర్ రైస్ డెలివరీ పక్కగా పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని రేషన్ షాపులను రెగ్యులర్గా తనిఖీలు నిర్వహిస్తూ రేషన్ స్టాక్ వివరాలు పరిశీలించాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చీమలకుంటపల్లి గ్రామ సమస్యను త్వరగా పరిష్కరించండి: బామండ్ల రవీందర్



**గన్నేరువరం(ది క్రైం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం చీమలకుంటపల్లి గ్రామనికి చెందిన ప్రజలు తెలంగాణా రైతుకూలీ సంఘం నాయకులతో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను క్యాంపు కార్యాలయంలో కలిసి గ్రామ సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. వర్షాకాలంలో చీమలకుంటపల్లిలో ఉన్న రెండు ఎస్సీ కాలనీలతో సహ ఊరు మొత్తం బురద మయమై ప్రజలు ఇబ్బందులకు గురౌతున్నారని, గ్రామంలోని దుర్గమ్మ గుడి చౌరస్తా నుండి నల్లల బాయి వరకు రెండు కిలోమీటర్లు, బస్టాండు నుండి భామండ్ల వాడ వరకు రెండు కిలోమీటర్లు,దుర్గమ్మ చౌరస్తా నుండి తుమ్మ వానిపల్లె వరకు రెండు కిలోమీటర్లు మొత్తం ఆరు కిలో మీటర్లు సిమెంటు డబుల్ రోడ్డు వేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. దీనికోసం తమ గ్రామాన్ని సందర్శించి,సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి త్వరగా గ్రామ సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను కోరారు. కార్యక్రమములో తెలంగాణ రైతుకూలీ సంఘం జిల్లా అధ్యక్షులు భామండ్ల రవీందర్ జిల్లా కార్యదర్శి మాషం ఆంజనేయులు, గ్రామస్తులు భామండ్ల ఆంజనేయులు, రమేష్,అనిల్ ,దుర్గయ్య,నర్సయ్య,బాలయ్య నరయ్య,రమేష్,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# మంథని అగ్రికల్చర్ మార్కెట్లో ఉచిత వైద్య శిబిరం



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో గురువారం మంథని అగ్రికల్చర్ మార్కెట్లో ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరాన్ని అగ్రికల్చర్ సెక్రటరీ సతీష్కుమార్ ప్రారంభించారు. ఈ శిభిరంలో 150 మందికి బీపీ, షుగర్, ఈసీజీ, 2డి ఎకో మొదలగు సూపర్ స్పెషాలిటీ వైద్య పరీక్షలు చేశారు. ఆసుపత్రి డాక్టర్ దీక్షిత్ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ... అగ్రికల్చర్ మార్కెట్ సిబ్బందికి, రైతులకు, స్థానిక ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతోనే ఈ వైద్య శిబిరం నిర్వహించామని అన్నారు. అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని అందుబాటులోకి తేవడమే కాకుండా సెలవులతో సంబంధం లేకుండా రాత్రి పగలనే తేడా లేకుండా సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, బొంగోని హరీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ఆదివారం పేటకు నిధులు కేటాయించండి.

## మంత్రికి వినతి పత్రం సమర్పించి మాజీ జెడ్పిటిసి



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):**-రామగిరి మండలం ఆదివారం పేటకు నిధులు కేటాయించాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి సుజీర్ల శ్రీధర్ బాబును ముత్తారం మాజీ జెడ్పిటిసి వైదం భారతి వరప్రసాద్ వినతిపత్రం సమర్పించారు. బేగంపేట ఆర్ఎన్బి రోడ్డు వరకు సిమెంట్ రోడ్డు 30 లక్షలు ఆదివారం పేట ఎస్సీ కాలనీలో కమిటీ హాల్ నిర్మాణం కొరకు 20 లక్షలు ఆదివారం పేట మున్నూరు కాపు సంఘం భవనానికి 30 లక్షలు యాదవ సంఘం భవనానికి 60 లక్షల అలాగే మరికొన్ని సిసి రోడ్లు నిర్మించాలని శ్రీధర్ బాబుకు వినతిపత్రం సమర్పించారు. వంట చింతల కిషన్ రెడ్డి కన్నూరి శ్రీకాంత్ పాల్గొన్నారు.

# సబ్ జూనియర్ నెట్ బాల్ పోటీలకు యూనివర్సల్ స్కూల్ విద్యార్థుల ఎంపిక



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** పాలకుర్తి మండలం జిడి నగర్ గ్రామ పరిధిలోని యూనివర్సల్ ఐఐటి స్కూల్ విద్యార్థులు సాఫ్ట్ బాల్ పోటీల్లో ప్రతిభ చాటారు. ఈ నెల 4వ తేదీ న సెంటినరీ కాలనీ లో జరిగిన సబ్ జూనియర్ నెట్ బాల్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఈ నెల 8,9,10 వ తేదీలలో నిర్మల్ జిల్లా ఎన్టీఆర్ స్టేడియంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు అప్షజియా, రిజా తబస్సుమ్, ఏంజలి, అంకిత్ చరణ్, రాంచరణ్, సాయిప్రణీత్, అభిషేక్ లు ఎంపికైనట్లు వ్యాయమ ఉపాధ్యాయుడు తెలిపారు. ఈ సందర్బంగా పాఠశాల కరెస్పాండెంట్ ఇస్మాయిల్ మరియు ప్రధానోపాధ్యాయులు సయ్యద్ అఫ్జల్ విద్యార్థులని అభినందించారు.

# రోడ్డు ప్రమాదంలో జమాతే ఇస్లామి హింద్ నాయకునికి గాయాలు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** రోడ్డు ప్రమాదంలో జమాతే ఇస్లామి హింద్ నాయకుడు క్వాజి మహమ్మద్ ఇస్మాయిల్ కు గాయాలయ్యాయి. మొహమ్మద్ ఖాజి, షాహీ మహమ్మద్ ఇస్మాయిల్ నిజమీ, హెచ్ ఎం ఎస్ జాతీయ కార్మిక నేత, పెద్దపల్లి జిల్లామైనరిటీ టెమ్రీస్ కౌన్సిలర్ స్కూల్స్ కన్వీనర్, జే ఐ హెచ్-జమాత్ ఇ ఇస్లామీ హింద్ ఉపాధ్యక్షుడు రామగుండం ఆర్. జి త్రీ ఓ సి పి నుండి డ్యూటీ ముగించుకొని తిరుగు ప్రయాణంలో ద్విచక్ర వాహనం ప్రమాదావశత్తు క్రింద పడిపోవటం వలన కాలికి గాయాలు అయ్యాయి, వెంటనే అమీర్ మొఖామి, మేరేజ్ అహ్మద్ హుటాహుటిన దగ్గరిలోని సిగ్మా హాస్పిటల్లో చేర్పించి వైద్యం అందిచటం జరిగింది,ఈ సందర్భముగా జిల్లా,రాష్ట్ర స్థాయి కార్మికనేతలు మత పెద్దలు మరియు ఇల్లందు మత పెద్దలు సిరాజ్ ముస్తఫా అనీస్ , యకూబ్ ఆలం పరమర్శి జనాబ్ ఖాజి షాహీ ఇస్మాయిల్ నిజమీ వెంటనే కోలుకోవాలని ప్రార్థిస్తూ పెద్దపెల్లి జిల్లో గోదావరి ఖని,రామగుండం జాతీయ కార్మిక నేతగా, కార్మికుల కు, మైనారిటీ స్కూల్స్ కన్వీనర్గా విద్యార్థులకు ఎన్నో సేవ కార్యక్రమాలు చేస్తూ నిరంతరం ప్రజలలో ఉంటూ మరియు జమాత్ తరుపున సామాజిక సేవ కార్యక్రమలు నిర్వహిస్తున్నారు,అని కొనియాడారు.

## రామచంద్రపురం పోలీస్ స్టేషన్లో మాదాపూర్ డిసిపి తనిఖీ



**సంగారెడ్డి జిల్లా (ది క్రైమ్ న్యూస్)** మాదాపూర్ జోన్ డిసిపి జి వినీత్ ఐపీఎస్ రామచంద్ర పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు, స్టేషన్కు సంబంధించిన వివరాలు అలాగే క్రైమ్ ఇంకా సివిల్ కేసుల రికార్డ్స్ వాటి యొక్క వివరాలు స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు, నేరాలు జరగకుండా పాత నేరస్తులపై నిఘా ఉంచమని జన సంచారం ఉన్న ప్రదేశాల్లో అనుమానితులను గమనిస్తూ ఉండాలని ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని స్టేషన్ సిబ్బందికి సూచనలు ఇచ్చారు.

## రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు శ్రీ చైతన్య విద్యార్థులు ఎంపిక




**తిమ్మాపూర్ (ది క్రైం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలకేంద్రంలోని శ్రీ చైతన్య డిఫెన్స్ అండ్ స్పోర్ట్స్ అకాడమీ కళాశాలకు చెందిన విరాట్ కోహ్లీ, వైభవ్ శ్రీహర్ష, రిత్విక్ అనే విద్యార్థులు అండర్ 17 బాక్సింగ్ క్రీడలో బంగారు పతకాన్ని సాధించి రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ పల్లె శ్యాంసుందర్ రెడ్డి తెలిపారు. ఇదే విభాగంలో జిల్లా స్థాయిలో సిల్వర్ మెడను సాధించిన విగ్నేష్, భానుతేజ, లక్కీ అనే విద్యార్థులను చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి, డైరెక్టర్ నరేందర్ రెడ్డి, కళాశాల డీన్ జగన్మోహన్ రెడ్డిలు అభినందించారు. అనంతరం ప్రిన్సిపాల్ శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులు ఇదేవిధంగా భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కూడా రాణించాలని కోరారు.కార్యక్రమంలో పి.డి లెంకల మహిపాల్ రెడ్డి,వైస్ ప్రిన్సిపాల్ పబ్బోజు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కుల గణనకు అందరూ సహకరించాలి

**రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కలవేన శ్రీకాంత్ ముదిరాజ్**



రామగిరి(ది క్రైమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వేకు ప్రతి ఒక్కరు పూర్తిస్థాయిలో సహకరించాలని రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కలవేన శ్రీకాంత్ ముదిరాజ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ సర్వేలో ప్రతి కుటుంబ ఆర్థిక పరిస్థితులు విద్య పరిస్థితులు ప్రభుత్వానికి అవగహితమవుతాయని ఇంకా లబ్ధిదారులకు ఏం చేయాలనే ఆలోచన కలుగుతుంది అని అన్నారు.ఇంటి యజమాని పూర్తిస్థాయిలో ఎలాంటి తప్పులు లేకుండా తప్పుడు సమాచారం ఇవ్వకుండా సర్వే అధికారులకు సహకరించాలని కోరారు. సరైన సమాచారాన్ని సర్వేలో పొందుపరిచినట్లయితే లబ్ధిదారులకు చేయవలసిన సంక్షేమాన్ని చేయడానికి సులభతరం అవుతుందని అన్నారు. రామగిరి మండలంలోని ప్రజలందరూ సహకరించాలని రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కలవేన శ్రీకాంత్ ముదిరాజ్ అన్నారు.

# దళిత బంధు రెండో విడత నిధులు తక్షణమే విడుదల చేయాలి

### ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ మహారాజ్



**జమ్మికుంట నవంబర్ 7 (ది క్రైమ్ న్యూస్)** ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి చిలువేరు.శ్రీకాంత్ మహారాజ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రెస్ క్లబ్లో మీడియా సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం హుజరాబాద్ నియోజకవర్గం లో పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టిన దళిత బంధు కార్యక్రమం హుజురాబాద్ నియోజకవర్గం లో దళితులకు రెండో విడత ఇవ్వకుండా మధ్యలోనే అసంపూర్తిగా ఉంచడంపై తీవ్ర సంతప్తి వ్యక్తం చేశారు.

నియోజకవర్గంలో దళిత బంధు రెండో విడత నిధుల జాప్యం పై బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీలపై తీవ్రంగా మండిపడ్డారు.ఎన్నికల సమయంలో బి ఆర్ ఎస్ పార్టీ తన స్వార్థం రాజకీయాల కోసం దళిత బంధు రెండో విడత నిధులను ఆపింది పాడి కౌశిక్ రెడ్డి గారేనని విమర్శించారు.మళ్ళీ తనే హుజురాబాద్ నియోజకవర్గం లో ఉన్న దళిత కుటుంబాలకు అండగా ఉంటానని, దళితుల కోసం తలనైన నరుకుంటా అని మాట్లాడడం సిగ్గుచేటు నిజంగా నీకు దళితులపై చిత్తశుద్ధి ఉంటే మీరు రాజీనామా చేసి 50 వేల దళిత ఓట్లు ఉన్నటువంటి ఈ నియోజకవర్గంలో మీ పార్టీ నుండి దళితున్ని ఎమ్మెల్యే చేసే దమ్ముందా అని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ గారు మీ పార్టీ అధికారంలో ఉంది కదా మరి మీరు క్లోజ్ చేసినా అకౌంట్లోను ఓపెన్ చేసి నేరుగా మీరే చెక్కు రూపంలో ప్రతి ఒక్కరికీ ఇవ్వచ్చు కదా కానీ మీరు ఆ పని ఎందుకు చేయడం లేదు అంటే మీరు కూడా దళితుల పట్ల వివక్షత నే చూపిస్తున్నారు. దళిత బంధు రెండో విడత నిధులు వారంలోగా మంజూరు చేయని యెడల "ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో హుజరాబాద్ నియోజకవర్గం లో రిలే నిరాహార దీక్షల తో పాటు ఆమరణ నిరహార దీక్ష చేయడానికైనా సిద్ధమేనని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాకేష్,సదానందం మండల నాయకులు రవితేజ,సందీప్, ప్రేమ్ సాగర్,అభిలాష్,శివాజీ,ప్రశాంత్,రక్షిత్,కుమార్,రాకేష్,లక్ష్మణ్ పాల్గొన్నారు.

# కార్యకర్తలు క్రమశిక్షణతో ఉండాలి



**మణుగూరు,అశ్వాపురం, ది క్రైమ్ న్యూస్ :**పార్టీ నియమావళి ఉల్లంఘిస్తే ఎంతటి వారికైనా కఠిన చర్యలు తప్పవని , ప్రభుత్వానికి గానీ పార్టీకి గానీ మచ్చ తెచ్చేవిధంగా ప్రవర్తిస్తే సహించేది లేదని మండల పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య అన్నారు. మండల కాంగ్రెస్ సమావేశం అద్యక్షులు ఓరుగంటి భిక్షమయ్య ఆద్వర్యంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మండల అద్యక్షులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు క్రమశిక్షణతో మెలగాలని, మండల కమిటీ పిలుపుమేరకు పనిచేయాలని, మండల కమిటీ తీసుకునే నిర్ణయాలను గౌరవించాలని తెలియజేస్తూ, సమాంతర రాజకీయాలు చేస్తూ పార్టీ నియమావళిని అతిక్రమిస్తే ఎంతటివారైనా చర్యలు తీసుకోక తప్పదని తెలియజేసారు.

నియోజకవర్గంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నాయకత్వంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు క్రమశిక్షణతో పనిచేస్తున్నారని కొంతమంది గ్రూప్ రాజకీయాలు చేస్తూ, ఎమ్మెల్యేపై, ఇతర నాయకుల పై దుష్ప్రచారాలు చేస్తూ సోషల్ మీడియాలో పోస్టింగులు పెట్టించడం, ఇతర పార్టీ నాయకులతో చేతులు కలిపి రాజకీయాలు చేస్తే పార్టీ పరమైన క్రమశిక్షణ చర్యలకు భాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ సంధర్భంగా ఇందిరమ్మ ఇల్లు అర్హులైన అందరికీ పార్టీలకతీతంగా చెందే విధంగా అవినీతికి తావులేకుండా కార్యకర్తలు కృషి చేయాలని మరియు సామాజిక/ఆర్థిక/కుల గణన కు వచ్చే అధికారులకు సహకరిస్తూ సర్వే లో వాలంటీర్ గా భాగస్వాములు కావాలని కోరారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, గాదే వెంకటరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బేతం రామకృష్ణ, మాజీ సర్పంచులు బట్టా సత్యనారాయణ, పోడియం అనిల్, కాకా అశోక్, బీసీ సెల్ అధ్యక్షుడు బచ్చు వెంకటరమణ, తూము వీరరాఘవులు, కొమ్ము ఈశ్వర్, యక్కటి సత్యనారాయణ రెడ్డి, తెల్లం వీరభద్రం, కంసాని చలమయ్య, బాణాల లక్ష్మణచారి, చుంచు ఏకాంబరం, లోడిగ నరసింహా రావు, కలేటి వీరయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు గొల్లపల్లి నరేష్ కుమార్, కోలా శశికాంత్ తదితరులు పాల్గొన్నారు..

# అక్రమ నిర్మాణాలకు ఊతమిస్తున్న కుత్బుల్లాపూర్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు

**- అక్రమ నిర్మాణదారులతో చేతులు కలిపి నిబంధనలకు నీళ్ళొదులుతున్న వైనం - చర్యలపై చేతులెత్తేస్తూ,విధులను నిర్వీర్యం చేసే కంకణం**
**- వందలకొద్ది పిర్యాదులు బుట్టదాఖలు చెస్తూ ,ప్రభుత్వానికి తలవంపులు తెచ్చే శ్రీకారం ? - పేరుకే ప్రజావాణి, అప్లికేషన్ లు స్వీకరించి, నెలల కొద్ది ఆఫీస్ చుట్టూ ప్రదక్షిణలు చేసే దుస్థితి - ప్రజా సమస్యలు, ఆక్రమణలు అక్రమాలపై నోరు మెదపని డిప్యూటీ కమిషనర్ నర్సింహ్మా**



**కుత్బుల్లాపూర్ : (ది క్రైమ్ న్యూస్) నవంబర్: 07,** కుత్బుల్లాపూర్ సర్కిల్ లో అక్రమార్కులకు కొదవే లేకుండా పోయింది.సర్కిల్ లోని అక్రమణలకు,అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్న కొందరు ముష్కరుల ముతాకు వంతు పాడుతూ టౌన్ ప్లానింగ్ అధికారులు చేస్తున్న ఆగడాలు స్థానికంగా చర్చనియాంశంగా మారాయని కొందరు గుసగుసలాడుతున్నారు.విషయానికొస్తే కుత్బుల్లాపూర్ సర్కిల్ 130 డివిజన్ సుభాష్ నగర్ పరిధి గంపల బస్తీలో ఓ నిర్మాణదారుడు 15-20 పీట్ల నాల పక్కన నిర్మాణం చేపడుతూ, నాలాను మింగడమే కాకుండా,దాదాపుగా 100 గజాల నాలా స్థలాన్ని ఆక్రమించుకొని ఎలాంటి సెట్ బ్యాక్ లు, అనుమతులు లేకుండా జీహెచ్ఎంసి నిబంధనలను తుంగలో తొక్కుతూ నిర్మాణం చేపడుతున్నారు.విషయాన్ని తెలుసుకున్న కుత్బుల్లాపూర్ సర్కిల్ 25 డిప్యూటీ కమిషనర్ నరసింహ్మా,అప్పటి ఏసిపి సాయిబాబా,టౌన్ ప్లానింగ్ సిబ్బందితో కలిసి అక్కడకు చేరుకొని వారే దగ్గరుండి నిర్మాణాన్ని కూల్చివేతలు చేపట్టారు.ఆ తదనంతరం బిల్డింగును సీజ్ కూడా చేశారు.ఈ చర్యల అనంతరం అక్రమ నిర్మాణంపై అధికారులకు ఏమి మమకారమో గాని అప్పటి అక్రమ నిర్మాణం ఇప్పుడు సక్రమంగా చక చక పనులను చేపడుతూ,అధికారులు వేసిన సీజును అమాంతం తొలగించి,సెక్షన్ "461-ఆక్ట్, జిహెచ్ఎంసి ఆక్ట్ 1955 " నిర్వీర్యం చేస్తూ అధికారులతో లోపాయికార ఒప్పందాలను కుదుర్చుకొని చట్టాలను తుంగలో తొక్కుతూ దర్జాగా నిర్మాణదారుడు పనులను చేపడుతున్నాడు.

**అప్పుడు అక్రమం ఇప్పుడు సక్రమమెలా........** అప్పుడు అక్రమ నిర్మాణం అని తెలిసిన వెంటనే డిప్యూటీ కమిషనర్ నరసింహ్మా,ఎసిపి సాయిబాబా ఇరువురు స్వయంగా సిబ్బందిని వెంటబెట్టుకుని వచ్చి నిర్మాణాన్ని కూల్చివేతలు చేపట్టి,సీజ్ చేసిన భవనాన్ని పనులు చేపడుతున్నారని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువచ్చి,డిప్యూటీ కమిషనర్ నరసింహ్మాకు సరాసరి ప్రజావాణిలో, రిటైన్ కంప్లైంట్ రూపంలో పిర్యాదు చేసిన ఫిర్యాదులను బుట్ట దాఖలు చేస్తూ,అక్రమ సొమ్ముకు అలవాటు పడ్డ వీరు పనితీరు ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా ఉందని స్థానికులు దుయ్యబడుతున్నారు.అధికారులు వేసిన సీజ్ ను తొలగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోకుండా అట్టి అక్రమ నిర్మాణానికి అడ్డుకట్ట వేయకుండా అధికారులే నిర్మాణదారులకు ప్రత్యక్ష, పరోక్ష సహకారం అందించడం స్థానిక పౌరులను ముక్కున వేలేసుకునేలా చేస్తుంది.

**కుత్బుల్లాపూర్ సర్కిల్ లో ప్రజావాణికి కలంకం......** ప్రజల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన ప్రజావాణి కార్యక్రమానికి ఇక్కడి అధికారులు కలంకం తీసుకొస్తున్నారు. పలు అక్రమాలతో పాటు,130 డివిజన్ గంపల బస్తిలో నాలాను ఆక్రమించి చేపడుతున్న నిర్మాణంపై ప్రజావాణిలో డిసిపి డిప్యూటీ కమిషనర్ నరసింహ్మాకు నేరుగా పిర్యాదు అందించి దాదాపు 2 నెలలు గడుస్తున్న విషయం పట్టించుకోకుండా పక్కన పడేశారు.దీని బట్టే అర్థమవుతుంది ప్రజావాణిలో ప్రజలకు ఎటువంటి న్యాయం జరుగుతుందనేదని ప్రజలు ఎద్దేవా చేస్తున్నారు.

**అక్రమ నిర్మాణాలపై అలవోకగా అధికారుల సమాధానం......** డిప్యూటీ కమిషనర్ నరసింహను సీజ్ చేసి కూల్చివేతలు చేపట్టిన బిల్డింగ్ లో మళ్ళీ పనులు ఎలా కొసాగుతున్నాయని అడగగా,అది జోనల్ కమిషనర్ ను కలిసి అడగాలని,మేము అక్రమ నిర్మాణాలకు నోటీసులు ఇచ్చేవరకే మా పని అంటూ,ఏదైనా ఉంటే జోనల్ కమిషనర్ సమాధానం ఇస్తారని,మా చేతిలో ఏమి లేదని వింతగా సమాధానమిచ్చారు.

**ఏసీపీ సురేందర్ రెడ్డి వివరణ.......** నాలాపై నిర్మించినట్టి అక్రమ నిర్మాణం పై ఏసిపి ని వివరణ కోరగా, ప్రైవేట్ స్థలాల్లోని అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు వచ్చిన వాటిని కూల్చావద్దని,కేవలం చెరువులో కుంటలలో,సర్కారు భూములలో నిర్మించిన నిర్మాణాల్ని కూల్చమని సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ఉన్నాయని,కుత్బుల్లాపూర్ సర్కిల్లో దాదాపుగా నెల 15 రోజులుగా,అక్రమ నిర్మాణాలపై ఎటువంటి డిమాల్యూషన్స్ లేవని, మరొకసారి అట్టి నిర్మాణంపై ఎస్ టి ఎఫ్ టీమ్ కి పంపుతామని అయన అన్నారు.వారు చెప్పిన విధంగానే నాలాను ఆక్రమించి నిర్మించిన ఇట్టి భవనంపై చర్యలు చేపడతారా లేక ప్రేక్షక పాత్ర వహిస్తారా వేచి చూడాలి మరి.....

**అప్పుడు అక్రమం ఇప్పుడు సక్రమమెలా........** అప్పుడు అక్రమ నిర్మాణం అని తెలిసిన వెంటనే డిప్యూటీ కమిషనర్ నరసింహ్మా,ఎసిపి సాయిబాబా ఇరువురు స్వయంగా సిబ్బందిని వెంటబెట్టుకుని వచ్చి నిర్మాణాన్ని కూల్చివేతలు చేపట్టి,సీజ్ చేసిన భవనాన్ని పనులు చేపడుతున్నారని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువచ్చి,డిప్యూటీ కమిషనర్ నరసింహ్మాకు సరాసరి ప్రజావాణిలో, రిటైన్ కంప్లైంట్ రూపంలో పిర్యాదు చేసిన ఫిర్యాదులను బుట్ట దాఖలు చేస్తూ,అక్రమ సొమ్ముకు అలవాటు పడ్డ వీరు పనితీరు ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా ఉందని స్థానికులు దుయ్యబడుతున్నారు.అధికారులు వేసిన సీజ్ ను తొలగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోకుండా అట్టి అక్రమ నిర్మాణానికి అడ్డుకట్ట వేయకుండా అధికారులే నిర్మాణదారులకు ప్రత్యక్ష, పరోక్ష సహకారం అందించడం స్థానిక పౌరులను ముక్కున వేలేసుకునేలా చేస్తుంది.

**కుత్బుల్లాపూర్ సర్కిల్ లో ప్రజావాణికి కలంకం......** ప్రజల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన ప్రజావాణి కార్యక్రమానికి ఇక్కడి అధికారులు కలంకం తీసుకొస్తున్నారు. పలు అక్రమాలతో పాటు,130 డివిజన్ గంపల బస్తిలో నాలాను ఆక్రమించి చేపడుతున్న నిర్మాణంపై ప్రజావాణిలో డిసిపి డిప్యూటీ కమిషనర్ నరసింహ్మాకు నేరుగా పిర్యాదు అందించి దాదాపు 2 నెలలు గడుస్తున్న విషయం పట్టించుకోకుండా పక్కన పడేశారు.దీని బట్టే అర్థమవుతుంది ప్రజావాణిలో ప్రజలకు ఎటువంటి న్యాయం జరుగుతుందనేదని ప్రజలు ఎద్దేవా చేస్తున్నారు.

**అక్రమ నిర్మాణాలపై అలవోకగా అధికారుల సమాధానం......** డిప్యూటీ కమిషనర్ నరసింహను సీజ్ చేసి కూల్చివేతలు చేపట్టిన బిల్డింగ్ లో మళ్ళీ పనులు ఎలా కొసాగుతున్నాయని అడగగా,అది జోనల్ కమిషనర్ ను కలిసి అడగాలని,మేము అక్రమ నిర్మాణాలకు నోటీసులు ఇచ్చేవరకే మా పని అంటూ,ఏదైనా ఉంటే జోనల్ కమిషనర్ సమాధానం ఇస్తారని,మా చేతిలో ఏమి లేదని వింతగా సమాధానమిచ్చారు.

**ఏసీపీ సురేందర్ రెడ్డి వివరణ.......** నాలాపై నిర్మించినట్టి అక్రమ నిర్మాణం పై ఏసిపి ని వివరణ కోరగా, ప్రైవేట్ స్థలాల్లోని అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు వచ్చిన వాటిని కూల్చావద్దని,కేవలం చెరువులో కుంటలలో,సర్కారు భూములలో నిర్మించిన నిర్మాణాల్ని కూల్చమని సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ఉన్నాయని,కుత్బుల్లాపూర్ సర్కిల్లో దాదాపుగా నెల 15 రోజులుగా,అక్రమ నిర్మాణాలపై ఎటువంటి డిమాల్యూషన్స్ లేవని, మరొకసారి అట్టి నిర్మాణంపై ఎస్ టి ఎఫ్ టీమ్ కి పంపుతామని అయన అన్నారు.వారు చెప్పిన విధంగానే నాలాను ఆక్రమించి నిర్మించిన ఇట్టి భవనంపై చర్యలు చేపడతారా లేక ప్రేక్షక పాత్ర వహిస్తారా వేచి చూడాలి మరి.....





## జూనియర్ ఇన్స్పెక్టర్ సేవలు గణనీయం

### - ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబిరుద్దిన్



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** జూనియర్ ఇన్స్పెక్టర్ పుట్టపాక రాజయ్య సేవలు గణనీయమని ఆర్జీ-3 ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబిరుద్దిన్ అన్నారు. ఆర్జీ-3 డివిజన్ లో జూనియర్ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్న పుట్టపాక రాజయ్య ఆర్జీ-2 డివిజన్ కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా సెంటినరీ కాలనీ లోని ఎస్ అండ్ పిసి కార్యాలయంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. బదిలీ పై వెళ్ళుతున్న జూనియర్ ఇన్స్పెక్టర్ పుట్టపాక రాజయ్య ను ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబిరుద్దిన్ శాలువాతో ఘనంగా సన్మానించారు. బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఇన్స్పెక్టర్ తాడబోయిన లింగయ్య, యాక్టింగ్ జూనియర్ ఇన్స్పెక్టర్ తోట రాజేశం, క్లర్క్ వేముల ధర్మరాజు, జమేదార్లు సంపత్, ఐ.ఓదెన్న, సిబ్బంది కట్కూరి సురేష్, దగ్గుల శ్రీనివాస్, మోరే శ్రీనివాస్, దాసు శ్రీనివాస్, ఆరెల్లి సదానందం, గుత్తికొండ రాజేందర్, అగ్గి నాగరాజు, సిహెచ్.శ్రీనివాస రాజు, ఈదుల వెంకటేశ్వర్లు, గోపతి రమేష్,ఈ.కుమారస్వామి,బైరం సదానందం, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంఈఓ



**లక్షెట్టిపేట, (ది క్రైమ్ న్యూస్ ):** మండలంలోని జెండావెంకటాపూర్ పరిధిలోని గంపలపల్లి ప్రాథమిక పాఠశాల లో డిఎంఫ్ టి నిధుల క్రింద మంజూరైన పనులను బుధవారం మండల విద్యాశాకాధికారి హెలెన్ దారతి ఆకస్మికంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి హెలెన్ హారతి మాట్లాడుతూ.. విద్యార్థులందరు పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలను అధిరోహించాలని అన్నారు. అదేవిధంగా ఎఫ్ఎల్న్ లో భాగంగా విధ్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి తగిన సూచనలను, సలహాలను అందించారు. అనంతరం పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్. జ్యోతి, ఉపాధ్యాయురాలు సిహెచ్ మంజుల, సిఆర్పి సిహెచ్ ప్రణీత్, భవాని పాల్గొన్నారు.

## సమగ్రసర్వే లో విశ్వబ్రాహ్మణలకు అన్యాయం...

### కరీంనగర్‌లో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసిన రాష్ట్ర విశ్వబ్రాహ్మణ ల కుల సంఘం





**కరీంనగర్ టౌన్, నవంబర్7(ది క్రైమ్ న్యూస్)** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సామజిక ఆర్థిక,విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే సమగ్ర ఇంటింటి సర్వేలో భాగంగా విశ్వబ్రాహ్మణలకు అన్యాయం జరిగిందని అన్నారు. విశ్వబ్రాహ్మణ కులాన్ని విడదీసి వృత్తులు గా విభజిచంచారు, అంతే కాకుండా విశ్వబ్రాహ్మణ కులం లో ఐదు రకాల వృత్తులు ఉండగా వాటిని ప్రభుత్వం కేవలం మూడు వృత్తులను మాత్రమే పరిగణలోకి తీసుకొని మిగిలిన వృత్తులను పరిగణలోకి తీసుకోలేదు,కాబట్టి విశ్వబ్రాహ్మణ కులం వృత్తుల కాకుండా విశ్వబ్రాహ్మణ కులం గా గుర్తుంచాలని ఈ సమావేశం లో తెలంగాణ విశ్వ బ్రాహ్మణ - విశ్వకర్మ రాష్ట్ర అధ్యక్షులు ఎర్రోజు భిక్షపతి అన్నారు. ఈ కార్యక్రమం లో అఖిల భారత విశ్వకర్మ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు కౌలే జగన్నాథం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతోజు బ్రహ్మచారి, రాష్ట్ర మహిళా అధ్యక్షులు నాగారం కవిత రాణి, రాష్ట్ర ఉపాధ్యక్షులు చేల్లోజు రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కొంచెం గారి సుజాత, రాష్ట్ర కార్యదర్శి నాంపల్లి సోమచారి, వరంగల్ జిల్లా అధ్యక్షులు కొరుమెళ్ళ రమేష్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు భాష్యం గారి రమేష్, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సాయన్న గారి శ్రీనివాస్, కర్నూలు జిల్లా మహిళా అధ్యక్షురాలు సావన పల్లి లక్ష్మి, సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సి సి ఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

### - ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

**జయశంకర్ భూపాలపల్లి ది క్రైమ్ న్యూస్) కాటారం నవంబర్ 7 2024.** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం, కొండంపల్లి గ్రామంలో గురువారం ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మరియు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సన్న రకం ధాన్యం క్రింద ఏ రకం ధాన్యాన్ని పరిగణిస్తున్నామనే అంశంపై రైతులకు స్పష్టంగా తెలిసేలా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. దొడ్డు రకం, సన్న రకం తేడాను స్పష్టంగా తెలియజేసేలా కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలు, క్షేత్రస్థాయి సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని అన్నారు. జిల్లాలో ఉన్న మిల్లుల నుంచి బ్యాంకు గ్యారంటీ సమర్పిస్తామని అండర్ టేకింగ్ ఆఫిడవిట్ తీసుకొని ధాన్యం కేటాయింపులు చేయాలని తెలిపారు. రైస్ మిల్లర్లు తాలు పేరుతో రైతులకు కోతలు పెట్టవద్దని పేర్కొన్నారు.సన్న రకం దాన్యంపై ప్రభుత్వం ప్రకటించిన 500 రూపాయల బోనస్ అర్హులైన ప్రతి రైతుకు అందాలని అన్నారు. జిల్లా సరిహద్దులో పటిష్ఠ పర్యవేక్షణ చేయాలని ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం మన జిల్లాకు రాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు సకాలంలో చెల్లింపులు చేయాలని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు కొనుగోలు ప్రక్రియ సజావుగా, సక్రమంగా చేపట్టాలని, రైతుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని అన్నారు. విక్రయాల్లో తీసుకోవాల్సిన నాణ్యత ప్రమాణాలపై రైతులకు వివరించాలని, రైతుల కోసమే మనం ఉన్నామనే విషయాన్ని మర్చిపోవద్దని అధికారులకు సూచించారు. రైతులు విక్రయాలకు వచ్చేటప్పుడు వ్యవసాయ అధికారులు జారీ చేసిన ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, బ్యాంక్ పాసు బుక్ జిరాక్స్ కాపీలను వెంట తెచ్చు కోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ సన్న రకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలుకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పించామని తెలిపారు. సమగ్ర కార్యచరణ అంచనాతో ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. గతంలో ఖమ్మం జిల్లాలో 236 ధాన్యం



కొనుగోలు కేంద్రాలు ఉంటే ప్రస్తుతం 323 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో అవసరమైన వేయింగ్, తేమ పరిశీలించే పరికరాలు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకున్నామని అన్నారు. మన జిల్లా సరిహద్దులో చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ అధికారులు 24 గంటలపాటు తనిఖీ చేపట్టే విధంగా చర్యలు తీసుకున్నామని తెలిపారు. వ్యవసాయ అధికారులు వారి పరిధిలో ఉన్న కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నాణ్యత, దిగుబడి వివరాలను ధ్రువీకరణ చేయనున్నట్లు తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన మేర టార్పాలిన్లు, గన్ని సంచులు అందుబాటులో పెట్టామని అన్నారు. కొనుగోలు చేసిన వెంటనే ధాన్యం తరలించేలా అవసరమైన వాహనాలు సన్నద్ధం చేశామని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో ఏదైనా ఇబ్బందులు ఉంటే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. అత్యవసర సమయాల్లో దాన్యం నిల్వ చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మిల్లర్లతో సమావేశం నిర్వహించి బియ్యం అప్పగించిన వెంటనే బ్యాంకు గ్యారంటీలు విడుదల చేస్తామని సమాచారం అందించామని, బ్యాంకు గ్యారంటీ ఇచ్చేందుకు జిల్లాలో మిల్లర్లు అంగీకరించారని తెలిపారు. ధాన్యం రవాణాకు కేటాయించిన వాహనాలు ఇతర పనులకు వినియోగించకుండా స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయితా ప్రకాష్ రెడ్డి, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డిఎస్వో శ్రీనాథ్, డిఎం కనక శేఖర్, డీసీవో వాలియా నాయక్, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్హార్ నాయక్ పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో కమలాపూర్ స్పెషల్ ఆఫీసర్

**కమలాపూర్ (ది క్రైమ్ న్యూస్ )** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం శనిగరం గ్రామంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను కమలాపూర్ మండల ప్రత్యేక అధికారి రాం రెడ్డి పర్యవేక్షించారు. స్వయంగా తాను ఇంటింటికి వెళ్లి మరి ప్రజల యొక్క సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేను పర్యవేక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రజల యొక్క సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సంబంధిత పరిస్థితులపై పూర్తి వివరాలు, ఇంటి యజమానితో పాటుగా కుటుంబ సభ్యుల ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, కుటుంబ సభ్యులపై ఏమైనా భూమి ఉంటే దానికి సంబంధిత పాస్ బుక్ వంటి దృవపత్రాలకు సంబంధించిన సమాచారాన్ని ప్రజల వద్ద నుండి సేకరించాలని సర్వేలో పాల్గొంటున్న ఎన్యుమరేటర్లకు మండల ప్రత్యేక అధికారి పలు సూచనలు చేశారు. ప్రజలు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కోసం వచ్చిన ఎన్యుమరేటర్లకు సహకరించి పూర్తి వివరాలు తెలియజేయాలని, అలాగే గ్రామం నుండి వలస వెళ్లి వేరే ప్రాంతాలలో నివసిస్తున్న ఇదే గ్రామానికి చెందిన వారికి సమాచారం అందించి ప్రతి ఒక్కరూ ఈ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో పాల్గొని తమకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియజేసేలా ప్రజలు కూడా సహకరించాలని అధికారులు కోరారు.



# సమగ్ర కులగనన దేశానికే ఆదర్శం...

### దళిత బంధు, సన్న వడ్లకు బోనస్ ఇచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే - వొడితల ప్రణవ్ బాబు...

**హుజురాబాద్ నవంబర్ 7 (ది క్రైమ్ న్యూస్)** గత కొన్నిరోజులుగా హుజురాబాద్ శాసన సభ్యుడు కౌశిక్ రెడ్డి చేస్తున్న వ్యాఖ్యల పట్ల పట్ల తీవ్రంగా వ్యక్తం చేశారు కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.హుజురాబాద్ అభివృద్ధిపై మేము దృష్టిసారి ఇస్తే ఒక్క రూపాయి కూడా పనిచేయకుండా భూకబ్జాలకు వంతపాడుతూ,రాజకీయపబ్బం గడుపుతున్నారని ఎద్దేవాచేశారు.భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మొట్టమొదటిసారిగా తెలంగాణలో రాహుల్ గాంధీ సూచనల మేరకు రేవంత్ రెడ్డి సారథ్యంలో సమగ్ర కులగణన చేపడుతున్నామని దీనికి ప్రతి ఒక్కరు తమ వివరాలను అధికారులకు తెలుపాలని కోరారు.రెండేళ్లు ఎమ్మెల్సీగా ఉండి,ప్రభుత్వ విప్ గా ఉండి దళితులను మోసం చేసిన వ్యక్తి కౌశిక్ రెడ్డి అని ఇప్పుడు టెంట్ వేసుకొని కూర్చోవడం చంపినోడే సంతాపం తెలిపినట్టు ఉంటుందని అన్నారు.కౌశిక్ రెడ్డి మాటలు వింటే కుక్కతోక పట్టుకొని గోదావరి ఈదినట్టు ఉంటుందని,ఓట్ల కోసం వాడుకున్నారే తప్ప దళితుల కోసం ఏనాడు ఆలోచించలేదని,మరోసారి కౌశిక్ రెడ్డి మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు.దళితుల అభ్యున్నతి కోసం ఆలోచించే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని త్వరలో రెండవవిడత దళిత బంధు అందజేస్తామని,మునుపటిలాగా దళారివ్యవస్థ లేకుండా చూస్తామని ఇప్పటికే ఈ విషయానికి సంబంధించి ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి,మంత్రులకు సంభందించి అన్ని వివరాలు సమర్పించామని అన్నారు.అలాగే వడ్ల కొనుగోలు విషయంలో ఎమ్మెల్యే రైతులను తప్పుదారి పట్టిస్తున్నారని,చెప్పిన మాట ప్రకారం రైతులకు సన్నవడ్లకు క్వింటాకి 500 బోనస్ ఖచ్చితంగా ఇస్తామని,దీనిపై రైతులు ఏలాంటి ఆందోళన చెందవద్దని కోరారు.కొనుగోలుపై మంత్రులు,కలెక్టర్,నేను సమీక్ష జరిపామని కొనుగోళ్లు సజావుగా జరుగుతున్నాయని అన్నారు.రుణమాఫీ విషయంలో ఇప్పటికే 2లక్షల వరకు మాఫీ అయ్యాయనీ,సాంకేతిక కారణాల వలన రుణమాఫీ కానీ




రైతులకు రుణమాఫీ పూర్తి చేస్తామని తెలిపారు.పదేళ్ల బీఆర్ఎస్ పరిపాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అయ్యిందని ఇప్పుడు దాన్ని సర్దిద్దుకుంటున్నామని అన్నారు.ఈసారి వర్షాలు కొంత ఆలస్యంగా పడడం వల్ల చెరువులో చేపలు కలపడం లేట్ అయిందని అయినా కూడా ఇప్పటివరకు 50 శాతం పూర్తి చేసామని తెలిపారు.ప్రభుత్వ కార్యక్రమానికి,పార్టీ కార్యక్రమానికి తేడా తెలవని,అవగాహన రాహిత్యంగా మాట్లాడుతున్న కౌశిక్ రెడ్డి హుజురాబాద్ లో రొయ్యపిల్లలను ఎక్కడ కలిపారో చూపించాలని కోరారు.తన సొంత మండలమైన వీణవంకలో సాక్షాత్తు ఎమ్మెల్యే,అతని అనుచరుడు భూకబ్జాలకు పాల్పడ్డాడని సంచలన ఆరోపణ చేశారు.అమెరికాలో ఉంటున్న శివప్రియ భూమి ఆక్రమణ చేసి తద్వారా సంబంధిత ఎమ్మార్వో ను ఒత్తిడి చేసి సంతకాలు ఫోర్జరీ చేసి ఆ భూమిని దొంగ రిజిస్ట్రేషన్ చేపించుకున్నారని ఇది నిజం కాదా చెప్పాలని కోరారు.వీణవంక మండల రెవెన్యూ అధికారి,ధరణి ఆపరేటర్ సస్పెండ్ అయ్యారని దీనికి సమాధానం చెప్పాలని,ఒక్కొక్కటిగా హుజురాబాద్ లో కౌశిక్ రెడ్డి చేసిన భూ దందాలు బయటికి తీస్తామని అన్నారు.ఇచ్చిన మాట ప్రకారం కట్టుబడి ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఏల్లుగా పరిష్కారం కానీ సమస్యలకు ఇప్పుడు పరిష్కారం చూపిస్తున్నామని అందులో భాగంగానే హుజురాబాద్ వాకర్స్ అసోసియేషన్ వారు అడగగానే ఎంత కష్టమైనా పదిలక్షల రూపాయలతో వాకర్స్ ట్రాక్,పాఠశాల మైదానానికి గేట్ అమలుకు ఉత్తర్వులు మంజూరు అయ్యాయని అన్నారు.ఇదేవిధంగా రానున్న రోజుల్లో హుజురాబాద్ అభివృద్ధికి మరింత బాధ్యతగా పనిచేస్తామని అన్నారు.ఇందిరమ్మ ఇళ్ల విషయంలో కూడా పారదర్శకత పాటిస్తామని అన్నారు.ఇంకోసారి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల జోలికి వస్తే ఊరుకునేదిలేదని హుజురాబాద్ లో అడుగుకూడా పెట్టనివ్వమని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు దేశిని కోటీ, ఎర్రబెల్లి రాజేశ్వరరావు, ఇంగిలే రామారావు, పుల్లూరి సదానందం, పూదరి రేణుక శివ గౌడ్ తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## జోనల్ స్థాయి స్పోర్ట్స్ మీట్‌కు వేదిక కానున్న

# వైరా సాంఘిక సంక్షేమ బాలికల గురుకులం

- ఏర్పాట్లను పరిశీలించిన జోనల్ ఆఫీసర్ కొప్పుల స్వరూప రాణి - వైరా బాలికల గురుకులంలో పలు కమిటీలకు సంబంధించిన ప్రిన్సిపల్ మరియు సిబ్బందికి ప్రత్యేక సమావేశం ఏర్పాటు - స్పోర్ట్స్ మీట్ కు సంబంధించిన పలు వివరాలను వెల్లడించిన జోనల్ ఆఫీసర్




**ది క్రైమ్ న్యూస్ ఖమ్మం ఉమ్మడి జిల్లా ప్రతినిధి నవంబర్ 7 )** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 11 నుండి 14 వరకు జోనల్ స్థాయి స్పోర్ట్స్ మీట్ వైరా సాంఘిక సంక్షేమ బాలికల గురుకులంలో నిర్వహిస్తున్నట్లు 4వ జోన్ (భద్రాద్రి జోన్ ) జోనల్ అధికారి కొప్పుల స్వరూప రాణి తెలిపారు. దీనిని పురస్కరించుకొని గురువారం వైరా బాలికల గురుకులంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె పలు వివరాలను వెల్లడించారు. 10వ జోనల్ స్థాయి స్పోర్ట్స్ మీట్ 4వ జోన్ లోని భద్రాద్రి మరియు ఖమ్మం జిల్లాలకు సంబంధించిన 14 బాలికల గురుకులాలకు చెందిన సుమారు 1190 మంది విద్యార్థులు ఈ స్పోర్ట్స్ మీట్ లో పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ క్రీడలు అండర్ 14 , అండర్ 17, అండర్ 19 మూడు విభాగాల్లో నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. నాలుగు రోజులపాటు నిర్వహించే ఈ క్రీడల విజయవంతానికి 17 కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి. సమత, జిల్లా సమన్వయ అధికారి రాజ్యలక్ష్మి ప్రధానంగా పలు కమిటీలను స్వయంగా పర్యవేక్షిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కమిటీలలో ఖమ్మం మరియు భద్రాద్రి, కొత్తగూడెం జిల్లాల కు సంబంధించిన 14 గురుకులాల ప్రిన్సిపల్స్ తో పాటుగా సీనియర్ అధ్యాపక, ఉపాధ్యాయ సిబ్బందిని ఆమె ఈ కమిటీలలో నియమించామన్నారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పూర్తిస్థాయిలో అన్ని సౌకర్యాలను కల్పిస్తూ విద్యార్థులు క్రీడల్లో నైపుణ్యాన్ని ప్రదర్శించేలా పలు క్రీడ వేదికలను ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. విలేకరుల సమావేశానికి ముందుగా ఆమె స్వయంగా పాఠశాల క్రీడా ప్రాంగణంలో నిర్మిస్తున్న అథ్లెటిక్స్ లాంగ్ జంప్, హైజంప్, షాట్ పుట్ వంటి స్పోర్ట్స్ కు సంబంధించిన వేదికలను పరిశీలించారు. అదేవిధంగా అండర్ 14, 17, 19 విభాగాల్లో నిర్వహించనున్న కబడ్డీ, కోకో వాలీబాల్, హ్యాండ్ బాల్ వంటి ఆటలకు సంబంధించిన క్రీడా ప్రాంగణాలను కోర్టుల నిర్మాణాలను పరిశీలించారు. ఈ క్రీడలకు ఓవరాల్ ఇన్చార్జిగా ఫిజికల్ డైరెక్టర్ కె.శ్రీదేవి, టెక్నికల్ మేనేజర్ గా వైరా బాలికల పి ఈ టి వి.విజేత వ్యవహరిస్తున్నారన్నారు. క్రీడలను నిర్వహించడానికి సుమారు 30 మంది క్రీడా నిపుణులు వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థుల బాగోగులు చూసుకోవడానికి 50 మంది ఉపాధ్యాయులు అదేవిధంగా పలు కమిటీలకు సంబంధించిన 100 మంది సిబ్బంది మొత్తంగా నాలుగు రోజులపాటు వైరా సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల క్రీడా ప్రాంగణంలో సుమారు 1600 మంది పూర్తిస్థాయిలో పాల్గొంటారని జోనల్ అధికారి కొప్పుల స్వరూప రాణి వెల్లడించారు. ఈ ప్రెస్ మీట్ లో జోనల్ అధికారి వెంట జోనల్ సూపరిండెంట్ సంజీవరెడ్డి, ఖమ్మం డీసీఓ రాజ్యలక్ష్మి, స్థానిక ప్రిన్సిపల్ డాక్టర్ డి. సమత, జోనల్ సూపరింటిండెంట్ సంజీవ్ రెడ్డి, మీడియా ఇంచార్జ్ ఐనాల సైదులు తోపాటు ఏర్పాట్ల పర్యవేక్షణ కమిటీ సమావేశంలో సీనియర్ ప్రిన్సిపల్స్ దేవజ్యోతి ,పద్మావతి, లిల్లీ,చావా జ్యోతి, మైథిలి, స్వరూప, శ్రీలత, విజయ దుర్గ, జి.విజయకుమారి, స్థానిక సూపర్నెంట్ సాయికిరణ్, వైస్ ప్రిన్సిపల్ సిహెచ్ శివకుమారి, సీనియర్ ఆధ్యాపక ఉపాధ్యాయులు, పాషా,బొక్క నాగేశ్వర రావు,మారోజు రమేష్, బోస్,కుసుమ,పి.నాగేశ్వర, ఈశ్వరీ, నిర్మల, రత్నకుమారి, ఫిజికల్ డైరెక్టర్లు,పి ఈ టి లు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



## పదేళ్లలో చేసిన అప్పుకు వడ్డీ చెల్లిస్తూ

# అభివృద్ధి చేస్తుంటే బదనాం చేస్తున్నారు

- తల తాకట్టు పెట్టిన రుణమాఫీ చేసి తీరతామ్ - రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం
- త్వరలో ప్రతి కుటుంబానికి స్మార్ట్ కార్డు - రెవెన్యూ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**తొర్రూరు, ది క్రైమ్ న్యూస్:** వ్యవసాయ మార్కెట్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవం స్థానిక శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రెవిన్యూ,సమాచార శాఖల మంత్రి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి. మొదట తొర్రూరు పట్టణ కేంద్రంలోని పాల కేంద్రం నుండి వ్యవసాయ మార్కెట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తొర్రూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా ఎన్నికైన హనుమాండ్ల తిరుపతిరెడ్డి,వైస్ చైర్మన్ బట్టు నాయక్,పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ ఏడు లక్షల పంతొమ్మిది కోట్లు అప్పు ఉన్న రైతు సంక్షేమం కోసమే కృషి చేస్తున్నామని,ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రుణమాఫీ, ఉచిత విద్యుత్తు,ఉచిత బస్సు సర్వీసు అందిస్తున్నామని, పదేళ్లలో చేసిన అప్పుకు వడ్డీ చెల్లిస్తూ అభివృద్ధి చేస్తుంటే బిఆర్ఎస్,బిజెపి బదనాం చేస్తున్నారని, గుడ్డ కాల్చి మీద వేసే పనిలో బావ బామ్మర్దులు ఉన్నారని, లక్షల రూపాయలు రైతు బంధు అక్రమం చేశారని, అదేవిధంగా నెల రోజుల్లో స్మార్ట్ కార్డును అందజేస్తామని,1,52,000 టెండర్లు పిలిచి 82,000 ఇండ్లు పూర్తి చేసి మొండి గోడలతో దర్శనం కేసీఆర్ పాలనకు నిదర్శనమని,రైతు సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని,నెల రోజుల్లో పూర్తిస్థాయిలో రెండు లక్షల రుణమాఫీ చేశామని,ప్రతి పేద కుటుంబానికి అండగా ఉంటున్నామని,ఎట్టి పరిస్థితుల్లో రైతుబంధు తీసివేయమని,ఇచ్చిన హామీలకు కట్టుబడి అహర్నిశలు కృషి చేస్తున్నామని,అన్ని వర్గాలకు అండగా ఉంటూ సంక్షేమాన్ని ముందుకు తీసుకెళుతున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని,దీపావళి తర్వాత బాంబులకు ఎందుకు ఉలిక్కి పడుతున్నారని,గుమ్మడికాయల దొంగ ఎవరు అంటే భుజాలు తరుముకున్నట్టు ఉందని అన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు దేశచరిత్రలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా సీఎం రేవంత్రెడ్డి నాయకత్వంలో 27 రోజుల్లో రూ.18 వేల కోట్లను రైతులకు రుణమాఫీ చేసిందని మంత్రి పొంగులేటి గుర్తు చేశారు. రైతు రుణమాఫీని బీఆర్ఎస్ జీర్ణిం చుకోలేకపోతున్నదని దుయ్యబట్టారు. తల తాకట్టు పెట్టయినా ఈ డిసెంబర్లోపే మిగతా రూ.13 వేల కోట్ల రుణాలను మాఫీ చేయబోతున్నామని, ఆ రోజున కేటీఆర్, హరీశ్ రావు ఏ టైర్ కింద తలలు పెడతారని ప్రశ్నించారు. ఇప్పటికే ఓ సారి రైతు భరోసా ఇచ్చామని, మరోసారి రైతు భరోసా ఇవ్వబోతున్నామన్నారు. బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వ భూములను అక్రమంగా తమ బినామీల పేర్లపై బదిలీ చేసుకుని గడిచిన పదేళ్లు రైతు బంధు నగదును వారి తొత్తులకు అప్పనంగా ఇచ్చారని ఆరోపించారు. త్వరలోనే ప్రతికుటుంబానికి ఓ సార్మ్ కార్డు ఇవ్వబోతున్నామని ఆ స్మార్ట్ కార్డే ప్రభుత్వ సంక్షేమ పథకాలకు కీలకం కాబోతున్నదన్నారు. బీఆర్ఎస్ చేసిన తప్పులను సవరిస్తూ 2024 కొత్త రెవెన్యూ చట్టాన్ని కొద్ది రోజుల్లో తీసుకురాబోతున్నా మన్నారు. ఈ నెలాఖరులోపే ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామన్నారు.

**గత ప్రభుత్వంలో పాలకుర్తి నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యం -పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి**

పాలకుర్తి నియోజక వర్గం తొర్రూరు పట్టణంలో వ్యవసాయ మార్కెట్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవంలో పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పాలకుర్తి నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యంగా మారిందని,కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 11 నెలలు కావస్తున్నా ఇప్పటికీ పాలకుర్తి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని,త్వరలో కూడా నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు రానున్నాయని,అదేవిధంగా పాలకుర్తి నియోజకవర్గం పెద్ద మున్సిపాలిటీగా ఉన్న తొర్రూరు పట్టణానికి మరో 20 కోట్లు రూపాయలు మంజూరు చేసి నియోజకవర్గంలో ఒక పాలిటెక్నిక్ కాలేజీ, ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మించాలని మంత్రి పొంగులేటిని కోరి అదేవిధంగా ఎమ్మెల్యే ఎన్నికల అప్పుడు మీరు ఎంతో కష్టపడి పని చేశారని,అందుకే మేము గెలుపొందామని,ఇప్పుడు సర్పంచ్ ఎన్నికలు వస్తున్న కారణంగా మేము కష్టపడి మిమ్మల్ని కంటికి రెప్పలా కాపాడుకొని గెలిపిస్తామని,పార్టీ నాయకులు,కార్యకర్తలు సమన్వయంగా పనిచేసే ప్రజల మనలను పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంపీ కడియం కావ్య, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్, పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, డిసిసి చైర్మన్ భరత్ చంద్రారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాన్ల ఝాన్సీ రెడ్డి, ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, దంతాలపల్లి , నెల్లికుదురు , తొర్రూరు మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





## గుండ్ల చెరువు అభివృద్ధిని మరిచిన నాయకులు..

### బిజెపి జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు జెడి మల్లేష్



**జమ్మికుంట నవంబర్ 7 (ది క్రైమ్ న్యూస్)** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంట-జగ్గయ్యపల్లె శివారులోని గుండ్ల చెరువు గత ఆరు నెలలుగా మత్తడి గండి పడి రైతులకు మరియు ఆబాది జమ్మికుంట- జగ్గయ్య పల్లె గ్రామప్రజలకి రాకపోకలు ఇబ్బంది అవుతున్నప్పటికీ పట్టించుకోని కాంగ్రెస్- టీఆర్ఎస్ పార్టీలు వారి ఆధ్వర్యంలో చెరువు దగ్గర గొడవ పడడం చాలా సిగ్గుచేటని రైతుల పంట ఇంటికి వచ్చే సమయంలో కూడా మత్తడి గండిని పూడ్చి (మరమ్మతులు) చేయకపోవడం రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారని వారు పండించిన పంటను వల్లభాపూర్ మరియు జగ్గయ్య పల్లెల మీదుగా జమ్మికుంట మార్కెట్కు వస్తే టాక్టర్ కిరాయిలు ఎక్కువ అవుతుందని రైతులు మున్సిపల్ చైర్మన్ కానీ, కాంగ్రెస్ నాయకులకు కానీ మొరపెట్టుకున్నప్పుడు కూడా చిన్న గండిని పూడ్చలేని దద్దమ్మలని బిజెపి నాయకులు బిజెపి పట్టణ అధ్యక్షుడు జీడిమల్లేష్, ఓబీసీ మోర్చాజిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ గార్లు ప్రభుత్వంపై తీవ్రంగా మండిపడ్డారు. ఈ కార్యక్రమంలోజీడి మల్లేష్, ఆకుల రాజేందర్, ఠాగూర్ రాజేష్, కొమ్ము అశోక్, కైలాస కోటి గణేష్ , బచ్చు శివన్న, ఇటికాల స్వరూప, తూడి రవిచంద్ర రెడ్డి, బూరుగుపల్లి రాము, రాచపల్లి ప్రశాంత్, రామస్వామి, పోడేటి అనిల్, దార కృష్ణ, ఎర్ర వెంకటేష్, ముద్దం మధు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత..




**ముత్తారం.నవంబర్.07.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండల గ్రామాలకు కాల్వ శ్రీరాంపూర్ మండలం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు ముత్తారం ఎస్సై గోపతి నరేష్ అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఐటిఐ కళాశాల కోసం స్థలాన్ని పరిశీలించిన మంత్రి శ్రీధర్ బాబు

**కాటారం నవంబర్ - 7 ( ది క్రైమ్ న్యూస్)** మండల కేంద్రంలో నిర్మించనున్న ఐటిఐ కళాశాల కోసం స్థలాన్ని తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ చర్మతో కలిసి గురువారం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణ ప్రణాళికలు మౌలిక సదుపాయాల అమలు మరియు భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని కళాశాల నిర్మాణానికి ప్రభుత్వం అనుమతి మంజూరు చేసినట్టు తెలిపారు. కళాశాల నిర్మాణం నాణ్యత ప్రమాణాలతో విద్యార్థులకు అత్యాధునిక సదుపాయాలు,శిక్షణ మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, తహసిల్దార్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పాపాల చిట్టాను ప్రజలు మరవలేదు

### - చంద్రబాబు రాకతో నేరాలకు అడ్డుకట్ట

### - మంత్రి అనగాని సత్యప్రసాద్

**అమరావతి:** తన హయాంలో జరిగిన నేరాలు, ఘోరాలు గురించి కప్పిపుచ్చుకుని, ఇప్పుడు జగన్ నీతులు వల్లిస్తున్నారని మంత్రి అనగాని సత్యప్రసాద్ మండిపడ్డారు. జగన్ తన పాపాలను కప్పిపుచ్చుకోలేరని అన్నారు. కళ్లుండి చూడలేని కబోధిలా వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వ్యవహరి స్తున్నారని మంత్రి అనగాని మండిపడ్డారు. చంద్రబాబు సారథ్యం లోని కూటమి ప్రభుత్వ పాలనలో మహిళలపై 25 శాతం మేర నేరాలు తగ్గాయని గురువారం అమరావతిలో ఆయన వివరిం చారు. మరి ఈ విషయం కనిపించడం లేదా? అంటూ మాజీ సీఎం వైఎస్ జగన్‌ను మంత్రి అనగాని సత్య ప్రసాద్ సూటిగా ప్రశ్నించారు. మీ పాలనలో ప్రతి 8 గంటలకు ఒక రేప్, ప్రతి గంటకు ఇద్దరు మహిళలపై లైంగిక దాడులు జరిగేవని గుర్తు చేశారు. ఇది వాస్తవం కాదా జగన్? అంటూ మంత్రి అనగాని బల్ల గుద్ది ప్రశ్నించారు. వ్యక్తిత్వ హననం చేయడంలో నిన్ను మించిన వాడు ప్రపంచంలోనే లేడంటూ వైఎస్ జగన్‌పై నిప్పులు చెరిగారు. చివరకు తల్లిని, చెల్లిని సైతం ఈ జగన్ రెడ్డి వదల లేదని ఈ సంద ర్భంగా ఆయన గుర్తు చేశారు. అసభ్య పోస్టింగులు, సమాజాన్ని విధ్వంసం చేసే పోస్టులు పెట్టిన వారిని చట్టబద్ధంగా అరెస్ట్ చేయ డం చీకటి రోజులైతే... నీ పాలనలో పెట్టిన వేల కొద్ది అక్రమ కేసులను ఏమనాలి? జగన్ రెడ్డి అంటూ మంత్రి అనగాని మండిప డ్డారు. ప్రతిపక్ష పార్టీల నేతలను నరికి చంపించిన నీవు శాంతిభద్ర తలు గురించి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని మంత్రి అనగాని సత్యప్రసాద్ అభివర్ణించారు.

## అక్రమంగా పిజి మెడికల్ సీట్ విక్రయం

### మాజీమంత్రి మల్లారెడ్డికి ఇడి నోటీసులు

**హైదరాబాద్:**పీజీ మెడికల్ కాలేజీ సీట్లు అక్రమంగా విక్రయిం చారనే అభియోగాలపై మాజీ మంత్రి సిహెచ్ మల్లారెడ్డికి ఈడీ అధికారులు గురువారం నోటీసులు జారీ చేశారు. దీనిపై ఈ రోజు జరిగే విచారణకు హాజరు కావాలని ఆయనకు జారీ చేసిన నోటీసుల్లో ఈడీ స్పష్టం చేసింది. దీంతో ఈడీ ఎదుట విచారణకు మల్లారెడ్డి మెడికల్ కాలేజీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సురేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈడీకి ఆయన వివరణ ఇచ్చినట్లు సమాచారం. తెలంగాణలో పలు మెడికల్ కాలేజీల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ సీట్లు విక్రయించారంటూ ఆరోపణలు వెల్లువెత్తాయి. ఆ క్రమంలో ఈడీకి ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో ఈడీ రంగంలోకి దిగింది. అందులోభాగంగా గతేడాది జూన్‌లో మాజీ మంత్రి సీహెచ్ మల్లారెడ్డి నివాసం, మెడికల్ కాలేజీతోపాటు కార్యాలయాలపై ఈడీ సోదాలు నిర్వహించింది. అలాగే 12 మెడికల్ కాలేజీల్లో సైతం సోదాలు చేపట్టింది. ఈ సందర్భంగా కీలక డాక్యుమెంట్లు, పెన్‌డ్రైవ్‌లు, హార్డ్‌డిస్క్‌లను సైతం ఈడీ స్వాధీనం చేసుకుంది. రాష్ట్రంలోని 10 ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లోని 45 సీట్లను బ్లాక్ చేసి విక్రయించినట్లు.. ఈడీ తన సోదాల్లో గుర్తించింది. దాంతో దీనిపై వివరణ ఇవ్వాలంటూ మాజీ మంత్రి సీహెచ్ మల్లారెడ్డితోపాటు వివిధ ప్రైవేట్ మెడికల్ కాలేజీలకు ఈడీ నోటీసులు జారీ చేసింది.

# స్త్రీలకు గండం...
# అండాశయ క్యాన్సర్



**ఒవేరియన్ (అండాశయ) క్యాన్సర్ స్త్రీలలో వచ్చే క్యాన్సర్లలో మూడో స్థానంలో ఉంటుంది. రొమ్ము క్యాన్సర్‌ది మొదటి స్థానం కాగా రెండో స్థానంలో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ఆక్రమించాయి. ఇక అండాశయ క్యాన్సర్ లక్షణాలు అంత త్వరగా బయటపడవు. పైగా ఇది చాపకింద నీరులా శరీరంలో ఇతర భాగాలకు వ్యాపిస్తుంది. కాబట్టి, దీన్ని నిశ్శబ్ద హంతకిగా పేర్కొంటారు. ఈ క్యాన్సర్ మొదటి, రెండో దశల్లో స్వల్ప లక్షణాలు ఉండటంతో రోగులు వాటిని పెద్దగా పట్టించుకోరు. 60 నుంచి 70 శాతం మంది వ్యాధి ముదిరిన తర్వాతనే వైద్యు లను ఆశ్రయిస్తుంటారు. దీంతో చాలామంది ఈ వ్యాధికి గురై తమ ఆరోగ్యాన్ని మరణం అంచులకు తీసుకెళ్తున్నారు. ఈ నేపథ్యంలో అండాశయ క్యాన్సర్ గురించి అవగాహన కలిగి ఉండాలి...**

అండాశయాల్లో క్యాన్సర్ కణాలు అపరిమితంగా పెరిగిపోయి పక్కన ఉన్న కణజాలానికి, ఇతర భాగాలకు వ్యాపించడాన్ని అండాశయ క్యాన్సర్ అంటారు. అండాశయాలు స్త్రీలలో గర్భాశయానికి రెండు వైపులా బాదం పప్పు పరిమాణంలో ఉంటాయి. ఇవి అండాల ఉత్పత్తితోపాటు ఈస్ట్రోజన్, ప్రొజెస్టిరాన్ అనే హార్మోన్లను విడుదల చేస్తాయి. ఈ హార్మోన్లే స్త్రీలలో నెలసరికి దోహదపడతాయి. ఇవి సక్రమంగా విడుదలైనంత కాలం సంతాన లేమి, ఇతర గైనిక్ సమస్యలు దరిచేరవు. ఇక స్త్రీలకు ప్రమాదకరంగా పరిణమించే అండాశయ క్యాన్సర్ వంశ పారంపర్యంగా వచ్చే అవకాశం కూడా ఉంది. అయితే, ఇలా జరగడానికి కేవలం 5 నుంచి 10 శాతం అవకాశం మాత్రమే ఉంటుంది. మిగిలిన 90 శాతానికి కచ్చితమైన కారణాలను వివరించలేం. కుటుంబ నేపథ్యం ఉంటే రొమ్ము క్యాన్సర్, అండాశయ క్యాన్సర్లకు ఒకే జన్యువు కారణమవుతుంది. దాన్ని బ్రాకా జన్యువుగా పిలుస్తారు. ఈ జన్యువు ఉన్నవారిలో రొమ్ము లేదా అండాశయ క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువ. అందుకని వంశంలో లేదా కుటుంబంలో ఎవరికైనా రొమ్ము క్యాన్సర్ గానీ, అండాశయ క్యాన్సర్ గానీ ఉంటే ఆ కుటుంబసభ్యులకు ఈ క్యాన్సర్లు వచ్చే అవకాశం 5 నుంచి 10శాతం వరకు ఉండొచ్చు. బ్రాకా జన్యువులో బ్రాకా-1, బ్రాకా-2 అని రెండు రకాలు ఉంటాయి. బ్రాకా-1: ఇది రొమ్ము, అండాశయానికి సంబంధించింది. ఇది ఉన్నవారిలో రొమ్ము, అండాశయ క్యాన్సర్లు వచ్చే అవకాశాలు అధికం. బ్రాకా-2: ఇది రొమ్ము, అండాశయంతోపాటు స్త్రీ, పురుషుల్లో పాంక్రియాటిక్ క్యాన్సర్, పురుషుల్లో ప్రొస్టేట్ క్యాన్సర్లకు కారణం అవుతుంది. కాబట్టి, కుటుంబ నేపథ్యం ఉన్నవారికి బ్రాకా పరీక్ష చేయించడం ఉత్తమం. ఈ పరీక్షలో బ్రాకా పాజిటివ్ వస్తే క్యాన్సర్ ముప్పు తగ్గించే సర్జరీలను ముందస్తుగా చేసి, రెండు అండాశయాలను తొలగించడం జరుగుతుంది.

**అండాశయ క్యాన్సర్ మూడు రకాలు....**

అండాలు, స్త్రీ హార్మోన్లయిన ఈస్ట్రోజన్, ప్రొజెస్టిరాన్‌లను ఉత్పత్తి చేసే అండాశయాలలో అపరిమితంగా పెరిగే కణాల ఆధారంగా అండాశయ క్యాన్సర్ మూడు రకాలు. **అవి:** 1. ఎపిథీలియల్ ఒవేరియన్ క్యాన్సర్: 90శాతం వరకు వయసు పైబడిన స్త్రీలలో వస్తుంది.

2. జెర్మ్ సెల్ ఒవేరియన్ క్యాన్సర్: ఈ కణాలు అండాల నుంచి పుడతాయి. యుక్త వయసు అమ్మాయిలలో ఈ క్యాన్సర్ తలెత్తుతుంది.

3. స్ట్రోమల్ ఒవేరియన్ క్యాన్సర్: ఈ కణాలు అండాలలో హార్మోన్లు ఉత్పత్తి అయ్యే చోట తయారవుతాయి. స్త్రీలలో ఈస్ట్రోజన్, ప్రొజెస్టిరాన్ హార్మోన్లు చాలా ఎక్కువగా, దీర్ఘకాలికంగా విడుదలవుతూ ఉంటే ఈ క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువ.



స్త్రీలలో వచ్చే క్యాన్సర్లలో అండాశయ క్యాన్సర్ 3వ స్థానంలో ఉంది. పైన పేర్కొన్న 3 రకాలే కాకుండా ఇంకా ఉప రకాలు ఉంటాయి. స్త్రీలలో 50ఏళ్లు పైబడిన తర్వాత ఎక్కువగా కనిపించే అండాశయ క్యాన్సర్‌ను నిశ్శబ్ద హంతకిగా పేర్కొనవచ్చు. లక్షణాలు ఆలస్యంగా బయటపడతాయి కాబట్టి వ్యాధి ముదిరిన తర్వాతే రోగులు డాక్టర్లను సంప్రదిస్తుంటారు. ఇలా ఎందుకు జరుగుతుందంటే%ౌ% అండాశయాలు పొత్తికడుపులో చాలా లోపలికి ఉంటాయి. కాబట్టి లక్షణాలు చాలా ఆలస్యంగా వెలుగుచూస్తాయి. అంతేకాకుండా అజీర్తి, యూరినరీ ఇన్ఫెక్షన్స్ వంటి లక్షణాలను సాధారణ సమస్యలుగా భావించే అవకాశం ఉంటుంది. తొలిదశలో ఈ లక్షణాలు అంత తీవ్రంగా లేకపోవడం వల్ల ఈ క్యాన్సర్‌ను గుర్తించడం అంత సులువు కాదు. అండాశయ క్యాన్సర్‌గా అనుమానించడానికి కొన్ని లక్షణాలు బయటపడవచ్చు.

**లక్షణాలు:**

కడుపు ఉబ్బరంగా, నొప్పిగా ఉండటం. అజీర్తి, వికారం, తేన్పులు తదితర జీర్ణసంబంధ సమస్యలు. యోని స్రావాలు అసాధారణంగా ఉండటం. మూత్రం ఎక్కువగా లేదా తరచుగా రావడం. అలసట, జ్వరం. ఎక్కువగా లేదా అంతకుముందులా ఆహారం తీసుకోకపోవడం. కొంచెం తినగానే కడుపు నిండినట్టు ఉండటం. ఊపిరి కష్టంగా ఉండటం. కలయిక కష్టంగా అనిపించడం. వెన్నునొప్పి లేదా నడుము నొప్పిగా అనిపించడం. అకస్మాత్తుగా బరువు పెరగడం లేదా తగ్గడం. నెలసరి సక్రమంగా లేకపోవడం. ముందస్తు పరీక్షల్లో బ్రాకా పాజిటివ్ రావడంతో ప్రముఖ హాలీవుడ్ నటి ఏంజెలినా జోలి ముందుజాగ్రత్తగా తన రెండు రొమ్ములు తొలగించుకుని రీకన్‌స్ట్రక్షన్ చేయించుకున్నారు. దీనివల్ల రొమ్ము క్యాన్సర్ రాకుండా ఉంటుంది.

**వీరిలో ఎక్కువ...**

కుటుంబ నేపథ్యం కలిగిన స్త్రీలలో. పిల్లలు కలగని వారు. సంతానం కోసం అధిక మోతాదులో మందులు వాడిన వారిలో. హార్మోన్ రిప్లేస్‌మెంట్ థెరపీని దీర్ఘకాలికంగా తీసుకున్న వారు. కొవ్వు పదార్థాలు, మాంసాహారం ఎక్కువగా తీసుకునే వారిలో.

**వ్యాధి నిర్ధారణ ఇలా....** అనుమానిత లక్షణాలు ఉంటే అల్ట్రా సౌండ్‌లో సీఏ-125 మార్కర్ పరీక్ష చేయిం చుకోవాలి. దీంతోపాటు రక్త పరీక్షలు, పాప్ టెస్ట్ తదితర పరీక్షలతోపాటు సీటీ-స్కాన్, ఎంఆర్ఐ వంటివి కూడా అవసరమవుతాయి. రొమ్ము క్యాన్సర్‌కు కారణమయ్యే బ్రాకా జీన్ మ్యుటేషన్‌లో తేడాలు ఉన్నప్పుడు ఈ క్యాన్సర్ పరీక్షలు 25 ఏళ్ల వయసు నుంచి చేయించుకోవడం ఉత్తమం. మెనోపాజ్ దశకు ముందు నుంచే ఈస్ట్రోజన్ హార్మోన్‌ను మాత్రమే 5 నుంచి 10 ఏళ్ల కంటే ఎక్కువగా తీసుకుంటే ఈ క్యాన్సర్ వచ్చే ముప్పు పెరగవచ్చు. ప్రొజెస్టిరాన్ హార్మోన్ కాంబినేషన్‌లో ఈస్ట్రోజన్ తీసుకుంటే ఆ ముప్పు కొంతవరకు తగ్గేందుకు ఆస్కారం ఉంది. అన్ని క్యాన్సర్లలో లాగే అండాశయ క్యాన్సర్‌లోనూ 4 దశలు ఉంటాయి.

1వ దశ: వ్యాధి ఒకటి లేదా రెండు అండాశయాలకు మాత్రమే పరిమితమవుతుంది

2వ దశ: గర్భాశయానికి వ్యాప్తి చెందుతుంది.

3వ దశ: అండాశయాలు, గర్భాశయంతోపాటు లింఫ్ నాళాలు, పొత్తికడుపు లైనింగ్‌కు వ్యాపిస్తుంది. 4వ దశ: పైవాటితోపాటు శరీరంలో ఇతర అవయవాలకు సోకుతుంది.

**సర్జరీ థెరపీలతో చికిత్స...** వ్యాధి దశల ఆధారంగా సర్జరీ చేయడం, థెరపీలు వంటి చికిత్స ఇవ్వాల్సి ఉంటుంది. థెరపీలు ఎంతకాలం ఇవ్వాలో కూడా వ్యాధి ఉన్న దశపైనే ఆధారపడి ఉంటుంది. కుటుంబ నేపథ్యం ఉండి, బ్రాకా పాజిటివ్ వచ్చిన వారు పిల్లలు పుట్టిన తర్వాత ముందుజాగ్రత్తగా అండాశయాలను తొలగించుకోవచ్చు. ఒకవేళ క్యాన్సర్ ఉన్నట్టు నిర్ధారణ జరిగితే సర్జరీ, హైపెక్ కీమో థెరపీ చేస్తారు. హైపెక్ అనేది అత్యాధునిక చికిత్సా విధానం. ఇందులో సర్జరీ పూర్తయిన వెంటనే 41- 43 డిగ్రీల ఉష్ణోగ్రతతో కీమో ఇస్తారు. ఈ అండాశయ క్యాన్సర్ చికిత్స తర్వాత మళ్లీ 40 శాతం మందిలో తిరగబెట్టేందుకు ఆస్కారం ఉంది. అప్పుడు కూడా కీమో థెరపీతోనే చికిత్స అందిస్తారు. కొన్ని సందర్భాల్లో ఒక ప్రదేశంలోనే ఆలస్యంగా వస్తే రెండోసారి కూడా సర్జరీ చేయవచ్చు. మనోబలంతో ఉంటే మంచి ఫలితాలు, మెరుగైన జీవితాన్ని పొందడం సాధ్యమే.

**డా. గీతా నాగశ్రీ, సీనియర్ సర్జికల్ ఆంకాలజిస్ట్**

# అవని

## మెగ్నీషియం...
## మెగా ప్రయోజనం!




మారుతున్న జీవనశైలి.. మనిషిని మంచాన పడేస్తున్నది. అవసరమైన పోషకాలు లేక.. శరీరం రోగాల పుట్టగా మారుతున్నది. చీటికీమాటికీ ఇన్ఫెక్షన్ల బారిన పడుతున్నది. ముఖ్యంగా, 'మెగ్నీషియం' లోపంతో నవతరం తీవ్రంగా ఇబ్బంది పడుతున్నది. రోజువారీ జీవితంలో కీలకపాత్ర పోషించే మెగ్నీషియం.. మనిషి శరీరంలో జరిగే సుమారు 300 రకాల రసాయనిక చర్యల్లో కీలకపాత్ర పోషిస్తుంది. అలాంటి మెగ్నీషియం లోపిస్తే.. తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్ లెక్కల ప్రకారం.. ప్రతిరోజూ పురుషులకు 400 మి.గ్రా., మహిళలకు 300 మి.గ్రా. మెగ్నీషియం అవసరమవుతుంది. రోజువారీగా తీసుకునే ఆహారం ద్వారా ఇది శరీరానికి అందుతుంది. అయితే, శరీరానికి తగినంత మెగ్నీషియం అందకపోతే.. మనిషిలో అనేక లక్షణాలు కనిపిస్తాయి. వీటిని ముందుగానే గుర్తించి, వైద్యుణ్ని సంప్రదిస్తే మంచిది. శరీరంలో మెగ్నీషియం తగినంత పరిమాణంలో ఉంటేనే.. హృదయ స్పందనలు సక్రమంగా సాగుతాయి. లేకుంటే.. హార్ట్‌రేట్ రూటు మారుతుంది. గుండె దడగా అనిపిస్తుంది. ఊపిరి పీల్చుకోవడంలోనూ ఇబ్బంది కలుగుతుంది. వికారంగా అనిపించినా, ఆకలి లేకపోయినా.. మీ శరీరంలో మెగ్నీషియం లోపం ఉన్నట్టే! జీర్ణాశయం సజావుగా పనిచేయడంలోనూ మెగ్నీషియం పాత్ర ఉంటుంది. శరీరంలో మెగ్నీషియం తగ్గితే.. జీర్ణ సమస్యలకు దారితీస్తుంది. శరీరంలో తగినంత మెగ్నీషియం లేకుంటే.. కంటి సమస్యలూ చుట్టుముడతాయి. కళ్ల మంట, కళ్ల నుంచి నీరుకారడం లాంటి సమస్యలు కనిపిస్తాయి. కండరాల ఆరోగ్యం, పనితీరులో మెగ్నీషియం కీలకంగా వ్యవహరిస్తుంది. ఇది శరీరంలో తగినంతగా లేకపోతే తీవ్రమైన కండరాల నొప్పి, తిమ్మిరి వేధిస్తాయి. మెగ్నీషియం లోపం.. మనిషికి నిద్రను దూరం చేస్తుంది. నిద్రలేమితో పాటు తలనొప్పి, చికాకు ఇబ్బంది పెడుతాయి. ఎముకలు, నరాలు ఆరోగ్యంగా ఉండాలన్నా, వాటి పనితీరు బాగుండాలన్నా.. కావాల్సినంత మెగ్నీషియం ఉండాల్సిందే! కాల్షియం కూడా చాలా అవసరం. ఈ ఖనిజాలలో అసమతుల్యత కండరాల తిమ్మిరి, కండరాల నొప్పికి కారణమవుతుంది. కాల్షియం, మెగ్నీషియం రెండిటినీ సమతుల్యంగా ఉంచుకోవడం చాలా అవసరం.

**ఆహారంతో అందిద్దాం..**

మెగ్నీషియం లోపం ఉన్నవారు రోజువారీ ఆహారంలో కొన్ని మార్పులు చేసుకోవాలి. గుమ్మడి గింజలు, పాలకూర, బచ్చలికూర, అరటిపండ్లు, నల్ల జీలకర్ర, పల్లీలు, బ్రౌన్ రైస్, సాల్మన్ చేపల్లో మెగ్నీషియం ఎక్కువగా దొరుకుతుంది. జీడిపప్పు, బాదంపప్పు, అవకాడో, నట్స్, బ్రౌన్ రైస్, తృణధాన్యాలు, బీన్స్, పప్పు దినుసులు, పచ్చి బఠానీలు, శనగలు, పాలు, పెరుగు, సోయా ఉత్పత్తుల్లోనూ మెగ్నీషియం లభ్యమవుతుంది. బెర్రీలు, అంజీర్, బ్రకోలీ, క్యాబేజీ, మొలకలలోనూ మెగ్నీషియం పుష్కలంగా లభిస్తుంది. ఇక శరీరంలో మెగ్నీషియం తక్షణమే ఉత్పత్తి కావాలంటే.. ఒక కప్పు కాఫీ తాగడమో.. ఒక డార్క్ చాక్లెట్ తినడమో చేయాలి.

# డబుల్ చిన్ తగ్గాలంటే...
## ఈ వ్యాయామం చేయండి..!



డబుల్ చిన్‌తో చాలా మంది ఇబ్బంది పడుతుంటారు. కొన్ని వ్యాయామాలు డబుల్ చిన్ తొలగిం చడానికి సహాయపడతాయి. అమ్మాయిలే కాదు అబ్బాయిలు డబుల్ చిన్ కారణంగా ఇబ్బంది పడుతూ ఉంటారు. డబుల్ చిన్ ముఖ వర్చస్సును దెబ్బతీస్తుంది. గడ్డం దగ్గర ఎక్స్‌ట్రా లేయర్ కనిపించే ఈ డబుల్ చిన్ కారణంగా చాలా మంది నామోషీగా ఫీల్ అవుతూ ఉంటారు. డబుల్ చిన్ రావడానికి బరువు పెరగడం, వంశపారంపర్యం, వయస్సు పెరగడం కారణం కావచ్చు. డబుల్ చిన్ తగ్గించి.. మీ ముఖ వర్చస్సును తిరిగి పెంపొందించుకోవడానికి కొన్ని వ్యాయామాలు సహాయపడతాయి. అవేంటో తెలుసుకోవాలంటే.. ఈ స్టోరీ చదివేయండి. స్ట్రైట్‌గా నిలబడి తలను వెనక్కి వంచి.. సీలింగ్ చూస్తూ ఉండండి. దాన్ని దాన్ని ముద్దాడినట్లు పెదాలతోపాటు, గడ్డాన్ని ముందుక చాపాలి. ఇలా అయిదారు సెకన్లు ఉండాలి. తర్వాత సాధారణ స్థితికి రావాలి. ఇలా పది, పదిహేనుసార్లు చేయాలి. తలను వెనక్కి వంచి.. పై కప్పు చూస్తూ ఉండాలి. నోరు పెద్దగా తెరిచి ఒకటి నుంచి అయిదు వరకు మనసులో లెక్కపెడుతూ నాలుకను మెల్లిగా బయటకు సీలింగ్ వైపునకు పెట్టాలి. ఆ తర్వాత తిరిగి అయిదు లెక్కపెడుతూ లోపలికి తీసుకోవాలి. ఇలా పది సార్లు చేయాలి. స్ట్రాట్‌గా నిలబడాలి. ఇప్పుడు గడ్డాన్ని ఛాతీకి తగిలేలా వంచి.. మెల్లిగా తలను కుడివైపు తిప్పాలి. ఈ పొజీషన్‌లో ఐదు సెకన్ల పాటు ఉండి యథాస్థానానికి రావాలి. ఇలా ఎడమవైపు కూడా చేయాలి. ముందుగా స్ట్రైట్‌గా నిలబడాలి. ఆ తర్వాత తలను ఎడమ వైపు తిప్పి, ఓ పదిసెకన్లు ఆ పొజిషన్‌లో ఉంచాలి. ఆ తర్వాత సాధారణ స్థితికి రండి. అదేవిధంగా కుడి వైపు చేయండి. ఇప్పుడు తలను కిందకు వంచి వీలైనంత వరకు కుడి వైపునకు ఓసారి... ఎడమ వైపునకు మరోసారి తిప్పాలి. ఇప్పుడు మామూలు స్థితికి రావాలి. ఇలా రెండు మూడు సార్లు చేసి.. రెస్ట్ తీసుకోండి. ఇప్పుడు మెల్లగా తలను పైకెత్తుతూ మొత్తం వెనక్కి వంచాలి. ఈ స్థితిలో ఉంటూ నోరు తెరుస్తూ, మూస్తూ ఉండా లి... ఇలా పదిసార్లు చేయాలి. ఆ తర్వాత సాధారణ స్థితికి రండి.



ఇప్పుడు తలను కుడివైపునకు కాస్త ఎత్తులో తిప్పి నోటిని తెరుస్తూ మూస్తూ పదిసార్లు చేయాలి. ఆ తర్వాత సాధారణ స్థితికి రావాలి. ఇప్పుడు రెండో వైపు రిపీట్ చేయండి. ఇది చేశాక మాములు పొజిషన్‌కు వచ్చేయాలి. రోజూ ఇలా చేస్తే.. గడ్డం కింద కొవ్వు కరుగుతుంది. మెడ గుండ్రంగా, నెమ్మదిగా కొద్ది సమయం పాటు తిప్పడం, పైకి-కిందకు కదిలించడం.. వంటి చిన్న చిన్న వ్యాయామాలు చేసినా గడ్డం కింద కొవ్వు కరుగుతుంది. ఎక్కువగా నవ్వడం, మాట్లాడటం వల్ల కూడా ముఖ కండరాలకు చక్కని వ్యాయామం అందుతుంది. తద్వారా డబుల్ చిన్ సమస్యను తగ్గించుకోవచ్చు.

# పోషకాల గనిగా ఉసిరికాయలు



చలికాలం మొదలవగానే మనకు ఉసిరికాయలు విరివిగా లభిస్తుంటాయి. ఉసిరికాయలను పోషకాలకు గనిగా చెబుతారు. భారతీయ సంప్రదాయ వైద్య విధానంలో ఉసిరిని ఎన్నో వేల ఏళ్ల నుంచి ఉపయోగిస్తున్నారు. దీన్ని అనేక ఔషధాల తయారీలో వాడుతుంటారు. ఉసిరి కాయల్లో అనేక విటమిన్లు, మినరల్స్‌తోపాటు యాంటీ ఆక్సిడెంట్లు కూడా సమృద్ధిగా ఉంటాయి. ఇవి మనకు అనేక అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. రోజూ ఒక ఉసిరికాయను ఈ సీజన్‌లో తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

### గుండెకు రక్షణ...

ఉసిరికాయల్లో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లామేటరీ సమ్మేళనాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని, వాపులను తగ్గిస్తాయి. దీంతో గుండె సంబంధ వ్యాధులు రావు. అలాగే క్యాన్సర్ రాకుండా అడ్డుకోవచ్చు. ఉసిరికాయలను తినడం వల్ల కొలెస్ట్రాల్ లెవల్స్ సైతం తగ్గుతుంది. బీపీ నియంత్రణలోకి వస్తుంది. శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఉసిరికాయలను తినడం వల్ల శిరోజాలు సైతం ఆరోగ్యంగా ఉంటాయి. ఉసిరికాయలతో జుట్టు దృఢంగా మారుతుంది. చుండ్రు తగ్గుతుంది. జుట్టు తెల్లబడకుండా నిరోధించవచ్చు. ఉసిరికాయలను తింటే జుట్టు పెరుగుదలకు అవసరం అయ్యే పోషకాలు లభిస్తాయి. దీంతో జుట్టు రాలడం తగ్గుతుంది. శిరోజాలు ఒత్తుగా, దృఢంగా పెరిగి కాంతివంతంగా మారుతాయి.




**రోగ నిరోధక శక్తికి..** ఉసిరికాయను విటమిన్ సి కి నెలవుగా చెప్పవచ్చు. విటమిన్ సి ఈ కాయల్లో సమృద్ధిగా ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేయడంల ఎంతగానో సహాయం చేస్తుంది. ఉసిరికాయలను తినడం వల్ల ఇన్‌పెక్షన్ల నుంచి బయట పడవచ్చు. రోగ నిరోధక శక్తి కూడా పెరుగుతుంది. దీంతో ఈ సీజన్‌లో వచ్చే దగ్గు, జలుబు, ఫ్లూ వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఉసిరికాయల్లో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ముఖ్యంగా ఈ కాయల్లో ఉండే విటమిన్ సి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్ మాదిరిగా పనిచేస్తుంది. దీని వల్ల ఫ్రీ ర్యాడికల్స్ నాశనం అవుతాయి. కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. ఇది చర్మాన్ని ఆరోగ్యంగా, యవ్వనంగా ఉంచుతుంది. ఉసిరికాయలను తరచూ తినడం వల్ల వృద్ధాప్య ఛాయలు రావు. ముఖం మీది ముడతలు తగ్గిపోతాయి. చర్మం కాంతివంతంగా మారుతుంది. యవ్వనంగా కనిపిస్తారు. చర్మంలో సహజసిద్ధమైన కాంతి పెరుగుతుంది.

**జీర్ణ సమస్యలకు..** జీర్ణ సమస్యలను తగ్గించడంలోనూ ఉసిరికాయలు అద్భుతంగా పనిచేస్తాయి. ఉసిరికాయల్లో డైటరీ ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది విరేచనం సాఫీగా అయ్యేలా చేస్తుంది. దీని వల్ల మలబద్దకం తగ్గుతుంది. ఉసిరికాయలను తింటే జీర్ణాశయంలో ఎంజైమ్‌లు ఉత్పత్తి అవుతాయి. ఇవి మనం తిన్న ఆహారాలను సులభంగా జీర్ణం చేస్తాయి. ఉసిరికాయలను తినడం వల్ల మెటబాలిజం పెరుగుతుంది. క్యాలరీలు వేగంగా ఖర్చవుతాయి. ఫలితంగా కొవ్వు కరుగుతుంది. దీంతో బరువును నియంత్రించడం తేలికవుతుంది. ఉసిరికాయల్లో ఉండే ఫైబర్ ఆకలిని నియంత్రిస్తుంది. దీంతో ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయలేదు. ఫలితంగా ఆహారం తక్కువగా తింటారు. దీంతో అధిక బరువు తగ్గడం సులభతరం అవుతుంది. ఉసిరికాయలను తినడం వల్ల బరువు తగ్గాలనుకునే వారికి ఎంతగానో మేలు జరుగుతుంది.



**దయాబెటిస్ ఉన్నవారికి..** దయాబెటిస్ ఉన్నవారికి కూడా ఉసిరి ఎంతో మేలు చేస్తుంది. ఇది బ్లడ్ షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తుంది. ఉసిరికాయల్లో క్రోమియం అనే మూలకం ఎక్కువగా ఉంటుంది. దీని వల్ల శరీరం ఇన్సులిన్‌ను ఎక్కువగా ఉపయోగించుకుటుంది. దీంతో షుగర్ కంట్రోల్ అవుతుంది. ఉసిరికాయలను రోజూ ఒకటి చొప్పున తింటుంటే మధుమేహుల్లో షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంటాయి. దయాబెటిస్ అదుపులోకి వస్తుంది. ఇలా ఉసిరికాయలను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొంద వచ్చు. కనుక వీటిని ఈ సీజన్‌లో మరిచిపోకుండా రోజుకు ఒకటి చొప్పున తినండి.



## అవని

# అధిక రక్తపోటు ముప్పు..!



ఆధునిక జీవనశైలి కారణంగా పెద్దసంఖ్యలో ప్రజలు రక్తపోటు బారినపడుతున్నారు. హైబీపీ నియంత్రణలో లేకుంటే అది ఇతర అనారోగ్యాలకూ దారితీస్తుంది. బీపీ అదుపులో లేకుంటే హృద్రోగ ముప్పు వెంటాడుతుంది. బీపీని ఎప్పటికప్పుడు నియంత్రించుకోవడం అవసరమని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. అయితే మనకు తెలియకుండానే మన అలవాట్లు బీపీని పెంచుతుంటాయి. శారీరక వ్యాయామం చేయనివారు, చురుకైన జీవనశశైలి అనుసరించని వారిలో అధిక రక్తపోటుతో ఇబ్బందులు ఎదురవుతుంటాయి. శారీరక వ్యాయామం లోపిస్తే అధిక బరువు పెరగడం, ఊబకాయం ఫలితంగా హైబీపీ వేధిస్తుంది. రోజుకు కనీసం 30 నిమిషాల పాటు వ్యాయామం చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. రోజుకు అరగంట సమయం వ్యాయామానికి వెచ్చిస్తే ఆరోగ్యంగా ఉండటమే కాకుండా బరువు పెరగకుండా చూసుకోవచ్చు. వాకింగ్ లేదా ఇంట్లోనే తేలికపాటి వ్యాయామాలతో చురుకుగా ఉండవచ్చు. ఇక స్మోకింగ్, పొగాకు నమలడం, మద్యపానం బీపీని పెంచడమే కాకుండా క్యాన్సర్ ముప్పునూ ముందుకుతెస్తుంది. ఇక ఒత్తిడి బీపీని పెంచి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. ఎంతటి మనిషినైనా చిత్తు చేసే ఒత్తిడిని నివారించేందుకు స్ట్రెస్ మేనేజ్‌మెంట్ టెక్నిక్స్ అనుసరించాలి. వీటితో పాటు కెఫీన్‌ను అధికంగా తీసుకోవడం, ఉప్పును మోతాదు మించి వాడటం హైబీపీకి కారణమవుతుంది.

# మసాలా ఫుడ్స్‌లో నిమ్మరసం పిండుకుంటున్నారా..



నిమ్మకాయలో ఎన్నో ఔషధ గుణాలుంటాయి. ఒంట్లో వేడిని తగ్గించడానికి, డీహైడ్రేషన్‌కు గురైన బాడీని వెంటనే హైడ్రేట్ చేయడానికి నిమ్మరసాన్ని వినియోగిస్తుంటారు. పరగడుపునే నిమ్మరసంతో షర్బత్ చేసుకుని తాగితే కడుపులోని మలినాలు సులువుగా బయటికి పోతాయంటారు. అదేవిధంగా కొన్ని రకాల ఆహార పదార్థాలకు కూడా నిమ్మ పులుపు తోడైతే ఆ ఆహారానికి కమ్మదనం వస్తుంది. కానీ ఈ నిమ్మరసం కొన్ని రకాల ఆహార పదార్థాలతో కలిస్తే విషపూరితం అయ్యే ప్రమాదం ఉందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మరి నిమ్మరసంతో కలపకూడని ఆ పదార్థాలేమిటో ఇప్పుడు తెలుసుకుందాం.. పాలు, పాల సంబంధ ఉత్పత్తులతో నిమ్మరసాన్ని కలుపగూడదు. ఏ రకమైన పాల ఉత్పత్తులతో కూడా నిమ్మకాయను కలిపి తీసుకోకూడదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇది ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందంటున్నారు. పాలు, నిమ్మరసం ఒకేసారి తాగడం ఆరోగ్యానికి హానికరమని, దాంతో గుండెల్లో మంటగా అనిపించడం, వాంతులు అవడం లాంటి సమస్యలు వస్తాయని చెబుతున్నారు. అదేవిధంగా మసాలా వంటకాల్లో కూడా నిమ్మరసాన్ని ఉపయోగించడం మానుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. బిర్యానీలు, ఇతర మసాలా ఆహారాల్లో ఘాటును భరించడం కోసం, పుల్లని రుచి కోసం చాలా మంది నిమ్మరసాన్ని పిండుకుంటారు. కానీ దానివల్ల ఎసిడిటీ బారినపడే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు. ఎందుకంటే నిమ్మకాయలో సిట్రిక్ యాసిడ్ ఉండటమేగాక ఆ నిమ్మకాయ పిండుకోవడం వల్ల మసాలా ఘాటు తగ్గుతుంది. దాంతో అతిగా మసాలాను తీసుకుంటాం. ఇది ఎసిడిటీకి కారణమవుతుంది. రెడ్ వైన్ తీసుకునేటప్పుడు కూడా నిమ్మకాయను ఏ రూపంలోనూ తీసుకోవద్దని నిపుణులు చెబుతున్నారు. నిమ్మ రసం వైన్ రుచిని, వాసనను చెడగొట్టడమేగాక ఆరోగ్యానికి హాని చేస్తుంది. పెరుగు, చల్ల లాంటి పాల ఉత్పత్తులతో కూడా నిమ్మరసం తీసుకోవడం మంచిది కాదు. ఆయుర్వేదం ప్రకారం పాల ఉత్పత్తులతో నిమ్మరసం జోడించడం ఆరోగ్యానికి హానికరం. నిమ్మరసం శరీరంలో ఎసిడిటీని కలిగిస్తుంది.

## మార్కెట్

### దాతృత్వంలో ఫస్ట్ హెచ్ సీఎల్ టెక్ ఫౌండర్ శివ్ నాడార్..



దాతృత్వం అనేది ఒక వరం. ప్రతి ఒక్కరూ అవకాశం ఉన్న మేరకు విరాళాలు ఇస్తూనే ఉంటారు. ఇక వ్యాపార వేత్తలు, సెలబ్రిటీలు, పారిశ్రామికవేత్తల్లో కూడా దాతలు ఉంటారు. అలా దాతృత్వంలో మొదటి వరుసలో నిలుస్తారు ప్రముఖ టెక్ దిగ్గజం హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ ఫౌండర్ శివ్ నాడార్ (79). గత ఐదేండ్లలో దేశంలోనే వరుసగా మూడోసారి అత్యంత ఉదారంగా విరాళాలిస్తున్న దాతల్లో శివ్ నాడార్ మొదటి స్థానంలో నిలుస్తారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.2,153 కోట్ల విరాళాలు ఇచ్చారు. అంటే ప్రతి రోజూ రూ.5.9 కోట్లు విరాళం ఇస్తూ వచ్చారని ఎడిల్ గివ్ హరున్ ఇండియా ఫిలాంత్రఫీ లిస్ట్ -2024 పేర్కొంది. శివ్ నాడార్ ఫౌండేషన్ ద్వారా ఈ విరాళాలు అందజేశారు. ఇక మహిళల్లో ఇన్ఫోసిస్ కో ఫౌండర్ నందన్ నిలేకని సతీమణి రోహిణి నిలేకనీ మొదటి స్థానంలో నిలుస్తారు. గత ఆర్థిక సంవత్సరంలో రూ.154 కోట్ల విరాళాలు అందజేశారు. రోహిణి నిలేకని ఫిలాంత్రఫీస్ అనే ఫౌండేషన్ ద్వారా మారుమూల ప్రాంతాల్లో సేవలందిస్తున్న సంస్థలకు, పర్యావరణ సుస్థిరత కోసం విరాళాలు అందజేస్తుంటారు. దాతల్లో పిన్న వయస్కుడు జెరోధా కో ఫౌండర్ నిఖిల్ కామత్ (38) మొదటి స్థానంలో ఉంటారు. మానసిక ఆరోగ్యం, ఆర్థిక అక్షరాస్యత, విద్యా రంగం కోసం విరాళాలు ఇస్తారు. గత ఆర్థిక సంవత్సరంలో ఎడిల్ గివ్ హురున్ ఇండియా ఫిలాంత్రఫీ లిస్ట్ -2024లో 203 మంది దాతలు రూ.8,783 కోట్ల విరాళాలు ఇచ్చారు. రెండేండ్ల క్రితంతో పోలిస్తే 55 శాతం విరాళాలు పెరిగాయి. 18 మంది దాతలు రూ100 కోట్ల పై చిలుకు విరాళాలు ఇచ్చారు. 30 మంది దాతలు రూ.50 కోట్ల పై చిలుకు (2019 నుంచి 125 శాతం వృద్ధి), 61 మంది దాతలు రూ.20 కోట్ల పై చిలుకు (ఐదేండ్ల క్రితంతో పోలిస్తే 128 శాతం వృద్ధి) విరాళాలు అందజేశారు.

# రూ.80 వేల దిగువన బంగారం

## ఒక్కరోజే రూ.2,900 తగ్గిన వెండి..!



అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికవ్వడంతో బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు తగ్గుముఖం పట్టాయి. మూడు రోజుల్లో రూ.3750 పతనమై రూ.79,500 మార్కుకు చేరుకున్నది. కిలో వెండి ధర రూ.6,950 వద్ద స్థిర పడింది. గురువారం దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారట్ల బంగారం తులం ధర రూ.1,650 పతనమై రూ.79,500 వద్దకు చేరుకుని రూ.80వేల దిగువకు పడిపోయింది. బుధవారం తులం బంగారం ధర (24 క్యారట్స్) రూ.81,150 వద్ద కొనసాగింది. మరోవైపు కిలో వెండి ధర రూ. 2,900 పతనమై రూ.93,800 వద్ద నిలిచింది. బుధవారం కిలో వెండి ధర రూ.96,700 వద్ద స్థిర పడింది. గురువారం 99.5 స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.1650 క్షీణించి రూ.79,100 వద్ద ముగిసింది. గ్లోబల్ మార్కెట్లలోనూ సెంటిమెంట్ బలహీనంగా ఉండటంతో బంగారం ధర పడిపోయింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో తులం బంగారం డిసెంబర్ డెలివరీ గోల్డ్ కాంట్రాక్ట్స్ ధర ఫ్లాట్ గా రూ.76,655 వద్ద కొనసాగుతున్నది. కిలో వెండి డిసెంబర్ డెలివరీ సిల్వర్ కాంట్రాక్ట్స్ ధర రూ.90,811 వద్ద ముగిసింది. కీలక వడ్డీరేట్ల తగ్గింపు విషయమై గురువారం రాత్రి వెలువడనున్న యూఎస్ ఫెడ్ రిజర్వు నిర్ణయం కోసం ఇన్వెస్టర్లు ఎదురు చూస్తున్నారు. కామెక్స్ గోల్డ్ లో ఔన్స్ బంగారం ధర 1.90 డాలర్లు తగ్గి 2674 డాలర్లు పలికింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎన్నిక నేపథ్యంలోనే బంగారం ధర తగ్గుతుందని భావిస్తున్నారు. ఔన్స్ వెండి ధర 0.24 శాతం తగ్గి 31.26 డాలర్లకు పడిపోయింది. జూలై తర్వాత తొలిసారి అమెరికా డాలర్ విలువ పెరిగింది.

# అందరి దృష్టి యూఎస్ ఫెడ్ పైనే..

## రెండు రోజుల లాభాలకు బ్రేక్..!



అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితాలతో రెండు రోజుల పాటు లాభాలు గడించిన దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నష్టాలతో ముగిశాయి. వడ్డీరేట్ల తగ్గింపుపై యూఎస్ ఫెడ్ రిజర్వు తీసుకునే నిర్ణయం మీద అందరూ దృష్టిని కేంద్రీకరించడంతో ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపారు. ఫలితంగా బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ 836.34 పాయింట్ల పతనంతో 79,541.79 పాయింట్ల వద్ద ముగిసింది. అంతర్గత ట్రేడింగ్ లో ఒకానొక దశలో 958.79 పాయింట్ల మేర నష్టపోయింది. మరోవైపు ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 284.70 పాయింట్లు నష్టపోయి 24,199.35 పాయింట్ల వద్ద స్థిర పడింది. బీఎస్ఈ-30 ఇండెక్స్‌లో టాటా మోటార్స్, టెక్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, సన్ ఫార్మా, ఏషియన్ పెయింట్స్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ భారీగా నష్టపోగా, ఎస్బీఐ మాత్రమే లాభాలతో ముగిసింది. బుధవారం విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు రూ.4,445.59 కోట్ల విలువైన షేర్లు విక్రయించారు. ఇక బీఎస్ఈ మిడ్ క్యాప్ -100 ఇండెక్స్ 0.67, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 0.44 శాతం నష్టపోయాయి. బీఎస్ఈ మెటల్ 2.54 శాతం, యుటిలిటీస్ 1.82 శాతం, కమోడిటీస్ 1.40 శాతం, రియాల్టీ 1.45 శాతం, పవర్ 1.42 శాతం, ఆటో 1.40 శాతం నష్టాలతో ముగిశాయి. బీఎస్ఈలో 2,134 స్టాక్స్ నష్టాలతో, 1821 స్టాక్స్ లాభాలతో స్థిరపడగా, 98 స్టాక్స్ యధాతథంగా కొనసాగాయి. గ్లోబల్ బెంచ్ మార్క్ క్రూడాయిల్ 0.33 శాతం తగ్గి 74.67 డాలర్లు పలికింది.

### అనిల్ అంబానీ పవర్ సంస్థలకు షాక్..

#### సోలార్ ఎలక్ట్రిసిటీ బోర్డు మూడేండ్ల బ్యాన్..



అనిల్ అంబానీ సారధ్యంలోని రిలయన్స్ పవర్ లిమిటెడ్, దాని అనుబంధ సంస్థలకు భారతీయ సౌర ఇంధన సంస్థ (ఎస్ఈసీఐ) గట్టి షాక్ ఇచ్చింది. వచ్చే మూడేండ్లు సోలార్ విద్యుత్ తయారీకి బిడ్లు దాఖలు చేయకుండా రిలయన్స్ పవర్, దాని అనుబంధ సంస్థలను నిషేధిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఇంతకు ముందు సౌర విద్యుత్ తయారీ ప్రాజెక్టులకు ఫేక్ బ్యాంక్ గ్యారంటీలు సమర్పించినట్లు ఎస్ఈసీఐ తనిఖీల్లో తేలింది. ఎస్ఈసీఐ గత జూన్ లో ఒక గిగావాట్ సౌర విద్యుత్, 2 గిగావాట్ల స్టాండలోన్ బ్యాటరీ ఎనర్జీ సోలార్ సిస్టమ్ కోసం బిడ్లు ఆహ్వానించింది. ఈ బిడ్డింగ్ లో రిలయన్స్ పవర్ అనుబంధ మహారాష్ట్ర ఎనర్జీ జనరేషన్ అలియాస్ రిలయన్స్ ఎన్ యూ బీఈఎస్ఎస్ సంస్థ పాల్గొంది. చివరి రౌండ్ బిడ్డింగ్ లో నకిలీ బ్యాంకు గ్యారంటీలు సమర్పించిందని తమ తనిఖీల్లో తేలిందని ఎస్ఈసీఐ తెలిపింది. దీంతో బిడ్డింగ్ ప్రక్రియ నిలిపివేసి వెంటనే సంస్థపై చర్యలు చేపట్టినట్లు తెలిపింది. ఇంతకు ముందు అనిల్ అంబానీపై ఐదేండ్ల పాటు సెక్యూరిటీ మార్కెట్ల నుంచి ఐదేండ్ల నిషేధం విధిస్తూ సెబీ ఆదేశాలు జారీ చేసింది.

### రెండో రోజూ స్విగ్గీ ఐపీఓలో అంతంతే సబ్ స్క్రిప్షన్లు..

ఫుడ్ డెలివరీ అండ్ క్విక్ కామర్స్ మేజర్ 'స్విగ్గీ' ఐపీఓకు గురువారం రెండో రోజు కూడా 35 శాతం షేర్లకే సబ్ స్క్రిప్షన్లు వచ్చాయి. ఎన్ఎస్ఈ వెల్లడించిన డేటా ప్రకారం 16,09,703 షేర్లకు 5,56,98,652 షేర్లకు మాత్రమే బిడ్లు దాఖలయ్యాయి. రిటైల్ ఇన్వెస్టర్లు 84 శాతం బిడ్లు దాఖలు చేస్తే క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లు 28 శాతం బిడ్లు ఫైల్ చేశారు. ఇక నాన్ ఇన్ స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లు 14 శాతం సబ్ స్క్రిప్షన్లు చేశారు. మరోవైపు యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.5,085 కోట్ల నిధులు సేకరించినట్లు మంగళవారం స్విగ్గీ వెల్లడించింది. బెంగళూరు కేంద్రంగా పని చేస్తున్న స్విగ్గీ ఐపీఓలో షేర్ విలువ రూ.371-390గా ప్రతిపాదించింది. ఐపీఓ ద్వారా రూ.11,327 కోట్ల నిధులు సేకరించాలని తలపెట్టింది. అందులో ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) ద్వారా రూ.6,828 కోట్లు, తాజాగా షేర్ల జారీ ద్వారా రూ.4,499 కోట్ల నిధులు సేకరించడం లక్ష్యంగా పెట్టుకున్నది. కోటక్ మహీంద్రా క్యాపిటల్ కంపెనీ, జేపీ మోర్గాన్ ఇండియా, సిటీ గ్రూప్ గ్లోబల్ మార్కెట్స్ ఇండియా, బీఓఎఫ్ఏ సెక్యూరిటీస్ ఇండియా, జెఫరీస్ ఇండియా, ఐసీఐసీఐ సెక్యూరిటీస్ అవెండస్ క్యాపిటల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలు. .స్విగ్గీ ఐపీఓ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి.




# అదిరిన 'థగ్ లైఫ్' టీజర్

## జూన్ 05 2025న ప్రేక్షకుల ముందుకు

లోకనాయకుడు కమల్‌హాసన్ హీరోగా దిగ్గజ దర్శకుడు మణిరత్నం దర్శకత్వంలో కాంబోలో వస్తున్న తాజా చిత్రం 'థగ్ లైఫ్'. 'నాయగన్' (నాయకుడు 1987) తర్వాత దాదాపు 37 ఏండ్ల తర్వాత వీరిద్దరి కాంబినేషన్ లో ఈ సినిమా రాబోతుండడంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ చిత్రంలో కమల్‌హాసన్ రంగరాయ శక్తివేల్ నాయకర్ అనే శక్తివంతమైన పాత్రలో నటిస్తుండగా.. త్రిష కథానాయికగా నటిస్తుంది. శింబు, అశోక్ సెల్వన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం జూన్ 05 2025న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి రిలీజ్ టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ టీజర్ చూస్తుంటే.. కమల్ హాసన్ విశ్వరూపం, విక్రమ్ తర్వాత మళ్లీ అలాంటి పవర్‌ఫుల్ రోల్‌లో నటించబోతున్నట్లు తెలుస్తుంది. రెహమాన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను రాజ్ కమల్ ప్రొడక్షన్ బ్యానర్‌పై కమల్ హాసన్ నిర్మిస్తున్నాడు.




# అనుష్క బర్త్‌డే స్పెషల్... ఘాటి ఫస్ట్ లుక్ రిలీజ్

టాలీవుడ్ నటి అనుష్క శెట్టి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం ఘాటి. ఈ సినిమాకు వేదం, కంచె చిత్రాల దర్శకుడు జాగర్లమూడి కృష్ణ (క్రిష్) దర్శకత్వం వహిస్తున్నాడు. 4 ఏండ్ల నుంచి షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నేడు షూటింగ్ కంప్లీట్ చేసుకుంది. అయితే నేడు అనుష్క పుట్టినరోజు సందర్భంగా ఆమెకి శుభాకాంక్షలు తెలుపుతూ ఘాటి నుంచి ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు మేకర్స్. బాధితురాలు, క్రిమినల్, లెజెండ్. అంటూ అనుష్క పోస్టర్‌ని పంచుకున్నారు. ఈ పోస్టర్‌ను చూస్తుంటే.. అరుంధతి తర్వాత మళ్లీ అలాంటి పవర్‌ఫుల్ రోల్‌లో అనుష్క నటించబోతున్నట్లు తెలుస్తుంది. మరోవైపు ఈ సినిమా గ్లింప్స్‌ను నేడు సాయంత్రం 4.05 గంటలకు విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. కొండపోలం వంటి భారీ డిజాస్టర్ తర్వాత క్రిష్ దర్శకత్వంలో ఈ సినిమా వస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇక ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ బ్యానర్ తెరకెక్కిస్తుంది.



# పుష్ప 2కి తమన్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్

అల్లు అర్జున్ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ పుష్ప 2. ఈ సినిమా విడుదలకి ఇంకా నెల రోజులు కూడా లేదు అన్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఫస్ట్ ఆఫ్‌కి సంబంధించి పనులు అన్ని పూర్తి అవ్వగా సెకండ్ పార్ట్‌లో ఐటం సాంగ్ మినహా మిగత అన్ని పనులు పూర్తి అయినట్లు తెలుస్తుంది. అయితే ఈ క్రమంలోనే ఈ సినిమాకు సంబంధించి ఒక షాకింగ్ బయటకు వచ్చింది. ఈ సినిమాకు దేవిశ్రీ ప్రసాద్ అందించిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ నచ్చని సుకుమార్ మళ్లీ చేయమని చెప్పినట్లు తెలుస్తుంది. అయితే ఎడిటింగ్, డబ్బింగ్ పనులు ఇంకా పెండింగ్ ఉండడంతో ఈ పనిని థమన్‌కు అప్పగించబోతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే థమన్ కూడా కొన్ని బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌లను సుకుమార్‌కి వినిపించినట్లు సమాచారం. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. మరోవైపు ఈ సినిమా విడుదలకు 29 రోజులో ఉండడంతో అడ్వాన్స్ బుకింగ్స్ ఒక్కొక్కటిగా స్టార్ట్ అవుతున్నాయి. ఇప్పటికే ఈ ఓవర్సీస్ బుకింగ్స్ స్టార్ట్ అవ్వగా రికార్డు సేల్స్‌తో బుకింగ్స్ అవుతున్నాయి. అల్లు అర్జున్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంలో రష్మిక మందాన్న హీరోయిన్‌గా నటిస్తుంది. సుకుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తుంది.



# షారుక్ ఖాన్‌కు బెదిరింపులు

బాలీవుడ్ ఫిల్మ్ స్టార్ షారుక్ ఖాన్‌కు బెదిరింపులు వచ్చాయి. 50 లక్షలు ఇవ్వాలంటూ ఓ గుర్తు తెలియని వ్యక్తి .. షారుక్‌ను బెదిరించినట్లు ముంబై పోలీసులు వెల్లడించారు. బాంద్రా పోలీసు స్టేషన్‌లో దీనిపై కేసు నమోదు అయ్యింది. గుర్తు తెలియని వ్యక్తిపై ఆ కేసును రిజిస్టర్ చేశారు. భారత న్యాయ సంహితలోని 308(4), 351(3)(4) సెక్షన్ల కింద కేసును నమోదు చేశారు. చత్తీస్‌ఘడ్‌లోని రాయ్‌పూర్ నుంచి నేరుగా ముంబై పోలీసులకే బెదిరింపు కాల్ వచ్చింది. ఫైజాన్ అనే యువకుడి ఆ బెదిరింపు ఫోన్ కాల్ చేసినట్లు తెలిసింది. గత అక్టోబర్‌లో కూడా షారుక్‌కు బెదిరింపు కాల్స్ వచ్చాయి. పఠాన్, జవాన్ సినిమాలు హిట్ కొట్టిన తర్వాత ఆ కాల్స్ వచ్చాయి. ఇటీవల మరో బాలీవుడ్ హీరో సల్మాన్ ఖాన్‌కు ఫోన్ బెదిరింపులు వచ్చిన విషయం తెలిసిందే. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ ఆ బెదిరింపులకు పాల్పడింది. కృష్ణ జింకను చంపిన కేసులో.. బిష్ణోయ్ గ్యాంగ్ సల్మాన్‌ను వెంటాడుతున్నది. ఆ గ్యాంగ్ అతని వద్ద 5 కోట్లు డిమాండ్ చేసినట్లు తెలిసిందే.

# విజయ్ ప్రైవేట్ ఆల్బమ్

## దుల్కర్ బ్యూటీ జాస్లీన్ రాయల్ దేరవకొండ రోమాన్స్



సోషల్ మీడియా, ఓటీటీలు వచ్చిన అనంతరం సినిమాలలోని పాటలే కాకుండా ప్రైవేట్ ఆల్బమ్స్, సాంగ్స్ మంచి రెస్పాన్స్ తెచ్చుకుంటున్న విషయం తెలిసిందే. అలా సూపర్ హిట్ అయిన సాంగ్స్‌లో హీరియే కూడా ఒకటి. మలయాళం నటుడు దుల్కర్ సల్మాన్, జాస్లీన్ రాయల్ జంటగా నటించిన ఈ పాట యూట్యూబ్‌తో పాటు అన్ని మ్యూజిక్ యాప్స్‌లో ఛార్ట్ బస్టర్‌గా నిలిచింది. అయితే హీరియే పాటతో క్రేజ్ తెచ్చుకున్న జాస్లీన్ రాయల్ తాజాగా విజయ్ దేవరకొండతో కూడా ఒక ప్రైవేట్ ఆల్బమ్ చేయబోతున్నట్లు తెలుస్తుంది. రీసెంట్‌గా విజయ్ దేవరకొండ, దుల్కర్ సల్మాన్, జాస్లీన్ రాయల్ కలిసి దిగిన ఫొటో ఒకటి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ ఫొటో బయటికి వచ్చాకనే విజయ్ ఒక ప్రైవేట్ ఆల్బమ్ చేయబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. కాగా.. దీనికి సంబంధించి అధికారిక అప్‌డేట్ కూడా త్వరలోనే రానున్నట్లు తెలుస్తుంది.





# హనుమాన్ ఆలయంలో జాన్వీ కపూర్ పూజలు

అతిలోకసుందరి శ్రీదేవి తనయ జాన్వీ కపూర్‌కు తన తల్లి మాదిరిగానే భక్తి ఎక్కువనే విషయం తెలిసిందే. ఈ విషయం ఆమె ఇటీవల కొన్ని ఇంటర్వ్యూలలో కూడా చెప్పారు. ఇంట్లో పూజలు, షూటింగ్స్ లేనప్పుడు ఆలయాలకు వెళుతుంటానని జాన్వీ కపూర్ పలుమార్లు చెప్పి ఉన్నారు. ఇదంతా తను, తన చెల్లెలు.. అమ్మని చూసే నేర్చుకున్నామని కూడా జాన్వీ వెల్లడించింది. అందుకే.. తనకు సమయం దొరికిన ప్రతిసారి తిరుమల శ్రీ వేంకటేశ్వరుని దర్శనానికి వెళుతుంటుంది జాన్వీ. రీసెంట్‌గా కూడా ఆమె తిరుమలలో దర్శనమిచ్చింది. ఇక ఇప్పుడు హైదరాబాద్‌లో ఉన్న ఓ ఆంజనేయ స్వామి గుడిలో మెరిసింది జాన్వీ కపూర్. ఆ వివరాల్లోకి వెళితే.. ప్రస్తుతం జాన్వీ కపూర్ సౌత్‌లో బిజీ అయ్యేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే జూనియర్ ఎన్టీఆర్ సరసన 'దేవర' అనే చిత్రంలో నటించిన ఆమె.. మరో స్టార్ హీరో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ సరసన16 అనే చిత్రంలో హీరోయిన్‌గా ఎంపికైంది. మరో రెండు, మూడు ప్రాజెక్ట్‌లు డిస్కషన్‌లో ఉన్నట్లుగా తెలుస్తోంది. వీటి కోసం హైదరాబాద్‌లోనే మకాం వేసిన జాన్వీ కపూర్.. తాజాగా హైదరాబాద్, మధురా నగర్‌లోని ఆంజనేయ స్వామి ఆలయాన్ని దర్శించి, అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించింది. ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సినిమాల విరామ సమయంలో తరచూ ఆలయాలను సందర్శించే జాన్వీ కపూర్ మధురా నగర్ ఆంజనేయ స్వామి గుడిని దర్శించి పూజలు నిర్వహించింది. పూజ అనంతరం అర్చకులు ఆమెకు తీర్థప్రసాదాలు అందించారు. జాన్వీ కపూర్ ఆలయానికి వచ్చిందని తెలిసి, ఒక్కసారిగా గుడి దగ్గరకు అభిమానులు భారీగా చేరుకున్నారు. ఆమెతో సెల్ఫీలు దిగేందుకు అక్కడి స్థానికులు సైతం పోటీ పడ్డారు. తనని చూడడానికి వచ్చిన వారిని జాన్వీ కూడా ఆప్యాయంగా పలకరించినట్లుగా తెలుస్తోంది. ప్రస్తుతం ఆమె 'దేవర' సినిమాతో టాలీవుడ్‌లో గ్రాండ్ ఎంట్రీ ఇచ్చింది. రామ్ చరణ్ సరసన నటించే సినిమా కూడా త్వరలోనే సెట్స్‌పైకి వెళ్లనుంది. మరో వైపు కోలీవుడ్‌లోనూ జాన్వీ ఓ సినిమాకు సైన్ చేసినట్లుగా తెలుస్తోంది. ఆ వివరాలు త్వరలోనే తెలియనున్నాయి.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com